తెలంగాణ

తెలుగు జాతీయ దినపత్రిక

# తెలుగు-వెలుగు

ప్రతిక్షణం ప్రజల పక్షం

సంపుటి :03, సంచిక :29 హైదరాబాద్: సంపాదకులు: గున్నాల అనిల్ రెడ్డి, గురువారం జులై 24, 2025, పేజీలు -12, వెల -5/-

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur




రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం..!!
అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నదీ విన్నదీ నలుగురితో పంచుకున్నదీ ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలవంతమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..
తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక తెలుగు-వెలుగు
మీకో చక్కని వేదికగా నిలుస్తోంది.
ఎవరి ఒత్తిడి లేని విలేకరి వృత్తిని
చాటేందుకు సాదరంగా ఆహ్వానిస్తోంది.
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
97050 43131 | 8096660656


## భారత్- పాక్ కాల్పులపై

# ట్రంప్ వ్యాఖ్యలు

**వివరణ ఇవ్వడంలో ప్రధాని మోడీ విఫలం**

**మండిపడ్డ విపక్షనేత రాహుల్ గాంధీ**



**న్యూఢిల్లీ,జూలై23(తెలుగు వెలుగు):** భారత్ -పాక్ మధ్య కాల్పుల విరమణకు ఒప్పించానని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ 25 సార్లు చెప్పారని, దీనిపై కేంద్రం వివరణ ఇవ్వాలని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. పార్లమెంట్ ప్రాంగణంలో విలేకరులతో మాట్లాడుతూ ఆయన వ్యాఖ్యానించారు. కేంద్రం ఏమని చెబుతుంది. ట్రంప్ మిగతా2లో...

## పార్లమెంట్‌లో ఆగని

# విపక్షాల రగడ

**- మూడోరోజూ ఉభయసభలు వాయిదా**



**న్యూఢిల్లీ,జూలై23(తెలుగు వెలుగు):** ప్రభుత్వ మొండి వైఖరితో పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు వరుసగా మూడవ రోజు ఎలాంటి చర్చ లేకుండా తుడిచిపెట్టుకుపోయాయి. బీహార్‌లో చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్)ను వ్యతిరేకిస్తూ మిగతా2లో...

## బిసి రిజర్వేషన్ బిల్లు ఆమోదించకుండా

# తాత్సారం

**మత ప్రాతిపదికన రిజర్వేషన్లు లేనేలేవు**

**వెనకబాటుతనం ప్రాతిపదికన గుర్తింపు**

**పార్లమెంటులో ఒత్తిడి**

**తెచ్చేలా కాంగ్రెస్ పెద్దలకు నివేదిస్తా..**

**ఢిల్లీలో మీడియా సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి**





**న్యూఢిల్లీ,జూలై23(తెలుగు వెలుగు):**తెలంగాణ ప్రభుత్వం పంపిన బిసి రిజర్వేషన్ల బిల్ ఆమోదించకుండా కేంద్రం ఆలస్యం చేస్తున్నదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. విద్య ఉపాధి అంశాలతో పాటు, స్థానిక సంస్థల రిజర్వేషన్ల రెండు బిల్లులను ఆమోదించడం లేదన్నారు. బుధవారం ఢిల్లీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. కేంద్రం బిల్లును ఆమోదించక పోతే, ఒత్తిడి తెచ్చేందుకు మా వ్యూహం మాకుందని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. మత ప్రాతిపదికన రిజర్వేషన్లు లేవని.. మతాలు ప్రాతిపదిక కాదన్నారు. వెనుకబాటు తనమే తమ మిగతా2లో...



# తెలంగాణ స్థానికతపై సుప్రీంలో విచారణ

**- పరిష్కారం వెదకాలని ప్రభుత్వానికి ఆదేశం**

**న్యూఢిల్లీ,జూలై23(తెలుగు వెలుగు):** తెలంగాణ స్థానికత వివాదానికి పరిష్కారం వెతకాలని.. విద్యార్థులను ఇబ్బందులకు గురిచేయొద్దని తెలంగాణ ప్రభుత్వానికి మిగతా2లో...

## మహాలక్ష్మితో ఆర్టీసికి

# లాభాల పంట

**- ఉచిత ప్రయాణంతో**

**ఆర్టీసికి రూ.6680 కోట్ల ఆదాయం - 200 కోట్ల ఉచిత ప్రయాణాలపై డిప్యూటి సిఎం వెల్లడి**

**- మహిళలకు శుభాకాంక్షలు చెప్పిన భట్టి**




## పార్టీ అన్నాక విభేదాలు

# సర్వసాధారణం

**- అన్ని పార్టీల్లోనూ విభేదాలు ఉన్నాయి**

**- ఈటెల, బండి వ్యవహారంపై ధర్మపురి వ్యాఖ్య**




# స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుదాం

**ఇవి మనకు ప్రీ ఫైనల్ ఎలక్షన్లు**

**కెసిఆర్ కీలకం కావాలంటే లోకల్ ఫైట్ గెలవాలి**

**బిఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్, బిజెపి నేతలు**

**కండువా కప్పి ఆహ్వానిస్తూ శ్రేణులకు కెటిఆర్ దిశానిర్దేశం**



**హైదరాబాద్,జూలై23(తెలుగు వెలుగు):** స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు బీఆర్ఎస్ పార్టీకి మలుపు అని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు తమ పార్టీ సిద్ధమని కేటీఆర్ చెప్పారు. లోకల్ బాడీ ఎన్నికలు బీఆర్ఎస్ పార్టీకి ప్రీ ఫైనల్స్ లాంటివన్నారు. ఎన్నికలకు బీఆర్ఎస్ కార్యకర్తలు సన్నద్ధం కావాలని కూడా ఈ సందర్భంగా కేటీఆర్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మళ్ళీ కేసీఆర్ కీలకం కావాలంటే.. స్థానిక సంస్థల ఎన్నికలు ముఖ్యమని కేటీఆర్ చెప్పారు. బుధవారం తెలంగాణ భవన్లో కేటీఆర్ పార్టీ శ్రేణులతో భేటీ అయిన సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేశారు. లోకల్ బాడీ ఎన్నికలను ఆషామాషీగా తీసుకోవద్దన్న కేటీఆర్.. మిగతా2లో...



# పదేళ్లలో ఆర్టీసిని నిర్వీర్యం చేశారు

**ఓ దశలో ఆర్టీసీ మనుగడపైనా ఆందోళన**

**ఇప్పుడిప్పుడే సంస్థను లాభాల్లోకి తెస్తున్నాం**


**200 కోట్ల ప్రయాణాల పూర్తి వేడుకల్లో మంత్రి పొన్నం**

**హైదరాబాద్,23(తెలుగు వెలుగు):** గత 10 సంవత్సరాల్లో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థను నిర్వీర్యం చేశారని, ఓ సమయంలో ఆర్టీసీ ఉంటుందా అన్న ఆందోళనకర పరిస్థితి ఉండేదని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఆర్టీసీ నష్టాల నుంచి లాభాల్లోకి వస్తుందని తెలిపారు. గత 10 సంవత్సరాల్లో ఆర్టీసీ ఉద్యోగుల పైసలు వాడుకున్న పరిస్థితి ఉండేదని, ఇప్పుడు వారికి డబ్బులు చెల్లిస్తున్నాం అని చెప్పారు. ఆర్టీసీలో ఉచిత ప్రయాణంతో పాటు బస్సులకు యజమానులకు చేయడమే లక్ష్యంగా మిగతా2లో...

# హైదరాబాద్‌లో భారీగా డ్రగ్స్ పట్టివేత

**మొత్తం రూ.69 లక్షల విలువైన డ్రగ్స్ స్వాధీనం**

**హైదరాబాద్ సిపి సివి ఆనంద్ వెల్లడి**



**హైదరాబాద్,జూలై23(తెలుగు వెలుగు):** హైదరాబాద్‌లో మరోసారి పోలీసులు భారీగా డ్రగ్స్ పట్టుకున్నారు. డ్రగ్ విక్రయిస్తున్న తొమ్మిది మంది నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. కొకైన్ సరఫరా చేస్తున్న ఆరుగురు, మెఫిడ్రీన్ సరఫరా చేస్తున్న ముగ్గురిని అరెస్టు చేశారు. హైదరాబాద్ సిపి సివి ఆనంద్ మీడియాతో మాట్లాడారు... ప్రేమ్ ఉపాధ్యాయ్ అనే వినియోగదారుడిని పట్టుకోవడంతోనే డ్రగ్ ముఠాగుట్టు రట్టు అయిందని, నిందితుల నుంచి మొత్తం రూ.69 లక్షల విలువైన డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. డ్రగ్స్ కేసులో రవి వర్మ, సచిన్ అనే ఇద్దరు కీలక వ్యక్తులను పట్టుకున్నామని, ఈ ఇద్దరి నుంచి కీలకమైన సమాచారం సేకరించామన్నారు. రవివర్మకు ముంబయికి చెందిన ముఠాతో సంబంధాలు ఉన్నాయని, ముంబయిలో వాహిద్ అనే వ్యక్తికి విదేశాల నుంచి కొకైన్ వస్తుందని, ముంబయిలోని వాహిత్ నుంచి నిందితులు హైదరాబాద్‌కు డ్రగ్స్ తీసుకవస్తున్నారని ఆనంద్ పేర్కొన్నారు. నిందితుల నుంచి 286 గ్రాముల కొకైన్, 11 గ్రాముల ఎక్స్‌టసీ, తుపాకీ, 12 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఈ కేసు వివరాలను సీపీ సీవీ ఆనంద్ మిగతా2లో...

గురువారం,
24 జులై 2025

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం



# భారత్- పాక్ కాల్పులపై ట్రంప్ వ్యాఖ్యలు

(మొదటి పేజీ తరువాయి)

కాల్పుల విరమణ చేయించారనా ? కానీ అలా చెప్పలేరు. అయినా అదే నిజం. ఇది కేవలం కాల్పుల విరమణ వరకే కాదు. మనం చర్చించాల్సిన చాలా పెద్ద సమస్యలు ఉన్నాయి. కాల్పుల విరమణ చేయించినట్టు 25 సార్లు ట్రంప్ చెప్పారు. అసలు ట్రంప్ ఎవరు ? అది ఆయన పనికాదు. ప్రధాని సమాధానం ఇవ్వడం లేదు. అది వాస్తవం అని రాహుల్‌గాంధీ పేర్కొన్నారు. భారత్‌పాక్ మధ్య కాల్పుల విరమణకు ఒప్పించామని మంగళవారం కూడా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి ప్రకటించారు. ఈ ఘర్షణలో ఐదు విమానాలు కూలిపోయినట్టు చెప్పారు. కాకపోతే.. ఏ దేశానివో మాత్రం వెల్లడించలేదు. ఈ ఘర్షణ అణుయుద్ధం వరకు వెళ్లేదన్నారు. రెండు వైపులా యుద్ధ విమానాలు కూలిపోయినట్టు- పేర్కొన్నారు. మరోవైపు ఇటీవల జాతీయ భద్రతా సలహాదారు అజిత్‌డోభాల్ ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ భారత్ వైపు నష్టం జరిగినట్టు- కనీసం ఓ గాజు పెంకునైనా చూపించాలని సవాల్ చేయడం గమనార్హం.

# పార్లమెంట్‌లో ఆగని విపక్షాల రగడ

(మొదటి పేజీ తరువాయి)

బుధవారం ఉభయ సభల్లోనూ ప్రతిపక్షాలు ఆందోళన చేపట్టాయి. ప్లకార్డులు ప్రదర్శిస్తూ చర్చ జరపాల్సిందేనని పట్టుబట్టాయి. బుధవారం ఉదయం ప్రారంభమైన వెంటనే ఉభయ సభలు మధ్యాహ్నానికి వాయిదా పడ్డాయి. తిరిగి సమావేశమైన వెంటనే మరో రెండుసార్లు వాయిదా పడ్డాయి. మంగళవారం కూడా పార్లమెంటు ఎలాంటి కార్యకలపాలను నిర్వహించలేదు. రాజ్యసభ ప్రారంభం కాగానే బీహార్ ఎస్ఐఆర్ సహా పలు అంశాలపై చర్చ జరపాలంటూ రూల్ 267 కింద ప్రతిపక్షాలు 25 నోటీసులిచ్చాయి. బెంగాలీ వలసకార్మికులపై వివక్ష మరియు దేశంలో పెరుగుతున్న విమాన ప్రమాద ఘటనలు సహా మరికొన్ని అంశాలను లేవనెత్తారు. అయితే ఈ నోటీ-సులను డిప్యూటీ- చైర్మన్ హరివంశ్ రాయ్ తిరస్కరించారు. వెంటనే ప్రతిపక్షాలు నిరసనలు చేపట్టాయి. శ్రీలంక నావికాదళం భారతీయ జాలర్లను అరెస్ట్ చేసిన అంశాన్ని లేవనెత్తేందుకు డిఎంకె ఎంపి వైకో యత్నించారు. అయినప్పటికీ ప్రభుత్వం మొండిపట్టు-దలతో చర్చకు తిరస్కరించింది. నిరసనల మధ్య ఎగువ సభ గురువారానికి వాయిదా పడింది. లోక్‌సభలో సైతం ఇదే పరిస్థితి నెలకొంది. వివిధ అంశాలపై చర్చ జరపాలని డిమాండ్ చేస్తూ ప్రతిపక్షాలు ఆందోళన చేపట్టాయి. వెల్‌లోకి దూసుకువెళ్లారు. మొదట చైర్మన్ సభను మధ్యాహ్నానికి వాయిదా వేశారు. తిరిగి ప్రారంభమైన కొంతసేపటికే సభను గురువారానికి వాయిదా వేస్తున్నట్లు- చైర్మన్ ప్రకటించారు. ఎలాంటి చర్చ, కార్యకలాపాలు లేకుండా ఉభయ సభలు గురువారానికి వాయిదా పడ్డాయి.

# తెలంగాణ స్థానికతపై సుప్రీంలో విచారణ

(మొదటి పేజీ తరువాయి)

సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. తదుపరి విచారణని ఆగస్టు 5వ తేదీకి వాయిదా వేసింది. నీట్ పరీక్ష రాయడానికి ముందు వరుసగా నాలుగేళ్లు తెలంగాణలో చదివితేనే స్థానికత వర్తిస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వం నిబంధనలు విధించింది. ఈ నిబంధనలు చెల్లవంటూ తెలంగాణ హైకోర్టు గతేడాది తీర్పు వెల్లడించింది. హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వం సవాలు చేసింది. గతేడాది మాత్రం పిటీషనర్లకు ప్రభుత్వం మినహాయింపు ఇచ్చింది. ఈ ఏడాది తమకు కూడా స్థానికత నిబంధనల నుంచి మినహాయింపు ఇవ్వాలంటూ సుప్రీంకోర్టులో విద్యార్థులు పిటిషన్లు దాఖలు చేశారు. తెలంగాణలో పుట్టి పదో తరగతి వరకు చదివినా స్థానిక కోటా దక్కడం లేదని పిటీ-షన్‌లో పేర్కొన్నారు విద్యార్థులు. 11, 12వ తరగతులు చదవని కారణంగా నీట్‌లో స్థానిక కోటా దక్కక నష్టపోతున్నామని తెలంగాణ విద్యార్థులు సుప్రీంకోర్టుకి వివరించారు. ఈ మేరకు సమస్యకు పరిష్కారం చూపాలని, విద్యార్థులను ఇబ్బందులు పెట్టొద్దంటూ తెలంగాణ ప్రభుత్వానికి ఉన్నత న్యాయస్థానం సూచిస్తూ విచారణ వాయిదా వేసింది.

# పార్టీ అన్నాక విభేదాలు సర్వసాధారణం

- అన్ని పార్టీల్లోనూ విభేదాలు ఉన్నాయి
- ఈటెల, బండి వ్యవహారంపై ధర్మపురి వ్యాఖ్య



**న్యూఢిల్లీ,జూలై23(తెలుగు వెలుగు):** పార్టీ అన్నాక వ్యక్తులు, వారి మధ్య విభేదాలు సహజమని బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్ అన్నారు. ఇది అన్ని పార్టీల్లోనూ ఉందన్నారు. కుటుంబ పార్టీల్లో కూడా అన్నా చెల్లెళ్లకు, కూడా విభేదాలు ఉన్నాయని అన్నారు. కేంద్రమంత్రి బండి సంజయ్ , మల్కాజ్‌గిరి ఎంపీ ఈటెల రాజేందర్ వివాదంపై ధర్మపురి అరవింద్ కీలక వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ , కాంగ్రెస్ పార్టీల్లో నేతల మధ్య ఉన్న వైరంపై కూడా ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. బుధవారం అరవింద్ ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్‌లో రాజగోపాల్ రెడ్డి ఏం చేస్తున్నాడు.. ఆ పార్టీ హై కమాండ్ ఏం చేస్తోంది. అలాగే కొండా మురళి, కొండా సురేఖలు ఏం చేస్తున్నారు. బీఆర్ఎస్‌లో కవిత, కేటీ-ఆర్ ఏం చేస్తున్నారు. పార్టీ అన్నాక కొన్ని వివాదాలు నడుస్తూ ఉంటాయి. బీజేపీ పాత అధ్యక్షుడు, కొత్త అధ్యక్షుడు కలిసి ఈటెల రాజేందర్, బండి సంజయ్‌ల విషయంలో కూర్చోని మాట్లాడాలని సూచించారు. అవసరమైతే బీజేపీ అధిష్టానం పెద్దలు మాట్లాడాలని చెప్పుకొచ్చారు. ఈటెల, బండి సంజయ్‌ల విషయంలో బీజేపీ కేంద్ర హై కమాండ్ నోడల్ ఎంక్వయివరీ కమిషన్ వేసుకోవాలని సూచించారు. రాజాసింగ్ ఎక్కడున్నా తాము గౌరవిస్తామని.. ఆయన ఐడియాలాజికల్ మ్యాప్ అని అభివర్ణించారు. ఆయన సస్పెండ్ కాలేదని.. రిజైన్ చేశారని గుర్తుచేశారు. రాజాసింగ్ రేపు పార్టీ సభ్యత్వం కోసం మిస్డ్ కాల్ ఇస్తే మెంబర్‌షిప్ తీసుకోవచ్చని సూచించారు. కొన్ని విషయాల్లో మనస్థాపం చెంది రాజాసింగ్ రాజీనామా చేశారని చెప్పుకొచ్చారు. తెలంగాణ బీజేపీ ఎంపీలకు ఒక్కొక్కరికి రెండు నియోజకవర్గాల బాధ్యతలు ఇవ్వాలని ఎంపీ అరవింద్ కోరారు. ఎంపీలు పనిచేసేందుకు అవకాశం ఇవ్వాలని.. ఫలితం చూపించకపోతే పక్కకు పెట్టాలని అన్నారు. ఏ పార్టీకైనా కార్యకర్తలు కీలకమని తెలిపారు. కార్యకర్తలు, నాయకులు అయ్యే సమయం ఇదని ఉద్ఘాటించారు. ఇందూరు జిల్లాలో జిల్లా పరిషత్ చైర్మన్ పదవిని తాము గెలుస్తున్నామని జోస్యం చెప్పారు. తెలంగాణలో వచ్చేవి కార్యకర్తల కోసం జరిగే ఎన్నికలని.. బీజేపీ శ్రేణులు ఈ విషయాన్ని ప్రాధాన్యతగా తీసుకోవాలని సూచించారు. తమ కార్యకర్తలను నాయకులుగా చేయాలని కోరారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలని ఎంపీ ధర్మపురి అరవింద్ పిలుపునిచ్చారు.

# హైదరాబాద్‌లో భారీగా డ్రగ్స్ పట్టివేత

(మొదటి పేజీ తరువాయి)

వెల్లడించారు. కాటేదాన్‌లో డ్రగ్స్ దందా చేస్తున్న రాజస్థాన్‌కు చెందిన పవన్ భాటీ-ని కూడా అరెస్ట్ చేశాం. హేమ్‌సింగ్ అనే మరో వ్యక్తితో కలిసి పవన్ భాటీ- డ్రగ్స్ విక్రయిస్తున్నాడు. నిందితులు ముందు జాగ్రత్తగా రివాల్వర్, బుల్లెట్లు- కూడా కొనుగోలు చేశారని సీపీ వివరించారు.

# బిసి రిజర్వేషన్ బిల్లు ఆమోదించకుండా తాత్సారం

(మొదటి పేజీ తరువాయి)

ప్రాతిపదిక అని స్పష్టం చేశారు. గురువారం ఉదయం మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీలను కలుస్తామని తెలిపారు.. సర్వే వివరాలు వివరిస్తామని స్పష్టం చేశారు. తమ తరఫున పార్లమెంట్ లో ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరతమన్నారు. అలాగే సర్వే కోసం జరిగిన ప్రక్రియ పై కాంగ్రెస్ ఎంపీలకు వివరిస్తామని వెల్లడించారు. జనగణనలో కులగణన చేర్చాలని.. జనగణనలో కులగణన ఎలా చేయొచ్చు.. దేశానికి తెలంగాణ మోడల్ గా నిలిచిందో వివరిస్తామన్నారు. తాము చేసిన సర్వే దేశానికి రోల్ మోడల్ అని చెప్పారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవడానికి తమ కార్యాచరణ సిద్ధం చేశామని వెల్లడించారు. కేంద్రం రిజర్వేషన్లను ఆమోదించాలని.. అందుకే కేంద్రం పై ఒత్తిడి తేవాలన్నారు. అవసరం అయితే కూటమి నేతలను కూడా కలుస్తామని చెప్పారు. సోషల్ జస్టిస్‌కు అందరూ సహకరించా లని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. గుజరాత్, యూపీ, మహారాష్ట్రలో ముస్లింలకు రిజర్వేషన్లు ఉన్నాయి. అక్కడ ముస్లిం రిజర్వేషన్లు తొలగించి బీజేపీ నేతలు తెలంగాణ గురించి మాట్లాడాలి. బీజేపీ నేతలు వితండ వాదం చేస్తున్నారు. ఒక ఇంటర్వ్యూలో ముస్లిం రిజర్వేషన్లు అమలు చేస్తాం అని అమిత్ షా అన్నారు. ఆయన్ను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తారా..? కేంద్రం తక్షణమే బిల్లును ఆమోదించాలి. సర్వేను శాసన సభలో ప్రవేశ పెట్టి పూర్తి స్థాయిలో చర్చకు అవకాశం ఇచ్చాం. వ్యక్తుల వ్యక్తిగత వివరాలను బహిరంగ పరచలేదు. 3.9 శాతం ప్రజలు తమకు ఏ కులం లేదని డిక్లేర్ చేశారు. ఎక్స్పర్ట్స్ కమిటీ- ఇచ్చిన రిపోర్ట్ ను రోడ్ పై పెట్టలేం. ఫస్ట్ క్యాబినెట్ ముందు పెట్టాలి. శాసన సభలో ప్రశ్నిస్తే.. సమాధానం చెప్తాం. అడిగిన వివరాలు ఇస్తాం. పబ్లిక్ డొమైన్ లో పెట్టేటప్పుడు.. అన్ని న్యాయపరమైన అంశాలను పరిశీలిస్తాం. క్యాబినెట్‌లో చర్చించి, శాసన సభలో ప్రవేశ పెడతాం. మత ప్రాతిపదికన రిజర్వేషన్లు లేవు. మతాలు ప్రాతిపదిక కాదు. వెనుకబాటు తనమే మా ప్రాతిపదిక. బీజేపీ తొండి వాదన చేస్తోంది. తమ దగ్గర రీసెర్చ్ అండ్ అనాలసిస్ వివరాలు ఉన్నాయని సిఎం వివరించారు.

# మహాలక్ష్మితో ఆర్టీసికి లాభాల పంట

- ఉచిత ప్రయాణంతో ఆర్టీసికి రూ.6680 కోట్ల ఆదాయం
- 200 కోట్ల ఉచిత ప్రయాణాలపై డిప్యూటి సిఎం వెల్లడి
- మహిళలకు శుభాకాంక్షలు చెప్పిన భట్టి




**హైదరాబాద్,జూలై23(తెలుగు వెలుగు):** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ 200 కోట్ల ఉచిత ప్రయాణాలు చేసి రూ.6680 కోట్ల రూపాయలు ప్రయాణ చార్జీలు ఆదా చేసుకున్న సందర్భంగా హైదరాబాద్‌లోని ఎంజీబీఎస్ బస్టాండ్‌లో మహాలక్ష్మి సంబరాలు చేపట్టింది. ఉచిత బస్సు ప్రయాణాల వేడుకలకు డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సహా ఆర్టీసీ ఎండీ సజ్జనార్ హాజరయ్యారు. ఆర్టీసీ వేడుకలలో పాల్గొన్న డిప్యూటీ- సీఎం భట్టి రాష్ట్ర మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. ఉచిత బస్సు ప్రయాణం ప్రవేశపెట్టిన తర్వాత ఆర్టీసీ లాభాల్లోకి వచ్చిందని పేర్కొన్నారు. 200 కోట్ల మహిళా ఉచిత ప్రయాణాలు పూర్తయిన సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ పండగ కార్యక్రమాలు ఏర్పాటు- చేసింది. ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 2023 డిసెంబర్ 9న ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించాం. 200 కోట్ల ఉచిత మహిళా ప్రయాణికులు 6680 కోట్లు- ఆదా చేసుకున్నారు వారికి శుభాకాంక్షలు. మునిగిపోతున్న పడవ ఎందుకు ఎక్కుతారని ఆరోజు అన్నారు. ఉచిత బస్సు ప్రయాణం ప్రవేశపెట్టిన తరువాత ఇప్పుడు ఆర్టీసీ లాభాల్లోకి వచ్చింది. మునిగిపోతున్న పడవ కాదు లాభాల్లోకి వస్తున్న ప్రభుత్వ సంస్థ. 200 కోట్ల మహిళా ప్రయాణికుల చార్జీలను 6680 కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీకి చెల్లించింది. భవిష్యత్తులో కూడా మీ చార్జీలను ఆర్టీసీకి రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుంది. వచ్చిన ఆదాయం ద్వారా కొత్త బస్సులు కొనుగోలు చేసే స్థాయికి ఆర్టీసీ ఎదిగింది. ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఇప్పటి వరకు 2400 కొత్త బస్సులు కొనుగోలు చేసిందని డిప్యూటీ- సీఎం భట్టి చెప్పారు. ఆర్టీసీపై రవాణా శాఖ మంత్రి కొత్త విధానాలు ప్రవేశపెట్టారు. ఒకప్పుడు ఆర్టీసీ ఆక్యుపెన్సీ రేషియో 62 శాతం ఉంటే.. ఇప్పుడు 97 శాతంకి పెరిగింది. మహాలక్ష్మికి ముందు 45 లక్షల మంది ప్రయాణం చేస్తే.. ఇప్పుడు 65 లక్షల మంది ప్రయాణం చేస్తున్నారు. హైదరాబాద్ నగరంలో కాలుష్యం పెరుగుతుందని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆలోచన చేశారు. కాలుష్య రహిత నగరంగా మార్చడానికి నగరంలో ఉన్న 2800 బస్సుల స్థానంలో ఎలక్ట్రిక్ బస్సులు తీసుకురావాలని ఆర్టీసీ కసరత్తు చేస్తోంది. ఇప్పుడు ఆర్టీసీలో ఎలక్ట్రిక్ బస్సులు రానున్నాయి. ఇప్పటికే 3000 ఆర్టీసీ ఎలక్ట్రిక్ బస్సులకు ఆర్డర్ ఇచ్చారు. ఇప్పటికే 11 శాతం ఆర్టీసీ ఎలక్ట్రిక్ బస్సులు వచ్చాయి, దానిని పెంచు కుంటూ పోతున్నారు. మహాలక్ష్మి పథకం విరివిగా ఉపయోగించి 200 కోట్ల ప్రయాణాలు పూర్తి చేసుకొని మీరు అనేక ప్రాంతాల్లో ఉద్యోగాలు చేసుకున్నారు, నగరాల్లో పనికి ఉపయోగించుకున్నారు, అవసరాల నిమిత్తం వివిధ ప్రాంతాలకు వెళ్ళారు. మీరు 6680 కోట్ల రూపాయలు మీ కుటు-ంబాలకు అదా చేసుకున్నారు. కోటి మంది మహిళలను కోటీ-శ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుంది. ఆర్టీసీలో కేవలం ప్రయాణమే కాదు.. ఆర్టీసీ బస్సులకు యాజమానులను చేశాం. వడ్డీలేని రుణాలు ద్వారా బస్సులు కొనుగోలు చేయించారు. 150 మహిళా సంఘాల ఆర్టీసీ బస్సు యజమానులకు కోటి రూపాయల చెక్కులు ఇటీ-వలే అందించాం. ఇప్పటికే 25 వేల కోట్ల వడ్డీలేని రుణాలు మహిళలకు అందించాం. ఈ 5 ఏళ్లలో లక్ష కోట్లు- మహిళలకు వడ్డీలేని రుణాలు అందిస్తాము. రాష్ట్ర వ్యాప్తంగా 20 వేల కోట్ల రూపాయలతో రోడ్ల మరమత్తులు ,అభివృద్ధి చేయడానికి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రత్యేక ప్రణాళిక ద్వారా ముందుకు పోతున్నారు. దీని ద్వారా రవాణా మరింత అభివృద్ధి చెందుతుందని డిప్యూటీ- సీఎం తెలిపారు.

# స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుదాం

(మొదటి పేజీ తరువాయి)


పోటీచేసే అభ్యర్థులపై స్థానిక బీఆర్ఎస్ నేతలు ఏకాభిప్రాయానికి రావాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బంపర్ మెజార్టీతో బీఆర్ఎస్ పార్టీ గెలుస్తుందని, కాంగ్రెస్ కార్యకర్తల్లాగా పనిచేస్తున్న అధికారులంతా అప్పుడు సెట్ రైట్ అవుతారని కెటిఆర్ అన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలకు స్థానిక సంస్థల ఎన్నికలు ప్రీ ఫైనల్ లాంటివని, కేటీఆర్ టికెట్ ఎవరికి ఇచ్చినా వారిని గెలిపించుకోవాలని పార్టీ క్యాడర్‌కు సూచించారు. వికారాబాద్ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ నేతలు భారీ సంఖ్యలో బీఆర్ఎస్‌లో చేరారు. తెలంగాణ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో కేటీఆర్ వారిని పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీ శ్రేణులు ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ చేస్తున్న మోసాలను ప్రజలకు వివరించి చెప్పాలన్నారు. పాలిచ్చే బర్రెను పక్కనపెట్టి ఎగిరితన్నే దున్నపోతును తెచ్చుకున్నట్టు- అయిందని తెలంగాణ ప్రజలు బాధపడుతున్నారని కేటీఆర్ చెప్పారు. ఆరు గ్యారంటీల పేరుతో అడ్డగోలు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, ఇవాళ తెలంగాణ ప్రజలను దారుణంగా మోసం చేసిందన్నారు. బీఆర్ఎస్ హయాంలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని ముఖ్యమంత్రితో సహా కాంగ్రెస్ నేతలు అబద్ధాలు ప్రచారం చేస్తున్నారు. కాని అధికారంలో ఉన్న తొమ్మిదేళ్లు 6.5 లక్షల రేషన్ కార్డులను అర్హులకు ఇచ్చాం. ఒక్క రంగారెడ్డి జిల్లాలోనే 90 వేల కార్డులు ఇచ్చాం. అయితే ఈ పనులు అన్నింటిని ఏవో ఘనకార్యాలుగా మేము ఎన్నడూ భావించలేదు. ప్రజలకు రొటీ-న్‌గా చేసేవే అనుకున్నాం. అయితే మీసేవ సెంటర్‌లో ఇచ్చే రేషన్ కార్డులకు కూడా ప్రస్తుత కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెద్దపెద్ద సభలు పెట్టి చెప్పుకుంటున్నాడు అని కేటీ-ఆర్ విమర్శించారు. ఆరు గ్యారెంటీల పేరుతో తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ దారుణంగా మోసం చేసింది. పెన్షన్ తీసుకునే పెద్దమనుషులకు రేవంత్ రెడ్డి 40 వేల రూపాయలు బాకీ ఉన్నాడు. ఆడపిల్లలకు ఐదు లక్షల భరోసా కార్డు, స్కూటీలు, నెలకు 2,500 రూపాయలు ఇస్తా అన్నాడు. కానీ ఏమి చేయలేదు. ప్రస్తుతం తెలంగాణలోని ప్రతీ ఆడబిడ్డకు రేవంత్ రెడ్డి 50 వేల రూపాయలు బాకీ ఉన్నాడు. రాహుల్ గాంధీ ఫోటోతో గ్యారెంటీ- కార్డులు ఇచ్చి తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ నాయకులు అరచేతిలో వైకుంఠం చూపించారు. 11 సార్లు రైతుబంధు వేసి ఏనాడు కేసీఆర్ రాజకీయం చేయలేదు. అన్నదాతలకు న్యాయం చేశామనే అనుకున్నారు. నాట్లు- వేసేటప్పుడు ఇవ్వకుండా ఓట్లు-వేసే -టైముకు రేవంత్ రెడ్డి రైతుబంధు వేస్తున్నాడు. అధికారంలోకి వచ్చిన 20 నెలలో ఒకసారి మాత్రమే రైతుబంధువేసి దానికి సంబరాలు చేసుకోవాలని చెప్తున్నాడు' అని మండిపడ్డారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ రాక విద్యార్థులు చాలా ఇబ్బంది పడుతున్నారు. కళ్యాణలక్ష్మి కింద తులం బంగారం ఇస్తానని చెప్పి రేవంత్ రెడ్డి పత్తా లేకుండా పోయాడు. ముఖం బాగా లేక అద్దం పగలగొట్టుకున్నట్టు- రేవంత్ రెడ్డి ప్రవర్తిస్తున్నాడు. ఆయనకు పాలన చేతగాక సమర్థత లేక రాష్ట్ర ప్రభుత్వ ఆదాయాన్ని పెంచడం చేతకాని దద్దమ్మ రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేక కేసీఆర్‌ను నిందిస్తున్నాడని మండిపడ్డారు.

# పదేళ్లలో ఆర్టీసిని నిర్వీర్యం చేశారు

(మొదటి పేజీ తరువాయి)

మహిళా సంఘాలకు బస్సులు కొనుగోలు చేసిందన్నారు. ఆర్టీసీకి ఈ ప్రభుత్వం ఎప్పటికప్పుడు అండగా ఉంటుందని మంత్రి పొన్నం హామీ ఇచ్చారు. 200 కోట్ల ఉచిత బస్సు ప్రయాణాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఎంజీబీఎస్ బస్టాండ్‌లో ఆర్టీసీ వేడుకలునిర్వహించింది. డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి కోమటిరెడ్డి కూడా పాల్గొన్నారు. ఈ వేడుకలకు మంత్రి పొన్నం హాజరై మాట్లాడారు. 200 కోట్ల మహిళా ఉచిత ప్రయాణం పూర్తయిన సందర్భంగా అందరికి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ పక్షాన 2023 డిసెంబర్ 9న ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి చేతుల మీదుగా శాసన సభ వేదిక మహాలక్ష్మి పథకం ప్రారంభించుకున్నాం. సంస్థ పరిరక్షణ ప్రయాణికుల సౌకర్యం ఉద్యోగుల సంక్షేమం నినాదంతో ఆర్టీసీ ముందుకు పోతుంది. ఆర్టీసీలో ఉచిత ప్రయాణంతో పాటు- బస్సులకు యజమానులకు చేయడమే లక్ష్యంగా మహిళా సంఘాలకు బస్సులు కొనుగోలు చేసింది. ఇటీవల 150 బస్సులకి కోటి రూపాయల చెక్కులు కూడా అందజేసాము. గతంలో 45 లక్షల మంది ప్రయాణం చేస్తే ఇప్పుడు 65 లక్షల మంది ప్రయాణం చేస్తున్నారు. 60 శాతం ఉన్న ఆక్యుపెన్సీ ఇప్పుడు 97 శాతంకి పెరిగింది. ఆర్థిక విధ్వంసం తరువాత ఇప్పుడిప్పుడే కోలుకుంటోంది. ఆర్టీసీకి ఈ ప్రభుత్వం ఎప్పటికప్పుడు అండగా ఉంటుంది. ఈరోజు 97 బస్సు డిపోలు, 324 బస్ స్టేషన్లలో 200 కోట్ల మహిళా ఉచిత ప్రయాణాలు 6680 కోట్ల రూపాయల విలువైన ప్రయాణాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా సంబరాలు నిర్వహిస్తున్నాం అని మంత్రి పొన్నం చెప్పుకొచ్చారు.

# యాదాద్రీశుడికి రూ.2,45,48,023 నగదు



**యాదగిరిగుట్ట,జూలై23(తెలుగు వెలుగు):** యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహ స్వామి ఆలయానికి భక్తుల రాకతో పాటే ఆదాయం కూడా సమకూరుతోంది. ఇటీవల భారీగా వస్తున్న భక్తులతో హుండీ ఆదయం పెరిగింది. ఆలయంలోని హుండీల్లో గత 41 రోజులుగా భక్తులు సమర్పించిన నగదు, నగల కానుకలను బుధవారం ఆలయ సిబ్బంది లెక్కించారు. ఈ లెక్కింపు ద్వారా రూ.2,45,48,023 నగదు సమకూరినట్లు ఆలయ ఈవో వెంకట్రావు తెలిపారు. దీంతో పాటు- బంగారం 38 గ్రాములు, వెండి 2,800 గ్రాములు, వివిధ దేశాల కరెన్సీ లభించాయన్నారు. వీటిని ఎప్పికప్పుడు బ్యాంకుల్లో డిపాజిట్ చేస్తున్నారు.

## ఎంఆర్ఎఫ్ మెదక్ ప్లాంట్‌లో బిఎంఎస్ ఆవిర్భావ దినోత్సవం



**సదాశివపేట జులై 23 తెలుగు వెలుగు ప్రతినిధిఎంఆర్ఎఫ్** మెదక్ ప్లాంట్ లో బి ఎం ఎస్ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా యూనియన్ అడ్వైసర్ రాజ్ రెడ్డి జండా ను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ఎంఆర్ఎఫ్ కంపెనీలో బి ఎం ఎస్ కార్మికులకు ఎన్నో విధాలుగా సేవలు అందించడం జరిగిందన్నారు. కార్మికులకు రావాల్సిన బెనిఫిట్స్ను అందించడం బిఎంఎస్ పార్టీ అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం లో ఎంఆర్ఎఫ్ ప్రధాన కార్యదర్శి శ్రవణ్ యూనియన్ నాయకులు హన్మంత్, సురేష్, జగన్ రెడ్డి, అంజి రెడ్డి, యాదగిరి గౌడ్, శ్రీకాంత్ గౌడ్, లక్ష్మన్, అక్బర్, కార్మికులు పాల్గొన్నారు.

## రానున్నది రామన్న రాజ్యమే

**- ఉమ్మడి పాలమూరుఎమ్మెల్సీ నవీన్ రెడ్డి**

**- మహ బూబ్ నగర్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో కేటీఆర్ జన్మదిన వేడుకలు**

**- కార్యకర్తలతో కేక్ కట్ చేసిన మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్,ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి**





రేపు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన సందర్భంగా మహ బూబ్ నగర్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం బీఆర్ఎస్ మహబూబ్ నగర్ స్థానిక నాయకులతో కలిసి కేక్ కట్ చేసిన మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్,ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర మరియు హైదరాబాద్ నగర అభివృద్ధిలో కేటీఆర్ పాత్ర వెల్లకట్టలేనిదని రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రములో కేటీఆర్ గారు కీలక భూమిక పోషించునున్నారని ఈ సందర్భంగా మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమం బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత మెగా వైద్య చికిత్స శిబిరం విజయవంతం

**- ఎస్వీఎస్ హాస్పిటల్ ఏనుగొండ వారి సౌజన్యంతో**



విట్యాల గ్రామంలో గ్రామ మాజీ సర్పంచ్ శారద నెహ్రూ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న పేద ప్రజలకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి వారికి మందులు ఇవ్వడం జరిగింది. అలాగే మందులతో తగ్గని వారికి పరీక్షలు నిర్వహించి వారికి హాస్పిటల్ యందు ఉచిత వైద్య సేవలు అందిస్తామని రిఫరెన్స్ చేయడం జరిగింది. గుండె వ్యాధి , జనరల్ మెడిసిన్ , ఊపిరితితుల వ్యాధి , చిన్న పిల్లలకు , ప్రసూతి వారికి , గర్భకోశ వ్యాధులు , ఆర్థోపెటిక్ , చెవి గొంతు, చర్మ వ్యాధులు , దంత విభాగం, మానసిక రోగులు ఇలా సమస్యలు ఉన్న వారికి గ్రామంలో 300 మందికి వైద్య పరీక్షలు నిర్వహించాడం జరిగింది. వివోఏ మొయినుద్దీన్, రాములు , ఆర్ శంకర్, నర్సింలు, రవీందర్ గౌడ్, మరియు వైద్య సిబ్బంది , గ్రామస్తులు పాల్గొన్నారు

## పెదపూడి మండలంలో పలు గ్రామాల్లో అధికారులు ఆకస్మిక పర్యటన





**తెలుగు - వెలుగు, తూ గో జిల్లా బ్యూరో (అనపర్తి):** పెదపూడి మండలంలో అనేక గ్రామాల్లో కాకినాడ జిల్లా డివిజనల్ పంచాయతీ అధికారి అన్నామణి, డిప్యూటీ ఎంపీడీవో మేడపాటి సత్యనారాయణరెడ్డి పలు గ్రామాల్లో ఆకస్మికంగా పర్యటించి వివిధ పనులు పరిశీలించి సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు.బుధవారం కాంద్రేగుల గ్రామ పంచాయతీలో తడి పొడి చెత్త సేకరిస్తున్న విధానాన్ని జిల్లా డివిజనల్ పంచాయతీ అధికారి, డిప్యూటీ ఎంపీడీవో పరిశీలించారు. అదేవిధంగా మంచినీటి వనరులు, క్లోరినేషన్ ఉపయోగించే విధానాన్ని దగ్గరుండి పరిశీలించి అసిస్టెంట్ ఇంజనీరింగ్ అధికారి పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. కాంద్రేగులలో ఎస్ డబ్ల్యు పిసి షెడ్ నిర్వహణ పట్ల అసంతృప్తి వ్యక్తం చేసి అన్నామణి, సత్యనారాయణ రెడ్డి కార్యదర్శిని మందలించారు. వారం రోజుల్లోపు చెత్త నుండి సంపద కేంద్రం పనిచేసే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. శహపురం గ్రామంలో ప్రతి వీధి తిరిగి తడి పొడి చెత్త సేకరిస్తున్న తీరును పరిశీలించారు. వాటర్ ట్యాంక్ చుట్టూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని డిప్యూటీ ఎంపీడీవో మేడపాటి సత్యనారాయణ రెడ్డి పంచాయతీ కార్యదర్శి చంద్రలేఖను ఆదేశించారు. అనంతరం కైకవోలు పంచాయతీలో చెత్త నుండి సంపద తయారీ కేంద్రం సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శివ, శ్రీనివాస్, విజయ శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దమ్మపేట మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే జారె

**● పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే**





**తెలుగు వెలుగు ప్రతినిధి, అశ్వారావుపేట:**స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ బుధవారం అశ్వారావుపేట నియోజకవర్గ దమ్మపేట మండలంలో పర్యటించి పలు కుటుంబాలను పరామర్శించారు. మండలంలోని ముష్టిబండ గ్రామంలో వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ప్రైవేటు ఆసుపత్రులలో ట్రీట్మెంట్ పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న నీరకొండ సుబ్బారావును, నందమూరి రాంబాబులను పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య వివరాలు తెలుసుకున్నారు. అదే గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన కాలింగి నరసమ్మ, కడియం రాములు కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయుల ద్వారా పాఠశాల సమస్యలు తెలుసుకొని త్వరలోనే పరిష్కరిస్తానని అన్నారు. వడ్లగూడెం గ్రామంలో నల్లూరి రాములు దశదిన కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పంతుళ్ల సమస్యను పరిష్కరించండి సారూ..

**● రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ జిల్లా అధ్యక్షురాలు అనురాధ**

పాఠశాలల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ జిల్లా అధ్యక్షురాలు గుత్తి అనురాధ, జిల్లా ప్రధాన కార్యదర్శి దార్ల రాఘవేంద్ర చారి, మహిళా ఉపాధ్యక్షురాలు ఫాతిమా కార్యదర్శి ఎల్సిబా కోరారు. ఈ మేరకు జిల్లా విద్యాశాఖ అధికారి సుశీందర్ కుర్ వినతిపత్రం అందించారు. పాఠశాలల్లో విద్యార్థులకు సంబంధించిన అన్ని సబ్జెక్టుల పుస్తకాలను వెంటనే అందజేయాలని వినతి పత్రంలో కోరారు. విద్యార్థులను ఎఫ్ఏఎన్ పరీక్షలకు సిద్ధం చేయవలసి ఉన్నందున పదవ తరగతి విద్యార్థులకు సంబంధించిన మాదిరి ప్రశ్నా పత్రాలను త్వరగా విడుదల చేయాలని సూచించారు. ఉపాధ్యాయుల సర్దుబాటులో భాగంగా చేపట్టిన డిప్యూటేషన్ కు సంబంధించి రెండేళ్లలో పదవి విరమణ పొందే ఉపాధ్యాయులను మినహాయించాలని విజ్ఞప్తి చేశారు. మే ,జూన్ నెలలో జరిగిన ఐదు రోజుల శిక్షణా కార్యక్రమంలో శిక్షణలో పాల్గొన్న ఉపాధ్యాయులకు ఐదు రోజుల సంపాదిత సెలవులను మంజూరు చేయాలని కోరారు. ప్రతి పాఠశాలలో తెలుగు పండితులను నియమించి తెలుగు భాష అభివృద్ధికి కృషి చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.



## విస్తారంగా కురుస్తున్న వర్షాలతో జాగ్రత్త పాటించాలి

**● అత్యవసరమైతే డయల్ 100కి ఫోన్ చేయండి**

**● జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్**




**తెలుగు వెలుగు ప్రతినిధి, అశ్వారావుపేట:** ఎడతెరిపి లేకుండా విస్తారంగా కురుస్తున్న వర్షాల వలన జిల్లాలోని నదులు, వాగులు, వంకలు, చెరువులు పొంగి ఉధృతంగా ప్రవహిస్తూ రోడ్లపైకి నీరు చేరే అవకాశం ఉందని కావున కాలి నడకన, వాహనాలతో ప్రజలు రోడ్లు దాటేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ బుధవారం ఓ ప్రకటనలో సూచించారు. సెల్ఫీల కోసం ఉధృతంగా ప్రవహిస్తున్న ప్రదేశాలకు వెళ్లి ప్రమాదాలకు గురి కావద్దని తెలిపారు. నదులు, వాగులు, వంకల వద్దకు జాలర్లు, ప్రజలు చేపల వేటకు వెళ్ళకూడదని, పశువులను కాయడానికి నదులు, వాగులు, వంకల పరిసర ప్రాంతాల దగ్గరకు వెళ్లకూడదని సూచించారు. సాధ్యమైనంత వరకు అత్యవసర సమయాల్లో తప్ప మిగిలిన సమయాలలో బయటకు రావద్దన్నారు. జిల్లా పోలీసు యంత్రాంగం ఇతర శాఖలతో కలిసి ఇప్పటికే వర్షాల కారణంగా ప్రమాదకరంగా మారుతున్న రహదారులు మరియు చెరువులు, వాగులు, నదుల వద్ద ఎలాంటి ప్రమాదాలు జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలియజేసారు. వరదల్లో చిక్కుకుని ఆపదలో ఉన్న వారిని రక్షించడానికి జిల్లా పోలీస్ శాఖ తరపున 24/7 అందుబాటులో ఉండే విధంగా డిడిఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచడం జరిగిందని తెలిపారు. ప్రజలు ఎవరైనా విపత్కర పరిస్థితులను ఎదుర్కొంటున్నట్లయితే వెంటనే డయల్ 100 కి ఫోన్ చేసి సమాచారం అందించి పోలీసు వారి సేవలను పొందాలని కోరారు. ప్రమాదాలు వాటిల్లకుండా పోలీసు వారు చేపట్టే చర్యలకు ప్రజలు సహకరించాలని ఈ సందర్భంగా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

## నియోజక అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యం: షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**● నందిగామ, కొత్తూర్ మండలాల్లో 3.43 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే**



షాద్ నగర్ నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమమే తమ లక్ష్యమని ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. బుధవారం నందిగామ మండలంలోని మోత్కుల గూడ గ్రామంలో హెచ్ఎండీఏ నిధులు 1.20 కోట్లతో మోత్కుల గూడ గ్రామం నుంచి కేసారం గ్రామం వరకు బీటీ రోడ్డు,శ్రీనివాసుల గూడ గ్రామంలో హెచ్ఎండీఏ నిధులు 58.0 లక్షలతో శ్రీనివాసుల గూడ గ్రామం నుంచి మస్జిద్ మామిడిపల్లి వరకు సీసీ రోడ్డు, బండోని గూడ గ్రామం నుండి బండోనిగూడ తండా వరకు హెచ్ఎండీఏ నిధులు 1.25 కోట్లతో నిర్మించే బీటీ రోడ్డు నిర్మాణ పనులకు షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ శంకుస్థాపన చేశారు. ఆ తరువాత కొత్తూరు మండలంలోని తీగాపూర్ గ్రామంలో 20.0 లక్షల అంచనా వ్యయంతో నిర్మించే డ్వాక్రా భవనం నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో నందిగామ మండల అధ్యక్షులు జంగా నర్సింహులు, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, మాజీ ఎంపీటీసీ కుమార స్వామి గౌడ్, కొమ్ము కృష్ణ,బండోనిగూడ బుచన్న,నర్సప్ప గూడ మాజీ సర్పంచ్ కృష్ణ,డైరెక్టర్ నర్సింహులు, మల్లేష్,మాజీ ఎంపీటీసీ శేఖర్ గౌడ్,నవాజ్ రెడ్డి,శంకరయ్య, శ్రీశైలం, శివ,నరసింహ, సాములయ్య, మహేందర్,నవీన్ కుమార్ గౌడ్, దర్శన్,రాజలింగం, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎన్ఐ లేని పత్రికలపై వేటు




**హైదరాబాద్ జూలై 23 తెలుగు వెలుగు ప్రతినిధి:** ఆర్ఎన్ఐ నెంబర్ లేకుండా పత్రిక లో ఊహాజనిత వార్తలు రాస్తే చర్యలు తీసుకోండి... PRGI కఠిన ఆదేశాలు రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ కు ఆదేశాలు .. త్వరలో జిల్లా %ణూ=ా% లకు ఉత్తర్వులుPRESS REGISTRAR GENERAL OF INDIAఆయా రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్రం పై అ సత్య వార్తలు ప్రచురిస్తూ, దేశంలోని ప్రజల భావ ప్రకటన స్వేచ్ఛ హరించే విధంగా కొన్ని RNI లేని పత్రిక లు సత్య దూరం లేని వార్తలు ప్రచురించి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నాయని ముఖ్యంగా రెండు తెలుగు రాష్ట్రాల్లో అసంఖ్యాధికంగా పిడిఎఫ్ పత్రికలు సోషల్ మీడియా ద్వారా ఫేక్ వార్తలు సృష్టిస్తున్నాయని వీటిపై చర్యలు తీసుకోవడం కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన కృష్ణ జిల్లా సీనియర్ పాత్రికేయులు ఎస్ నరహరి నాగేశ్వర ప్రసాద్,PRGI. న్యూ ఢిల్లీ అప్పీలు చేయగా ప్రెస్ రిజిస్టర్ జనరల్ ఆఫ్ ఇండియా సదరు పిర్యాదు పై లోతుగా అధ్యయనం చేసి RNI లేని పత్రికలపై వేటు కు రంగం సిద్ధం చేసింది కఠిన ఆదేశాలు జరీ చేస్తూ ఇక ముందు RNI లేని పత్రికల వార్తలను ప్రామాణికంగా తీసుకోవద్దని తప్పుడు వార్తలు ప్రచురిస్తే చట్ట పరమైన చర్యలకు వెనుకాడబోవద్దని, అలాగే పత్రిక భాషలో వాడాల్సిన పదాలు పూర్తి స్థాయిలో పొందుపరిచి ఉత్తర్వులు జారీచేసింది దీని గమనించి రాష్ట్ర జిల్లా పౌరసంబంధాల అధికారులు పరిగణించాలని ఆర్ ఎన్ ఐ లేని పత్రికల పూర్తి సమాచారాన్ని సదరు జిల్లా పౌరసంబంధాల అధికారులు సేకరించి రాష్ట్ర కార్యాలయాలకు పంపాలని ఆదేశాలు జరీ చేశారు.

తెలంగాణ తెలుగు-వెలుగు తెలుగు జాతీయ దినపత్రిక
ప్రతిక్షణం ప్రజల పక్షం

## ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల దృష్ట్యా జిల్లా ప్రజలు అప్ర మత్తంగా ఉండాలి

**● లోతట్టు ప్రాంతాలను, జలశయాలను చూడడానికి వెళ్లకూడదు ● అత్యవసరమైతే తప్ప ఇళ్లలో నుండి బయటికి రాకూడదు ● అత్యవసర సమయంలో డైల్ 100 లేదా జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ 8712656739 నంబర్ ను సంప్రదించండి ● సింగూర్ ప్రాజెక్టును సందర్శించి, అక్కడ భద్రత ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్**





**సంగారెడ్డి జిల్లా జులై 23 తెలుగు వెలుగు ప్రతినిధి:** గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల దృష్ట్యా సింగూర్ ప్రాజెక్టు కు వచ్చే ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో, ప్రస్తుత నీటి మట్టం వివరాలు, ప్రమాద కారణాల దృష్ట్యా భద్రత ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్. కుండపోతలా కురుస్తున్న వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప ఇళ్లలో నుండి బయటికి రాకూడదని అన్నారు. ప్రమాద కారణాల దృష్ట్యా ప్రజలెవ్వరూ లోతట్టు ప్రాంతాలను, జలాశయాలు చెరువులు, కుంటలను చూడడానికి వెళ్లకూడదని, జలాశయాలు నిండు కుండలా మారి ప్రమాదాలు జరగడానికి అవకాశం ఉంటుందన్నారు. అత్యవసర సమయంలో డైల్ 100 లేదా జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ నంబర్ 8712656739 ను సంప్రదించవలసిందిగా సూచించారు. జిల్లా పోలీసు అధికారులు అప్రమత్తంగా ఉండాలని, చెరువులు కుంటలకు ఎవ్వరూ వెళ్ళకుండా ప్రమాద సూచిక బోర్డ్ లను ఏర్పాటు చేసే విధంగా చూడాలన్నారు. యస్.హెచ్.ఒ. లు ప్రత్యేకంగా తమ తమ ఏరియాలో ఉన్న చెరువులు కుంటలను సమర్శించి, ప్రమాద అంచున ఉన్న ఆనకట్టల సమాచారం అందించవలసిందిగా సూచించారు. భారీ వర్షాల దృష్ట్యా పాటించవలసిన జాగ్రత్తలు:అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు చేయకూడదు. ప్రమాద కారణాల దృష్ట్యా చెరువులు, కుంటలను చూడటానికి వెళ్లారాదు.రైతులు పొలాలో విద్యుత్ మోటార్ల వద్ద జాగ్రత్తలు వహించాలి. విద్యుత్ స్తంభాలను గాని, వైర్లను కానీ చేతులతో తాకకకూడదు. నీరు నిలువ ఉన్న విద్యుత్ స్తంభాల దగ్గర నుండి వెళ్లారాదు. వాగులు వంకలు బ్రిడ్జ్ లపై నుండి పొంగి, ప్రవహించే సమయంలో దాటాడానికి ప్రయత్నించరాదు. పాడైన పాత భవనాల కింద, శిథిలావస్థలో ఉన్న భవనాల ప్రక్కన నివాసం ఉండరాదు. ఈ సందర్భనలో ఎస్పీ వెంబడి ఇరిగేషన్ ఎఇ , పుల్కల్ ఎస్ఐ విశ్వజన్ తదితరులు ఉన్నారు.

## షాద్ నగర్ సీనియర్ జర్నలిస్ట్ ( కేపీ ) ఖాజా పాషాను పరామర్శించిన

**● TWJF రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ బండి విజయకుమార్**

**● మిత్ర న్యూస్ ఛానల్ సీఈఓ, ఎంవి రమణ ,పాలమూరు జర్నలిస్టులు**





తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ మాజీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు (కెపి) ఖాజా పాషా వాహనంపై గుర్తుతెలియని వ్యక్తులు దాడి చేసిన విషయం మనకు తెలిసినదే.. బుధవారం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ బండి విజయకుమార్, ఫెడరేషన్ మహబూబ్నగర్ జిల్లా ఉపాధ్యక్షులు సుకుమార్, ట్రెజరర్ వేణు, తో పాటు మహబూబ్నగర్ జిల్లా సూర్య స్టాఫ్ రిపోర్టర్ మహమ్మద్ అలీముద్దీన్ , వార్తపవర్ తెలుగు దినపత్రిక మరియు మిత్ర న్యూస్ ఛానల్ సీఈఓ ఎడిటర్ పబ్లిషర్ యం వి రమణ, తదితరులు షాద్ నగర్ లో ఖాజా బాషా (కెపి) నీ కలిసి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా డాక్టర్ బండి విజయకుమార్ మాట్లాడుతూ సీనియర్ జర్నలిస్టు (కెపి )వాహనంపై దాడి చేసిన దుండగులను గుర్తించి చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇటువంటి దాడులు భవిష్యత్తులో కొనసాగితే తీవ్ర పరిణా మాలు ఉంటాయని ఆయన హెచ్చరించారు

## నిండుగా ప్రవహిస్తున్న అయ్యవారిపల్లి వాగు

**● షాద్ నగర్ అయ్యవారిపల్లి తదితర గ్రామాల మధ్య నిలిచిపోయిన రాకపోకలు**



రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం ఫరూక్ నగర్ మండలం అయ్యవారిపల్లి గ్రామ వాగు భీభత్సంగా ప్రవహిస్తోంది. నిన్న మొన్న రాష్ట్రవ్యాప్తంగా కురిసిన వర్షాల కారణంగా అయ్యవారిపల్లి వాగు ఉధృతంగా ప్రవహిస్తుంది. దీంతో షాద్ నగర్ నుండి అయ్యవారిపల్లి వెళ్లే తదితర గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. ఈ రెండు గ్రామాల మధ్య వంతెన నిర్మించడానికి పాలకులు కృషి చేస్తున్నారు అయితే పనులు ఆలస్యం కావడంతో ఆయా గ్రామాల ప్రజలు ఇంకా ఇబ్బందులు ఎదుర్కొంటూనే ఉన్నారు. గతంలో అయ్యవారిపల్లి ప్రవహించినప్పుడు ఎన్నో సందర్భాల్లో ఈ గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోతున్నాయి. ప్రభుత్వం తొందరగా వంతెన పనులు నిర్మిస్తే ఈ గ్రామాలకు ఊరట లభిస్తుంది. ఈ వాగు వద్ద ప్రస్తుతం పోలీసులు రెవెన్యూ శాఖ సిబ్బంది బందోబస్తు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది.

## షాద్ నగర్ ఉప తపాలా కార్యాలయంలో ఐ.టి 2.0 నూతన సాంకేతిక ఆవిష్కరణ



షాద్ నగర్ ఉప తపాలా కార్యాలయంలో ఐ.టి 2.0 నూతన సాంకేతిక ఆవిష్కరణ కార్యక్రమం చేయడం జరిగింది. చల్లా రవి కుమార్ ఇన్స్పెక్టర్ పోస్ట్స్ షాద్ నగర్ వారు ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ.. తపాలాశాఖ ఆధునిక సాంకేతిక సేవలవైపు అడుగులు వేసిందని, ఇతర ప్రైవేటు కొరియర్, బ్యాంకింగ్ కంటే మెరుగ్గా సేవలు అందించేందుకు ఈరోజు తపాలా శాఖ ఐటి 2.0 సాంకేతికతను ఆవిష్కరించడం జరిగింది . దీనికి సంబంధిం చిన ఏర్పాట్లు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా తపాలా శాఖ బ్రాంచి, సబ్, ప్రధాన తపాల కార్యాలయాల్లో ఐ.టి 2.0 నూతన సాంకేతిక పరిజ్ఞానం ఆవిష్కరించడం జరిగింది. అలాగే తపాలా సిబ్బంది అందరికీ ఐ.టి 2.0 శిక్షణ తరగతులు కూడా ఇచ్చారు. నేటి నుంచి ఐ.టి 2.0 కొత్త సాంకేతికతతో ఉత్తరాలతో పాటు, వివిధ పార్సిల్లు, వీపీపీ, సీవోడీ తదితర బట్వాడా సేవలు మరింత వేగవంతం కానున్నాయి. తపాలా శాఖ బ్యాంకింగ్, బీమా డిజిటల్ బలోపేతమే లక్ష్యంగా తపాలాశాఖ అడుగులు వేసిందని. ఈరోజు ఐ.టి 2.0 నూతన సాంకేతికతతో తపాలా సేవలు ప్రారంభం అయ్యాయని శ్రీ చల్లా రవి కుమార్ ఇన్స్పెక్టర్ పోస్ట్స్ షాద్నగర్ వారు ఒక ప్రకటనలో తెలిపినారు. తపాలాశాఖ ద్వారా వివిధ పొదుపు పథకాలు అమలు చేస్తున్నారు. తపాలా జీవిత బీమా, గ్రామీణ తపాలా జీవిత బీమా, ఐపిపిబి సేవలు,సుకన్య సమృద్ధి యోజన పేరిట ఆడపిల్లలకు పొదుపు పథకాలతో పాటు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 2 లక్ష లమందికి ఆసరా పింఛన్లు, మరో 2.50 లక్షలమంది ఉపాధి కూలీలకు బయోమెట్రిక్ వేలిముద్రల ద్వారా పారదర్శక చెల్లింపులు చేస్తున్నారు. నూతన సాంకేతికతను అందిపుచ్చు కొని సేవలు మెరుగుపర్చేలా ఉంటాయని చల్లా రవి కుమార్ ఇన్స్పెక్టర్ పోస్ట్స్ షాద్నగర్ వారు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో శ్రీ %ణ.ూా%. ఈశ్వర్ పోస్ట్మాస్టర్ షాద్నగర్, శ్రీమతి మౌనిక చౌహన్ పోస్టల్ అసిస్టెంట్ షాద్నగర్, జమీల్, హరి కృష్ణ, సాయి కుమార్, అభిషేక్ పోస్టుమాన్, విక్రమ్ రెడ్డి ఎమ్. టీ. స్, మొగులోజి, శ్రీధర్ హారతి డాక్ సేవకులు మరియు శివ శ్రీకాంత్ ఏజెంట్స్ తదితరులు పాల్గొన్నారు.


## నేటి విద్యాసంస్థల బందు విజయవంతం

**● పెండింగ్లో ఉన్న 8 వేల కోట్ల స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలి ● హాస్టల్ విద్యార్థులకు మేస్ చార్జీలు కాస్మోటిక్ ఛార్జీలు పెంచాలి ● టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులు భర్తీ చేయాలి ● ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఎం పవన్ చౌహన్ ఎస్ఎఫ్ఐ జిల్లా ఉప అధ్యక్షుడు శ్రీకాంత్**




షాద్నగర్ నియోజకవర్గం లో వామపక్ష విద్యార్థి సంఘాలు ఏఐఎస్ఎఫ్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యాసంస్థల బంధు విజయవంతంరాష్ట్రంలోని ప్రభుత్వ స్కూల్స్, జూనియర్ కాలేజీలలో నెలకొన్న సమస్యలతో పాటు కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలు చేసే ఫీజుల దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 23న పిలుపునిచ్చిన విద్యాసంస్థల బందు విజయవంతం అయిందని అన్నారు సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఎం.పవన్ చౌహాన్,ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు వడ్ల శ్రీకాంత్, మాట్లాడుతూ కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యార్థులను నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు.బకాయి ఉన్న 8 వేలకోట్ల విద్యార్థుల స్కాలర్ షిప్లు, ఫీజు రీయింబర్స్ మెంట్ ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ నిత్యవసర సరుకుల ధరలు పెరిగాయి కావున హాస్టల్ విద్యార్థులకు మేస్చార్జులు మరియు కాస్మోటిక్ చార్జీలు పెంచాలని అన్ని ప్రభుత్వ విద్యాసంస్థలో మౌలిక సదుపాయాలను కల్పించి, ఆర్టీసీ లో విద్యార్థులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో షాద్నగర్ ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు సుమేర్ కార్యదర్శి,శివశంకర్ ఏఐఎస్ఎఫ్ సాయి నరేష్ రాజు మరియు ఎస్ఎఫ్ఐ నాయకులు కార్తీక్ ప్రకాష్ పాల్గొన్నారు.

## సంగారెడ్డి మైనార్టీ బాలికల గురుకుల పాఠశాల మరియు కళాశాలలో ప్రవేశాల కు దరఖాస్తుల ఆహ్వానం




**సంగారెడ్డి జిల్లా జూలై 23 తెలుగు వెలుగుప్రతినిధి:** సంగారెడ్డి తెలంగాణ మైనార్టీ బాలికల పాఠశాల మరియు కళాశాల ప్రిన్సిపల్ పి.హేమలత అర్హులైన మైనారిటీ విద్యార్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు .2025 -26 విద్యాసంవత్సరానికి 5వ తరగతిలో ముస్లిం మరియు క్రిస్టియన్ మైనారిటీ , నాన్ మైనారిటీ–ఓసి క్యాటగిరిలో 2 , బీసీ కేటగిరీలో 2 మరియు 6 ,7 , 8 తరగతిలో ముస్లిం మరియు క్రిస్టియన్ మైనార్టీ సీట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. 9 తరగతిలో నాన్ మైనారిటీ బీసీ లో 2 ,అర్హత పరీక్ష ద్వారా ఎంపిక జరుగుతుందిఇంటర్ ఫస్టియర్ సీఈసీ , ఎంఈసి గ్రూపులలో ముస్లిం మరియు క్రిస్టియన్ మైనారిటీ , నాన్ మైనారిటీ బీసీ కేటగిరీలో 2 అడ్మిషన్లు కలవు అని చెప్పారు. దరఖాస్తు చేసుకోవడానికి అర్హులైన విద్యార్థులు తమ దరఖాస్తులను పాఠశాల మరియు కళాశాల అడ్మిషన్ డెస్క్ నందు సంప్రదించగలరు. దరఖాస్తులు చివరి తేదీ జూలై 31 వరకు స్వీకరించడం జరుగుతుందని తెలియజేశారు .**దరఖాస్తు చేసుకోవడానికి కావలసిన ధ్రువపత్రాలు :** 1.ఆధార్ కార్డు ,2.ఆదాయ ధ్రువీకరణ పత్రం3.కుల ధ్రువీకరణ పత్రం 4. రెండు పాస్ ఫోటోలు 5.ఫోన్ నెంబర్ . మరిన్ని వివరాలకు మొబైల్ నెంబర్ 7331170817 సంప్రదించాలని కోరారు

## ౭,౦౦,౦౦౦/- రూపాయల LOCని అందజేసిన ఎమ్మెల్యే మాణిక్ రావు




**జహీరాబాద్ జూలై 23 తెలుగు వెలుగు ప్రతినిధి:** ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్రిస్టియన్ కలని, అల్లీపూర్, చెందిన మ్యాతరి దృపతమ్మ ను అత్యవసర చికిత్స నిమిత్తం ముఖ్య మంత్రి సహాయనిధి కింద 2,00,000/– LOC మంజూరు చేయించి, స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో అందజేసిన జహీరాబాద్ శాసన సభ్యులు శ్రీ కొనింటి మాణిక్ రావ్ సీనియర్ నాయకులు నామ రవికిరణ్ , యువ నాయకులు ప్రవీణ్ మెస్సి లబ్ధిదారులి కుటుంబసభ్యులు ఎమ్మెల్యే ను,నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## భీంగల్ కేజీబీవీ పరిసరల్లో సమస్య లను పరిష్కారించాలి



**తెలుగు వెలుగు ప్రతినిధి,( ఏర్గట్ల మండలం):** భీంగల్ కేజీబీవీ పాఠశాల వద్ద ఉన్న సమస్య లను పరిష్కారించాలని కోరుతూ.. భీంగల్ మున్సిపాల్ కమిషనర్ ఆల్ ఇండియా బంజార సేవ సంగ్ భీంగల్ మండల అధ్యక్షుడు బాధవత్ శర్మన్ నాయక్ మండల శాఖ ఆధ్వర్యంలో బుధవారం వినతి పత్రం ను అందజేశారు. అయన మాట్లాడుతూ.. కే జీ బీ వీ పాఠశాల వద్ద అనేక రోజులు నుండి నేలకోని ఉన్న కుక్కల బేదద సమస్య, అదేవిధముగా వృర్థ పదార్థాలను అక్కడ డంపింగ్ యార్డులో పడేయడం వల్ల వాటిని కాలబేట్టే క్రమంలో వచ్చే భరించ రాని వాసన వల్ల అక్కడ పాఠశాల బాలికలు తీవ్ర అనారోగ్యాలకు గురవుతున్నారని, బాలికల తల్లిదండ్రులు పాఠశాలకు పిల్లలకు కలవడానికి వచ్చే సమయంలో కుక్కలు వెంట పడుతున్న విషయాన్ని మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లినట్లు అయన అన్నారు. దీనితో కమీషనర్ స్పందించి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని అయన అన్నారు. అక్కడ నుండే భీంగల్ విడిసి అధ్యక్షుడితో మాట్లాడినట్లు, విడిసి సభ్యులు కూడా సమస్య పై స్పందించరని అయన తేలిపారు ఈ కార్యక్రమంలో ఏ ఐ బి ఎస్ ఎస్ మండల అధ్యక్షుడు బాదవత్ శర్మ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ బాదవత్ గోపాల్ నాయక్, బంజారా నాయకులు మాలవత్ సంగ్యా నాయక్, తిరుపతి, పాల్గొన్నారు.




**తెలుగు వెలుగు ప్రతినిధి (ఏర్గట్ల, మండలం )ఏర్గట్ల కే జీ బీ వీ పాఠశాలను ఆర్మూర్ డి ఎల్ పి ఓ, ఏర్గట్ల మండల ప్రత్యేక అధికారి, డి శివకృష్ణ పాఠశాలను తనిఖీ చేసారు. తనిఖీ లో భాగంగా వంటగదులను, పరిసరాలను పరిశీలించి, బాలికల ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.ఆయన వెంట ఎంపీవో శివ చరణ్, పాఠశాల ఎస్ ఓ సుంకరి సంధ్య, అకౌంటెంట్ శాంత,తదితరులు, ఉన్నారు.**

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

**రామన్నపేట జూలై 23:** శివనేనిగూడెం గ్రామానికి చెందినా అమరోజు సాయి చంద్ స్వంత అన్న అయిన అమరోజు సాయి బాను, 30 సంవత్సరం, అను అతను తేది 22.07.2025 రోజు ఉదయం 10.00 గంటలకు రామన్నపేట కు పని నిమిత్తం వచ్చి తిరిగి ఇంటికి ప్యాసింజర్ ఆటో ఏపీ 24 వై 9094 వెనుకాల కూర్చొని వెళ్ళుతుండగా అంబేద్కర్ బొమ్మ దగ్గర నుండి వేలుతుండగా ఆటో డ్రైవర్ బచ్చ వెంకటేష్ ఆటో ను అతివేగంగా, అజాగ్రతగా నడపడం వల్ల తలకు లోపటి గాయం అయి ముక్కులో నుండి రక్తం బయటకు వచ్చినది తరువాత చుట్టుపక్కల వాళ్ళు వెంటనే 108 అంబులేన్స్ లో కామినేని ఆసుపత్రికి తరలించగా అప్పటికే మరణించినారని డాక్టర్ లు నిర్ధారించినారని పిర్యాదు రాగా కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నాము రామన్నపేట ఎస్సై డి. నాగరాజు పత్రికా ప్రకటనలలో తెలిపినారు

# దిగ్విజయంగా మహాలక్ష్మీ ఉచిత బస్సు..!

**• 200 కోట్ల మంది మహాలక్ష్మిలు ప్రయాణం • వారికోసం అయిన ఖర్చు రూ. 6,700 కోట్లు • నేడు రాష్ట్ర వ్యాప్తంగా 97 డిపోలు 341 బస్ స్టేషన్లలో సంబరాలు**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన మహాలక్ష్మి పథకంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీలో 200 కోట్ల మంది మహిళలకు ఉచిత ప్రయాణం చేశారని రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ పాండురంగా రెడ్డి తెలిపారు. మహిళల ఉచిత ప్రయాణ ఖర్చు రూ.6700 కోట్లని తెలిపారు. విజయ వంతంగా కొనసాగుతున్న మహాలక్ష్మీ పథకం అమలులో భాగంగా నేడు (బుధవారం) రాష్ట్ర వ్యాప్తంగా 97 ఆర్టిసి డిపోలతోపాటు 341 బస్ స్టేష న్లలో సంబురాలు, ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం పిలుపునిచ్చిందని పాండురంగా రెడ్డి తెలిపారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఏర్పడిన ప్రజాపాలన ప్రభుత్వంలో అమలు చేసిన మొట్టమొదటి మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం 9 డిసెంబర్ 2023 నుండి విజయవంతంగా అమలవుతుందన్నారు. ఇప్పటి వరకు 200 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారని.. రూ.6700 కోట్ల విలువైన ప్రయాణాన్ని మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారని తెలిపారు. ఆర్టీసికి మహిళా ప్రయాణికుల రియంబర్స్మెంట్ ను ప్రభుత్వం ఎప్పటికప్పుడు చెల్లిస్తుందన్నారు. సంస్థలో ఎలాంటి ఆటంకాలు లేకుండా నూతన బస్సుల కొనుగోలు చేస్తూ మహాలక్ష్మి పథకం విజయవంతం కోసం కృషి చేస్తున్న ఆర్టీసి డ్రైవర్లు, కండక్టర్లని, శ్రామికులని, ఇతర సిబ్బందిని, అధికారులను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మంత్రి పొన్నం ప్రభాకర్ అభి నందించారనీ పాండురంగా రెడ్డి గుర్తు చేశారు. సంస్థ పరిరక్షణ, ప్రయాణికుల భద్రత, ఉద్యోగుల సంక్షేమం ప్రథమ కర్తవ్యంగా ప్రజా ప్రభుత్వం ముందుకు పోతుందని ఈ సందర్భంగా పాండురంగా రెడ్డి పేర్కొన్నారు. ఉచిత ప్రయాణం ద్వారా మహిళా సాధికారత దిశగా అడుగులు వడుతున్నాయని.. దూర ప్రాంత ప్రజలు కూడా నిత్యం నగరానికి వచ్చి ఉద్యోగాలు చేస్తూఆర్టీసీ వృద్ధి సాధించడం అభినందనీయమన్నారు. ప్రతి మహిళా నెలకు సమారుగా నాలగు నుండి పదివేల రూపాయల వరకు ఉచిత ప్రయాణం ద్వారా ఆదా చేసుకుంటూన్నారని పాండురంగా రెడ్డి తెలిపారు. ప్రయాణాన్ని పురస్కరించుకొని రాష్ట్ర వ్యాప్తంగా 97 బస్సు డిపోలు, 341 బస్ స్టేషన్లలో బుధవారం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం అదేవిధంగా ఆర్టీసీ శాఖ మంత్రి పొన్న ప్రభాకర్ గారు పిలుపునిచ్చినట్టు తెలిపారు. అందులో భాగంగా బస్ స్టేషన్లు, డిపోలు మొదలైన వాటిలో బ్యానర్ల ప్రదర్శన చేయాలని.. అన్ని డిపోల్లో ముఖ్యమైన బస్ స్టేషన్లలో సమావేశాలు నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ సంబురాల కార్యక్రమాల్లో స్థానిక ఎంపీలు, మంత్రులు, ఎమ్మెల్యేలు, స్థానిక ప్రజా ప్రతినిధులు సమావేశానికి ఆహ్వానించాలని.. మహిళా ప్రయాణీకులతోపాటు ప్రయాణికుల ప్రసంగాలను ఏర్పాటు చేయడం కూరగాయల విక్రేతలు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పాఠశాల, కళాశాల విద్యార్థులు, వ్యాపార మహిళలు, పట్టణ ఆసుపత్రులకు మెరుగైన చికిత్స కోసం వెళ్లే మహిళలు, యాత్రికులు వంటి వివిధ వర్గాలకు చెందిన వారు తమ ప్రసంగాలలో తమ ప్రయాణ అనుభవాలను పంచుకోవాలన్నారు. డిపోలు, ముఖ్యమైన బస్ స్టేషన్లలో మహిళా ప్రయాణికులను శాలువా, బహుమతితో సత్కరించనున్నట్టు తెలిపారు. మహాలక్ష్మి ఉచిత ప్రయాణ పథకం, మహిళా సాధికారత మొదలైన అంశాలపై పాఠశాల, కళాశాల విద్యార్థులకు వ్యాస రచన, రంగోలీ, చిత్రలేఖనం పోటీలను నిర్వహించాలన్నారు. పుస్తకాలు, వాటర్ బాటిళ్లు, పెన్ సెట్లు మొదలైన బహుమతులతో 5 మంది బహుమతి గ్రహీతలను సత్కరించాలని సూచించారు. పథకం విజయవంతానికి దోహదపడిన ప్రతి డిపోలోని 5 మంది ఉత్తమ డ్రైవర్లు, 5 మంది ఉత్తమ కండక్టర్లతో పాటు ట్రాఫిక్ గైడ్లు, భద్రతా సిబ్బందిని సత్కరించాలని అధికారులను మంత్రి గారు ఆదేశించారు. 18 నెలల ప్రజా పాలనలో 200 కోట్ల జీరో టికెట్ల మైలురాయిని దాటిందని.. ఆడబిడ్డల ఉచిత బస్సు ప్రయాణ పథకం విజయవంతంగా కొనసాగుతుండటం ఆనందంగా ఉందని అన్నారు. ఈ పథకంలో లబ్దిదారులైన ప్రతి ఆడబిడ్డకు నా అభినందనలు.. ఈ పథకాన్ని.. దిగ్విజయంగా అమలు చేయడంలో.. భాగస్వాములైన.. ఆర్టీసీ కార్మికులు, సిబ్బంది, యాజమాన్యానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.



- ధన్యవాదాలతో.... తమ విశ్వసనీయకప్పాటి పాండురంగా రెడ్డిరంగారెడ్డి జిల్లాకు గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్

# ఉమ్మడి జిల్లాలో అత్యధిక జిల్లా పరిషత్,మండల పరిషత్‌లను గెలుస్తాం

**• మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్,ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి • పాలమూరులో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం • పాల్గొన్న ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి • స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటుతుంది • ప్రతి గ్రామంలో కాంగ్రెస్ ఎన్నికల హామీలను ఎండగట్టండి • కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నేరవేర్చనందుకు వారు ఓట్లు అడగాలంటే బయపడ్తున్నారు**





రాబోయే స్థానిక ఎన్నికలలో ఉమ్మడి పాలమూరు జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ నుండి అధిక ఎంపీటీసీలు జడ్పిటిసిలు గెలిచి జిల్లా పరిషత్ చైర్మన్ లను,ఎంపీపీలను అధిక సంఖ్యలో చేజిక్కించుకోవాలని స్థానిక నాయకులను, కార్యకర్తలను ఉద్దేశించి మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు. మహబూబ్ నగర్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీమంత్రి శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల కొరకు నాయకులతో కార్యకర్తలతో, విస్తృత స్థాయి సమావేశంలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి కార్యకర్తలను నాయకులను ఉద్దేశిస్తు పాలమూరు జిల్లాలో బీఆర్ఎస్ పార్టీకి పూర్వ వైభవం రావాలంటే స్థానిక ఎన్నికల్లో నాయకులు సత్తా చాటాలని కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లి ఎంపిటిసిలుగా జడ్పీటీసీలుగా గెలచి జిల్లా పరిషత్ చైర్మనులుగా, ఎంపీపీలుగా అధిక సంఖ్యలో బీఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు పదవులను అధిరోహించాలని విస్తృత స్థాయి సమావేశంలో నాయకులతో కార్యకర్తలతో మాట్లాడారు. అంతే కాకుండా ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను పూర్తిచేయడంలో పూర్తిగా విఫలమైందని గ్రామాలలో స్థానిక నాయకులు ఓట్లు అడగాలంటే భయపడుతున్నారని ఎలక్షన్ లో ఇచ్చిన హామీలలో తులం బంగారం, స్కూటీలు,కౌలు రైతులకు రైతుబరోస, మహిళలకు 2500, 4000 పింఛన్లు మొదలైన హామీలను నెరవేర్చడంలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం, గ్రామాలలో ప్రజలను ఏ రకంగా ఓట్లు అడగాలో తెలియని స్థితిలో కాంగ్రెస్ నాయకులు ఉన్నారని వారి వైఫల్యాలను గ్రామాలలో ఎండగట్టాలని, కాంగ్రెస్ ప్రభుత్వము ఏర్పాటు అయి 18 నెలలు పూర్తయిన కూడా జిల్లాలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంజూరైనా పనులనే చేస్తున్నారు తప్పా ఇంకా కొత్త పనులు చేయడం లేదని వంద రోజుల్లో అమలు చేస్తామన్న హామీలన్నీ 18 నెలలు పూర్తయిన కూడా అమలు చేయడం లేదని ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజలకు స్థానిక ఎన్నికల్లో వివరించాలని కార్యకర్తలకు,నాయకులకు విస్తృత స్థాయి సమావేశంలో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ తో కలిసి ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాలమూరు నియోజవర్గ మాజీ జడ్పిటిసిలు,ఎంపిపిలు మున్సిపల్ చైర్మన్లు, ఎంపిటిసిలు,సర్పంచులు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆల్విన్ కాలనీ పిజెఆర్ నగర్‌లో ఘనంగా తొట్టెల ఊరేగింపు కార్యక్రమం...

**- ప్రత్యేక పూజలు చేసిన ఎర్రబెల్లి సతీష్ రావు**



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** శేర్లింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పి జె ఆర్ నగర్ లో వాయుపుత్ర యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎల్లమ్మతల్లి తొట్టేల ఊరేగింపు వేడుకల్లో ముఖ్య అతిథులుగా బి.ఆర్.ఎస్ పార్టీ శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు సతీష్ రావును ఘనంగా శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో రాములు గౌడ్, సాయి గౌడ్, మాధవరెడ్డి, చంద్రశేఖర్, కృష్ణ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఆల్విన్ కాలనీలో అతిరుద్ర యాగంలో పాల్గొని పూజలు చేసిన బిఆర్ఎస్ నేత ఎర్రబెల్లి సతీష్ రావు...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** మాస శివరాత్రి సంధర్భంధం బుధవారం ఆల్విన్ కాలనీ డివిజన్ ఎన్టీఆర్ నగర్ లోని శ్రీ కాశి విశ్వేశ్వర దేవాలయం లో ఆలయ కమిటీ అధ్యక్షులు వాకిటి రామ కృష్ణ ముదిరాజ్ అద్వర్యంలో నిర్వహించిన అతిరుద్ర యాగంలో బిఆర్ఎస్ శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు వాకిటి మంజుల, సుమలత, రమేష్, కిరణ్ శర్మ, పావని, శివ, రాజు, సాయి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- సీజనల్ వ్యాధులు రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి: టీపీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి**




**నెక్కొండ జూలై 23:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రం నుండి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలు నేపథ్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా మరియు నర్సంపేట నియోజకవర్గ ప్రజలు ప్రభుత్వంగా ఉండాలి . ప్రతి ఒక్కరు ఇంట్లోనే ఉండండి. అవసరమైతేనే బయటకు వెళ్ళండి. వర్షాల వల్ల తడిసిన విద్యుత్ పరికరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి. విద్యుత్ తీగలు,ఇనుప స్తంభాల తాకకుండా జాగ్రత్తగా ఉండండి.ముఖ్యంగా పిల్లలు బయటకు రాకుండా చూసుకోండి. సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి రాష్ట్ర టీపీసీసీ మెంబర్.

# నాపై రాజకీయ కక్షతో అబండాలు ..!

**• మనిషన్నాక సమాధులు తవ్వుతారా.. • మీ స్వార్థం కోసం నిందలు నాపై వేస్తారా.. • మానవతా దృక్పథంతోనే బాటను వాడుకోమన్నాను.. • మీరు నా పొలంలో రోడ్డు వేసేందుకు కుట్ర చేశారు • దూసకల్ గ్రామ మాజీ సర్పంచ్ చౌలపల్లి మురళీధర్ రెడ్డి మీడియాకు వివరణ • షాద్ నగర్ పోలీసులకు గౌడ సంఘం నాయకుల పై ప్రతి ఫిర్యాదు**

దూసకల్ గ్రామ మాజీ సర్పంచ్ గా నేను గ్రామానికి సేవలు అందించాను.. మంచి ఏదో.. చెడు ఏదో నాకు తెలుసు. మనిషి అన్నాక ఎవరైనా సమాదులు తవ్విస్తారా.. ఇంత నీచపు పనులకు దిగజారుతారా.. మీ రాజకీయ స్వలాభం కోసం రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని నాపై గ్రామానికి చెందిన కొందరు గౌడ సంఘం నాయకులు అబాండాలు వేస్తున్నారని దూసకల్ గ్రామ మాజీ సర్పంచ్ చౌలపల్లి మురళీధర్ రెడ్డి వివరణ ఇచ్చారు. ఫరూక్ నగర్ మండలం దూసకల్ గ్రామంలో సర్వేనెంబర్ 81 లో తనకు వంశపార్యపరంగా నాలుగు ఎకరాల భూమి ఉందని తన తండ్రి పోలీసు పట్వారి ఉన్న కాలం నుండి గౌడ కులస్తులు వారికి ఉన్న ఎనిమిది గంటల భూమిలో ఖననం చేస్తున్నారని అయితే తన భూమిలో నుండే కొంత భాగం నుండి వాళ్ళు తోవలో నడుస్తున్నారని, దీనిపై ఎప్పుడు తాను అభ్యంతరం చెప్పలేదని పేర్కొన్నారు. మానవతా దృక్పథంతో స్మశాన వాటికకు వెళ్లే వారిని ఎప్పుడు ఇబ్బంది పెట్టలేదని మురళీధర్ రెడ్డి చెప్పుకొచ్చారు. అయితే తన నాలుగు ఎకరాల పొలంలో కొంత భాగాన్ని ఆక్రమించి శాశ్వతంగా పెద్ద రోడ్డు వేసుకునే ప్రయత్నాలు మొదలుపెట్టారని చెరువు కట్టకు సంబంధించిన మట్టిని తొలగించి పెద్ద ఎత్తున రోడ్డు చేస్తున్నారని దీనివల్ల తనకు నష్టం జరుగుతుందని తన పొలం హద్దు వరకు స్థలాన్ని చదును చేసుకోవడం జరిగిందని ఏ సమాధిని తాను తవ్వలేదని, ఈత చెట్లను తను ధ్వంసం చేయలేదని మురళీధర్ రెడ్డి వివరణ ఇచ్చారు. వాళ్లే సమాధిని దోషం చేసి తనపై అబాండాన్ని నెట్టుతున్నారని మురళీధర్ రెడ్డి వాపోయారు. రాబోయే స్థానిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని రాజకీయంగా తనను దెబ్బతీయడానికి కొంతమంది గౌడ సంఘం నాయకులు నక్కల సత్యనారాయణ గౌడ్, గడిగ సత్యనారాయణ గౌడ్, అల్వాల రామస్వామి గౌడ్, అల్వాల దశరథ్ గౌడ్, ఆంజయగౌడ్ తదితరులు తనను బెదిరించారని నా పొలంలో నుండి రహదారి కోసం బెదిరింపులకు దిగుతున్నారని మాజీ సర్పంచ్ మురళీధర్ రెడ్డి తెలిపారు. గతంలో మాదిరిగా ఎప్పుడూ వారు నడుచుకునే బాటను ఉపయోగించుకుంటే చాలని అనవసరంగా తన పొలాన్ని ఆక్రమించి రహదారిగా మార్చే కుట్ర చేస్తున్నారని ఇదేమని ప్రశ్నిస్తే తనపై అక్రమంగా అన్యాయంగా మాట్లాడుతున్నారని మురళీధర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ పెద్దలకు అందరికీ విషయం తెలుసని తను సర్పంచ్ గా గ్రామానికి సేవలు అందించానని ఏ వర్గాన్ని, ఏ కులాన్ని తాను ఇబ్బందులకు గురి చేయలేదని కానీ రాజకీయంగా తన సొంత పొలంలో రోడ్డు వేస్తామని ఆక్రమించుకుందామని కుట్రలు చేసే క్రమంలో ఇలాంటి అబద్ధ ప్రచారాలు చేస్తున్నారని తెలిపారు. చట్ట వ్యతిరేకంగా వ్యవహరించి తనపై బెదిరింపులకు దిగుతున్న సదరు గౌడ సంఘం నాయకుల పై చర్యలు తీసుకోవాలని షాద్ నగర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు మురళీధర్ రెడ్డి మీడియాకు తెలిపారు..



దూసకల్ గ్రామ మాజీ సర్పంచ్ చౌలపల్లి మురళీధర్ రెడ్డి

# మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం: మంత్రి దామోదర్ రాజనర్సింహ

**● స్వయం సహాయక సంఘాల మహిళలకు 64.81 కోట్లు చెక్కులు పంపిణి ● మహాలక్ష్మి పథకం ద్వారా 200 కోట్ల మంది మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో రూ 6680 కోట్ల లబ్ది ● రాష్ట్రంలోనే మొదటి మహిళా శక్తి పెట్రోల్ పంపు సంగారెడ్డి జిల్లాలో ఏర్పాటు చేశాం ● రాష్ట్రంలోని మొదటిసారిగా 50 మంది మహిళలకు క్యాబ్ డ్రైవర్ల శిక్షణ కార్యక్రమం ● విద్య, వైద్యం ,సామాజిక భద్రత, మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం ● అందోల్‌లో ఘనంగా మహిళా శక్తి సంబరాలు.**












**సంగారెడ్డి జిల్లా జూలై 23 తెలుగు వెలుగు ప్రతినిధి:** స్వయం సహాయక సంఘం మహిళలను కోటీశ్వరులుగా చేయాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలోని ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. బుధవారం పుల్కల్ మండలం సింగూరు చౌరస్తాలోని ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన అందోల్ నియోజకవర్గం మహిళా శక్తి సంబరాలకు టీజిఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి తో కలిసి మంత్రి దామోదర్ రాజనర్సింహ ముఖ్యఅతిథిగాహాజరయ్యారు. ఈ సందర్భంగా స్వయం సహాయక సంఘాలమహిళలను ఉద్దేశించి మంత్రిమాట్లాడారుమహిళల సంక్షేమం కోసం మహిళలను కోటీశ్వరులుగా చేయాలని లక్ష్యంతో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తున్నట్లు తెలిపారు. చిన్న చిన్న వ్యాపారాలు చేస్తున్న మహిళలకు నూతన వ్యాపార అవకాశాలను కల్పిస్తూ వారిని ఆర్థికంగా అభివృద్ధి చెందేలా చేయడం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహిళా శక్తి కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలోనే మొదటి మహిళా శక్తి పెట్రోల్ పంపులు సంగారెడ్డి జిల్లాలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ పెట్రోల్ పంపు విజయవంతంగా నడుస్తున్నట్లు ప్రతిరోజు ఐదు నుండి ఆరు లక్షల టర్నోవర్ సాధించడంతోపాటు 16 మంది స్వయం సహాయక సంఘాల మహిళలు ఈ పెట్రోల్ పంపు ద్వారా వివిధ రకాలుగా ఉపాధి పొందుతున్నట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రంలో మొదటిసారిగా మహిళా క్యాబ్ డ్రైవర్లుగా 50 మంది మహిళలకు శిక్షణ కార్యక్రమం జిల్లాలో పూర్తి చేసినట్లు తెలిపారు వీరందరికీ త్వరలో రాయితీపై కార్లు ఇప్పించేలా జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, మెప్మా అధికారులు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. వీటితోపాటు వ్యవసాయ రంగంలో పురుగుమందుల పిచికారి కోసం డ్రోన్ వినియోగంపై స్వయం సహాయక సంఘాల మహిళలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు . డ్రోన్ కొనుగోలు కోసం రూ.8 లక్షల వరకు స్వయం సహాయక సంఘాల మహిళలకు రాయతీరుణం అందజేసి రోడ్లు కొనుగోలు చేసేలా చర్యలు తీసుకున్నట్లు మంత్రి తెలిపారు.ఈ సందర్భంగా అందోల్ నియోజకవర్గం పరిధిలోని 9 మండలాలకు చెందిన స్వయం సహాయక సంఘాల మహిళలకు ప్రభుత్వం విడుదల చేసిన రాయితీ రుణాల చెక్కులను మంత్రి అందజేశారు. మహాలక్ష్మి పథకం ద్వారా గడిచిన సంవత్సర కాలంలో 200 కోట్ల మంది మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం చేయడం ద్వారా రూ .6680 కోట్ల రూపాయల లబ్ధి పొందినట్లు మంత్రి తెలిపారు. విద్య, వైద్యం ,సామాజిక భద్రత, మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యంగా ముందుకు సాగుతుందని మంత్రి తెలిపారు . ఈ సందర్భంగా టిజిఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం స్వయం సహాయక సంఘాల మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం చేపట్టిన మహిళా శక్తి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు . ఈ సందర్భంగా బ్యాంక్ లింకేజీ రుణాలు 53.92 కోట్లు (516 సంఘాలకు),వడ్డీ లేని రుణాలు: 10.38 కోట్లు (4538 సంఘాలకు),భీమా పరిహారాలు: 51.30 లక్షలు (మొత్తం 32 సభ్యులకు),మొత్తం ఆస్తుల విలువ: 64.81 కోట్లు చెక్కులు అందజేశారు. అర్హులకు కొత్త రేషన్ కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ ,డిఆర్డిఓ జ్యోతి , ఆర్ డి ఓ పాండు , ప్రజాప్రతినిధులు ,ఆందోల్ నియోజకవర్గం పరిధిలోని 9 మండలాల చెందిన మండల మహిళా సమాఖ్య సభ్యులు, గ్రామ సమైక్య సభ్యులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మికుల సమస్యలు అసెంబ్లీలో చర్చిస్తా

**● షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ● షాద్ నగర్ ఆర్టీసీ డిపోకు 53 కొత్త బస్సులు ఇప్పించా ● షాద్ నగర్ నియోజక వర్గంలో 1కోటి 62 లక్షల 9,200 వేల పైచిలుకు మంది ప్రయాణికులు తిరిగారు ● షాద్ నగర్ డిపోకు 7 కోట్ల 43లక్షల ఆదాయం ● సహకారం అందిస్తా.. సంబరాలు చేయిస్తా.. ● ఆర్టీసీ కార్మికులతో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సంబరాలు.. ● బస్సు లేని గ్రామాలకు బస్సులు నడపాలని అధికారులకు సూచన.. ● ఆరడుగుల పొడవున్న ఓ హౌలే గాడు ఆర్టీసీని బాగు చేయాలంటూ చెప్పడం విచిత్రం**






**షాద్ నగర్:** ఆర్టీసీ ఉద్యోగులకు, కార్మికులకు ఓ సోదరుడిలా అండగా ఉంటా.. వారిచేత ఎన్నెన్నో సంబరాలు చేయిస్తా.. కానీ మా నియోజకవర్గంలో అన్ని గ్రామాలకు బస్సులు నడపండి.. అదే మీరు నాకు ఇచ్చే కానుక.. అంటూ షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రభుత్వ ఆర్టీసీ శాఖ సంబరాలు అధికారులకు సూచించారు. షాద్ నగర్ పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్లో జరిగిన ఆర్టీసీ సంబరాలలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ దీనస్థితిలో ఉన్న ఆర్టీసీ డిపోలను సంబరాలు చేసే స్థాయికి కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిందని ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ల ఆధ్వర్యంలో ఇది సాధ్యపడిందని అన్నారు. తెలంగాణ పోరాటంలో డ్రైవర్లు, కండక్టర్ల పాత్ర మర్చిపోలేనిదని, కానీ గత ప్రభుత్వం వాళ్ల సంక్షేమాన్ని మరిచిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వారికి అండగా నిలిచిందని స్పష్టం చేశారు. నిత్యం ప్రయాణికుల మధ్యన ఉంటూ వారితో కలిసి ప్రయాణించే డ్రైవర్లు, కండక్టర్లు సామాన్య ప్రజలకు అందిస్తున్న సేవలు ఎప్పటికీ గుర్తు ఉంటాయని పేర్కొన్నారు. గతంలో వారి సమస్యలు వింటే బాధగా ఉండేదని, ఆత్మహత్యలు తప్ప వేరే మార్గం లేని స్థాయికి గత ప్రభుత్వం వారిని దిగజార్చిందని అన్నారు. కాంగ్రెస్ హయాంలో అలాంటి పరిస్థితి ఉండదని కార్మికుల సమస్యలు, టి ఎ లు డీఎల వంటివి అసెంబ్లీలో చర్చించి సాధించేందుకు కృషి చేస్తానని మాట ఇచ్చారు. ఆర్టీసీ కార్మికుల కళ్ళల్లో సంతోషం.. ఇళ్లల్లో భోగభాగ్యాలే తన లక్ష్యమని అన్నారు. మాయమాటలు చెప్పే పార్టీల ఎత్తుగడలకు లొంగవద్దని గత ప్రభుత్వం ఆర్టీసీకి ఏం చేసింది, ప్రస్తుత ప్రభుత్వం ఏం చేస్తుంది అన్నది ఒక్కసారి ఆలోచించాలని సూచించారు. ఆర్టీసీ కార్మికుల డిమాండ్లు ఏమున్నా తనతో చెప్పాలని కోరారు. అయితే ఆర్టీసీ కి నిరంతరం తను అండగా ఉంటానని, అందుకు ప్రతిఫలంగా ఆర్టీసీ అధికారులు తాను కోరిన ఐదు నుంచి పది గ్రామాలకు బస్సు సదుపాయం కల్పించాలని కోరారు. మంత్రి పున్నం ప్రభాకర్ ఆర్టీసీని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నారని, భవిష్యత్తులో ఆర్టీసీ సంస్థ ఎవరు ఊహించని స్థాయికి వెళుతుందని అన్నారు. ఆర్టీసీ మన కూడా కోసం డిపోలో 53 బస్సులు కొత్తవి తీసుకువచ్చానని, నియోజకవర్గంలోని 300 గ్రామాలకు ఆర్టీసీ బస్సులు నడవాలని కోరారు. రాష్ట్రంలోని 97 డిపోలలో 341 బస్టాండ్ల ద్వారా 6700 కోట్ల ఆదాయాన్ని ఆర్టీసీ యేటా పొందుతుందని వివరించారు. షాద్ నగర్ ఆర్టీసీ డిపోకు 53 కొత్త బస్సులు ఇప్పించానని ఎమ్మెల్యే వివరించారు. షాద్ నగర్ నియోజక వర్గంలో 1కోటి 62 లక్షల 9,200 వేల పైచిలుకు మంది ప్రయాణికులు తిరిగారనీ, షాద్ నగర్ డిపోకు 7 కోట్ల 43లక్షల ఆదాయం లభించిందని పేర్కొన్నారు.

**అప్పుడు దిగజార్చి ఇప్పుడు మాటలా....**

తెలంగాణ వస్తే తమ జాతకం మారుతుందని నమ్మి ఆర్టీసీ కార్మికులు రోడ్డు మీదకు వచ్చి ఉద్యమంలో పాలుపంచుకుంటే తెలంగాణ వచ్చిన తర్వాత గత ప్రభుత్వం ఆర్టీసీని పూర్తిగా దిగజార్చిందని, కార్మికులను కంటతడి పెట్టిందని ఆరోపించారు. ఆర్టీసీ కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుంటే ఆరడుగుల పొడవున్న ఓ హౌలే గాడు ఆర్టీసీని బాగు చేయాలంటూ చెప్పడం విచిత్రంగా ఉందన్నారు. ప్రభుత్వం అన్ని రంగాలపైన ప్రత్యేక దృష్టి పెట్టిందని, ముఖ్యంగా మహిళా సాధికారికతకు ప్రాధాన్యతను ఇస్తూ ముందుకు సాగుతుందని అన్నారు. ఇందులో భాగంగానే ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం రూపుదాల్చిదని గుర్తు చేశారు. పథకాలు అన్నింటిలో మహిళలపై ప్రాధాన్య ఇవ్వడానికి కారణం వారి పొదుపు గుణమని అన్నారు. మగవారి చేతిలో డబ్బులు ఉంటే విలాసాలకు ఖర్చు చేస్తారని, అదే ఆడవాళ్ళు అయితే ఇంటికే వాటిని వినియోగిస్తారని పేర్కొన్నారు. భవిష్యత్తులో అన్ని వర్గాలను దృష్టిలో పెట్టుకొని ఎన్నో కార్యక్రమాలను ప్రభుత్వం రూపొందిస్తుందని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో దిగజారిపోయిన జీవితాలకు కొత్త వెలుగు వెలుగులు పంచడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా సంబరాలలో ఉచిత బస్సు సౌకర్యంపై నిర్వహించిన అనేక పోటీలలో విజేతలైన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. అదేవిధంగా పలువురు మహిళలకు ఆర్టీసీ తరఫున శాలువాలతో సన్మానించి జ్ఞాపికాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ ఉష, మహిళా సంఘం అధ్యక్షురాలు అరుంధతి, అర్జున్, మాజీ జెడ్పిటిసి వెంకటరామిరెడ్డి, పట్టణ అధ్యక్షులు కే చెన్నయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజ్ గౌడ్, పట్టణ నాయకులు చెంది తిరుపతిరెడ్డి, ముబారక్ అలీ ఖాన్, పురుషోత్తం రెడ్డి, అందే మోహన్, అనిల్ కుమార్, తదులు పాల్గొన్నారు.

# పెద్ద శంకరంపేట రైతు వేదికలో రేషన్ కార్డులపంపిణీ నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి,

**నారాయణఖేడ్ జూలై 23 తెలుగు వెలుగు ప్రతినిధి::** రాష్ట్రంలోని ప్రతి ఒక్క నిరుపేద కుటుంబానికి తెల్ల రేషన్ కార్డు అందించాలన్న ఉద్దేశంతో ప్రజా ప్రభుత్వం నూతనంగా రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని, రేషన్ కార్డు పేద కుటుంబాలకు ఎంతో కీలకమని నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.బుధవారం పెద్ద శంకరంపేట రైతు వేదికలో రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, మెదక్ ఆర్డీవో రమాదేవి, ఇతరఅధికారులతో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో ప్రజలకు ఒక్క రేషన్ కార్డు కూడా ఇచ్చిన పాపాన పోలేదని ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి నెరవేరుస్తూ అత్యంత నిరుపేదలకు రేషన్ కార్డులు మంజూరు ప్రక్రియ చేపట్టిందని ప్రభుత్వం చేసిన ఘనతగా పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరంగాకొనసాగుతుందని మెదక్ జిల్లాలో 9,960 కొత్త రేషన్ కార్డులు మంజూరి చేస్తున్నామని, సుమారుగా 34 వేల కుటుంబాలు రేషన్ కార్డులో పేర్లు నమోదు చేయడం జరిగిందని, 45 వేల కుటుంబాలకు మెదక్ జిల్లా వ్యాప్తంగా రేషన్ కార్డుల ద్వారాలబ్ధిచేకూరుస్తున్నామన్నారు. గతంలో మీ సేవ ద్వారా దరఖాస్తు చేసుకుని రేషన్ కార్డు రాక ఇబ్బందులు పడ్డ వారిని కూడా గుర్తించి వారందరికీ అర్హత మేరకు రేషన్ కార్డులు మంజూరు చేస్తున్నామన్నారు. రేషన్ కార్డు ప్రక్రియ అనేది నిరంతరంగాకొనసాగుతుందని ఇంకా ఎవరైనా మిగిలిపోయిన వారు ఉంటే వారికి కూడా అందిస్తామన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ పెద్ద శంకరంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి రోగులకు అందుతున్న



వైద్య సేవలు గురించి ఆరా తీశారు. సిబ్బంది హాజరు పట్టిక, మందుల స్టాక్ రిజిస్టర్, ఓపి రిజిస్టర్ పరిశీలించి వైద్యశాల సమర్థ నిర్వహణకు తగు సూచనలు చేశారు. వ్యాధుల కాలాన్ని దృష్టిలో పెట్టుకుని అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# మీ స్వలాభం కోసం ఇంతకు దిగజారుతారా..

**● ప్రెస్ అకాడమీ తీరుపై మండిపడ్డ జర్నలిస్టులు**

**● టీయూడబ్ల్యూజే పై ఆగ్రహం వ్యక్తం చేసిన వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ● ప్రెస్ అకాడమీ నిర్వహించే శిక్షణ తరగతులకు యూనియన్ మీ పేరు ఎందుకు.. ● తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి సైదులు ● తెలంగాణ మీడియా అకాడమీ కార్యాలయంలో జర్నలిస్టుల ఆందోళన**



తెలంగాణ రాష్ట్ర ప్రెస్ అకాడమీ ఆధ్వర్యంలో విలేకరులకు పునఃశ్చరణ తరగతులను నిర్వహించాల్సి ఉండగా ఓ యూనియన్ స్వలాభం కోసం వారి సహకారంతో మిగతా జర్నలిస్టు సంఘాలను తప్పుదోవ పట్టిస్తు ఇంతకు దిగజారుతారా అని తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి చర్యలను వ్యతిరేకిస్తూ రంగారెడ్డి జిల్లా విలేకరులు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. బుధవారం ప్రెస్ అకాడమీ కార్యాలయంలో వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి సైదులు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున జర్నలిస్టులు అక్కడికి చేరుకొని నిరసన వ్యక్తం చేశారు. ప్రెస్ అకాడమీ ఆధ్వర్యంలో విలేకరుల పునఃశ్చరణ తరగతులను టియుడబ్ల్యూజే యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు బ్యానర్ ఏర్పాటు చేయడం పట్ల మిగతా సంఘం నాయకులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ప్రెస్ అకాడమీ చైర్మన్ డౌన్ డౌన్, ఏకపక్ష నిర్ణయాలు నశించాలి అంటూ జర్నలిస్టులు తమ నినాదాలతో ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సంఘటనపై తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి సైదులు మాట్లాడుతూ.. ప్రెస్ అకాడమీ చైర్మన్ నిర్ణయాన్ని ఫెడరేషన్ తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. తెలంగాణ ప్రెస్ అకాడమీ ఆధ్వర్యంలో జరుగుతున్న విలేకరుల పునఃశ్చరణ తరగతులను పియుడబ్ల్యూజే ఆధ్వర్యంలో వారి సహకారంతో జరుగుతున్నట్లు ఫ్లెక్సీ ఏర్పాటు చేయడం తగదన్నారు. ప్రభుత్వ నిధులతో ఏర్పాటు చేస్తున్న ఇలాంటి కార్యక్రమాలను ఒక యూనియన్ కు ఆపాదిస్తూ ప్రచారం చేసుకోవడం తగదన్నారు. అదేవిధంగా కొంతమంది జర్నలిస్టులను మాత్రమే పిలుచుకొని వారికి అనుకూలంగా ఉన్నవారితో శిక్షణ తరగతులు ఏర్పాటు చేయడం ఏమిటని ఫెడరేషన్ నాయకులు సైదులు ప్రశ్నించారు. రంగారెడ్డి జిల్లాలో 1100 మందికి అక్రిడేషన్ కార్డులు ఉండగా కొంతమందిని పిలుచుకొని తరగతిలో ఏర్పాటు చేసుకోవడం అర్థం ఏమిటని ప్రశ్నించారు. ఏకపక్షంగా వ్యవహరిస్తూ ఇలాంటి నిర్ణయాలతో మిగతా జర్నలిస్టుల మనోభావాలను ప్రెస్ అకాడమీ దెబ్బతీయడం సమంజసం కాదని ఆందోళన వ్యక్తం చేశారు. రెండు రోజులపాటు జరిగే శిక్షణ తరగతులకు సుమారు 70 మందిని ఎంచుకోవడంలో ఆంతర్యం ఏమిటని మిగతావారు అక్రిడేషన్ జర్నలిస్టులు లేరా వారు శిక్షణ తరగతులకు పనికిరారా అని సైదులు ఘాటుగా ప్రశ్నించారు. ఈ సందర్భంగా జరిగిన ఆందోళనలో పెస అకాడమీ చైర్మన్ కు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. చైర్మన్ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఆందోళన కొనసాగింది. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి సైదులతో పాటు రంగారెడ్డి జిల్లా సూర్య దినపత్రిక జిల్లా బ్యూరో గణేష్ జిల్లా కమిటీ నాయకులు దేవేందర్ నరసింహారెడ్డి, షాద్ నగర్ నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు రాఘవేందర్ గౌడ్ నరేష్, రాజేంద్రనగర్ మహేశ్వరం ఆమనగల్ ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని జర్నలిస్టులు ఈ ఆందోళనలో అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

---

# శబాష్ రాజేంద్ర.... ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**● రైల్వే వంతెన కోసం 200 కోట్లు తెచ్చా.. ● బహుమానంగా చటాన్ పల్లి రామ్ నగర్ వార్డులు గెలిపించాలి... ఎమ్మెల్యే శంకర్ ● లైన్స్ క్లబ్ ఆఫ్ షాద్ నగర్ సేవా సంకల్ప్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు ● అన్న జన్మదినం, తమ్ముళ్ల ఔదార్యం.. ● రాజేందర్ రెడ్డి జన్మదినం సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు**









షాద్ నగర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ నాయకుడు మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు మాజీ కౌన్సిలర్ చెగూరి రాజేందర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని బుచ్చిగూడ రోడ్డు లోని రెడ్డి భవన్లో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం ప్రభుత్వ హాస్పిటల్లో రోగులకు పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు. హాస్పిటల్ ఆవరణలో రోగుల బంధువుల కోసం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ మాట్లాడుతూ... రాజేందర్ రెడ్డి ఔదార్యం మంచితనం తనకు తెలుసునని, యువత మంచితనంలో, సేవాగుణంలో రాజేందర్ రెడ్డిని ఆదర్శంగా తీసుకుని వెన్నంటే ఉండాలని సూచించారు. రాజేందర్ రెడ్డి రాజకీయంలో మరింత చురుకుగా ఉండి చటాన్ పల్లి, రాంనగర్ కాలనీలోని వార్డులలో రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపిక తానే నిర్ణయించుకొని, గెలుపు బాధ్యత తీసుకొని గెలిపించి బహుమానంగా ఇవ్వాలన్నారు... ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు. కొంకళ్ల చెన్నయ్య,. గ్రంథాలయ కమిటీ అధ్యక్షుడు కొప్పుల మదన్ మోహన్ రెడ్డి, చెంది తిరుపతి రెడ్డి,కొప్పునూరి ప్రవణ్,, రవికుమార్,గడ్డమీద రమేష్,అమ్మపల్లి శేఖర్ గౌడ్, ఖాలేద్ ఖాన్, చల్లా సందీప్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి,వాసు, ఇంద్రసేనారెడ్డి విజయ్ రెడ్డి, నరసింహారెడ్డి, అమరేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి , హనుమంతు, కుమార్, యాదగిరి గౌడ్, ఖాసీం ఖాన్ మరియు చటాన్ పల్లి రాంనగర్ కాలనీ యువత భారీగా పాల్గొన్నారు.

**లయన్స్ క్లబ్ ఆఫ్ షాద్ నగర్ సేవా సంకల్ప్ ఆధ్వర్యంలో..**

లయన్స్ క్లబ్ అఫ్ షాద్ నగర్ సేవా సంకల్ప్ క్లబ్ ప్రెసిడెంట్ లయన్ రవి కుమార్ ఆధ్వర్యంలో లయన్ మదన్ మోహన్ రెడ్డి గారి సహకారం తో షాద్ నగర్ పట్టణం లోని స్థానిక పర్వాన్ కాలనీ యందు కాంగ్రెస్ నాయకుడు మాజీ కౌన్సిలర్ శ్రీ చేగురి రాజేందర్ రెడ్డి గారి జన్మదిన సందర్బంగా షాద్ నగర్ శాసనసభ్యులు శ్రీ వీర్లపల్లి శంకర్ గారు ముఖ్య అతిథి గా మెగా రక్త దాన శిబిరం ఏర్పాటు చేసి 34 మంది సభ్యులచే రక్త దానం చేయించారు, కంటి పరీక్ష శిబిరం ఏర్పాటు చేసి సుమారు 250 మందికి కంటి శుక్లాలలను పరీక్షించినారు, ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించి 300 మందికి పైగా ఆరోగ్య సమస్యలను గుర్తించి డాక్టర్ చే తగు ఆరోగ్య సూచనలు చేసినారు. అనంతరం కాలనీ యందు మొక్కలు నాటడం జరిగినది. తర్వాత అన్నధాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. అదేవిదంగా కిషన్ నగర్ శివారు నందు గల వేదపాఠశాల యందు కూడా అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమం లో లయన్ ప్రెసిడెంట్ రవికుమార్, గ్రంధాలయం చైర్మన్ లయన్స్ మదన్ మోహన్ రెడ్డి గారు, జోన్ చైర్మన్ రాజు, క్లబ్ సభ్యులు లయన్ శివానాగయ్య గారు, లయన్ రామకృష్ణ రెడ్డి, లయన్ లక్ష్మిపతి రెడ్డి, లయన్ అశోక్, లయన్ నర్సింహా రెడ్డి, లయన్ వెంకట్ నాయక్, ఎర్ర శ్రీనివాస్, చందు, స్థానిక కాంగ్రెస్ నాయకులు, యువజన సభ్యులు పాల్గొని వివిధ కార్యక్రమంలను విజయవంతం చేశారనీ లేని విజయేందర్ రెడ్డి తెలిపారు.

---

## మెకానిక్ జీవితం అంటే రోజువారీ సమస్యలను పరిష్కరించడం, మరమ్మతులు చేయడం మరియు వాహనాలను సజావుగా నడిపేలా చేయడం

**● ఇది చాలా సవాళ్లతో కూడుకున్న పని అయినా, వారికి వారి పని పట్ల గర్వం మరియు సంతృప్తి .**



**సంగారెడ్డి జిల్లా సదాశివపేట జూలై 23 తెలుగు వెలుగు ప్రతినిధి:** మెకానిక్ జీవితంలో ఒక రోజు ఎలా ఉంటుందో ఇక్కడ కొన్ని విషయాలు ఉన్నాయి**వివిధ రకాల పనులు:** మెకానిక్ లు , మోటార్ సైకిళ్ళు మరియు ఇతర రకాల వాహనాలను రిపేర్ చేస్తారు. వారికి ఇంజిన్, బ్రేకులు, ట్రాన్స్మిషన్ మరియు ఎలక్ట్రికల్ సిస్టమ్స్ వంటి వివిధ భాగాల గురించి తెలుసుకోవాలి. **సమస్యలను పరిష్కరించడం:** మెకానిక్ లు సమస్యలను గుర్తించడానికి మరియు పరిష్కరించడానికి విశ్లేషణాత్మక నైపుణ్యాలను ఉపయోగించాలి. వారికి డయాగ్నోస్టిక్ పరికరాలను ఉపయోగించడం మరియు వివిధ రకాల మరమ్మతులు చేయడం తెలుసుకోవాలి. **శారీరక శ్రమ:** మెకానిక్ పనిలో కొంత భాగం శారీరక శ్రమతో కూడుకుని ఉంటుంది. వారు వాహనాలను ఎత్తడం, భారీ భాగాలను తరలించడం మరియు ఇరుకైన ప్రదేశాలలో పని చేయడం చేయాల్సి ఉంటుంది. **సమయ నిర్వహణ:** మెకానిక్ లు సమయానికి మరమ్మతులు పూర్తి చేయడానికి వారి సమయాన్ని సమర్థవంతంగా నిర్వహించాలి. గడువు తేదీలను చేరుకోవడానికి మరియు కస్టమర్లకు సేవలను అందించడానికి సమయం ముఖ్యం. **నిరంతర అభ్యాసం:** ఆటోమొబైల్ పరిశ్రమ నిరంతరం అభివృద్ధి చెందుతూనే ఉంది, కాబట్టి మెకానిక్ లు తాజా సాంకేతిక పరిజ్ఞానం మరియు మరమ్మత్తు పద్ధతుల గురించి తెలుసుకోవాలి. **సంతృప్తి:** కారు లేదా ఇతర వాహనం సరిగా పనిచేసినప్పుడు మెకానిక్ లకు చాలా సంతృప్తి కలుగుతుంది. సమస్యలను పరిష్కరించడం మరియు కస్టమర్లను సంతోషపెట్టడం ద్వారా వారు వారి పనిలో ఆనందం పొందుతారు. మెకానిక్ జీవితం అనేది సవాళ్లతో కూడినది, కానీ ఇది చాలా సంతృప్తికరమైన వృత్తి కూడా.

---

# మెనూ పక్కాగా అమలు కావాల్సిందే: కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి



**- ప్రభుత్వ పాఠశాలలు, పీ.హెచ్ సీ, ఎరువుల గోడౌన్ తనిఖీ**



**తెలుగు వెలుగు ప్రతినిధి..(ఏర్గట్ల మండలం)**అన్ని ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాలు, రెసిడెన్షియల్ స్కూళ్లలో కామన్ డైట్ మెనూ పక్కాగా అమలు చేయాలని కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన విధంగా డైట్ ప్లాన్ ను అనుసరిస్తూ విద్యార్థులకు నాణ్యతతో కూడిన పౌష్టికాహారం అందించాలని సూచించారు. మోర్తాడ్ మండలం తిమ్మాపూర్ లో ఒకే ప్రాంగణంలో కొనసాగుతున్న ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రైమరీ స్కూళ్లను కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీలు చేశారు. మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించారు. డైట్ మెనూ ప్రకారం ఆహార పదార్థాలు లేకపోవడాన్ని గమనించిన కలెక్టర్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులను ఈ విషయమై ప్రశ్నించారు. ప్రతీ రోజు డైట్ ప్లాన్ ప్రకారం పిల్లలకు భోజనం అందించేలా చూడాలని, పూర్తి స్థాయిలో మెనూ అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని హెచ్.ఎంలు సమ్మిరెడ్డి, నిజాముద్దీన్ లను ఆదేశించారు. అసంపూర్తిగా ఉన్న అదనపు తరగతి గదులను పరిశీలించి, పెండింగ్ లో ఉన్న తుది దశ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయించాలని ఇంజనీరింగ్ విభాగం అధికారులకు సూచించారు. పాఠశాలల్లో అన్ని మౌలిక వసతులు అందుబాటులో ఉండాలని, నాణ్యమైన విద్యా బోధన జరగాలన్నారు. అనంతరం కలెక్టర్ ఏర్గట్ల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. మెడికల్ ఆఫీసర్, ఇతర సిబ్బంది హాజరును పరిశీలించారు. పీ.హెచ్.సీ నిర్వహణ, ప్రజలకు అందిస్తున్న వైద్య సేవల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు సగటున ఎంతమంది రోగులు సందర్శిస్తారు, సరిపడా ఔషధాలు అందుబాటులో ఉన్నాయా అని ఆరా తీశారు. ఇమ్యూనైజేషన్, రక్త పరీక్షలు, టీ.బీ ముక్త్ భారత్ తదితర కార్యక్రమాల అమలు తీరు, పీ హెచ్ సీ పరిధిలో వైద్య శిబిరాల నిర్వహణ వివరాలు పరిశీలించారు. క్షయ వ్యాధి నిర్ధారణ అయిన వారికి స్వచ్ఛంద సంస్థలు, దాతల తోడ్పాటుతో పోషణ్ కిట్లు అందించేలా చొరవ చూపాలని అన్నారు. స్థానికంగా అందుబాటులో ఉంటూ, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని హితవు పలికారు. గర్భిణీ మహిళలకు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తూ, అవసరమైన వారికి తగు చికిత్సలు చేయాలని సూచించారు. వర్షాకాలం అయినందున సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.కాగా, ఏర్గట్ల సొసైటీ ఎరువుల గిడ్డంగిని సందర్శించిన కలెక్టర్, ఎరువుల స్టాక్ ను పరిశీలించారు. ఇప్పటివరకు ఈ వానాకాలం సీజన్ పంటలకు సంబంధించి రైతులకు పంపిణీ చేసిన ఎరువుల నిల్వల రికార్డులను తనిఖీ చేశారు. జిల్లాలో రైతుల అవసరాలకు సరిపడా యూరియా, ఇతర ఎరువులు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉన్నాయని, సజావుగా ఎరువులు పంపిణీ అయ్యేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట ఏర్గట్ల మండల ప్రత్యేక అధికారి శివరామకృష్ణ, స్థానిక అధికారులు ఉన్నారు.

# తెలంగాణలో బీసీ బిల్లు ఆమోదం కోసం కాంగ్రెస్ సర్కారు మడమ తిప్పని పోరాటం చేస్తుంది...

**• టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం...**

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కేటీఆర్, హరీష్ రావు మాటలు వింటుంటే రంగులు మార్చే ఊసరవెల్లిలు కూడా సిగ్గు పడతాయనీ టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం పేర్కొన్నారు.రేవంత్ రెడ్డి యూత్ ఐకాన్ ఆయనని చూసి యువత రాజకీయాల్లోకి రావాలని ఆసక్తి చూపిస్తున్నారనీ అన్నారు. గాంధీభవన్ లో బుధవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో టీపీసీసీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీకి బిసిలపై నిబద్ధత లేదని బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు ఉంటున్నారని, బీఆర్ఎస్, బీజేపీ ఒకే తానూ ముక్కలని బిఆర్ఎస్ సపోర్ట్ తో గెలిచిన బీజేపీ ఎంపీలకు సిగ్గు ఉంటే బిసి బిల్లుకు సపోర్ట్ చేయండనీ అన్నారు. మోడీ తెలంగాణపై విషం చిమ్ముతున్నారని, ఇప్పటికైన బీజేపీ




నేతలు జిత్తులు మానండి, రాష్ట్ర అభివృద్ధిలో బాగస్వాముల్యు కావాలని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలుచేసే నిర్ణయం తీసుకోవడం కాంగ్రెస్ పార్టీ గొప్పతనాన్ని చూపుతోందని, బీఆర్ఎస్ పార్టీ అడ్రస్ లేకుండా పోవడంతో పాటు కార్యకర్తలకు కూడా గమ్యం లేకుండా పోయిందని, పార్టీలో అధికారం కోసం లోపాయికారిగా పోరు కొనసాగుతోందని,ప్రజల సమస్యలపైన వారికి దృష్టి లేకుండా పోయిందని ధ్వజమెత్తారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రైతుల సంక్షేమానికి చేసిన పనులు ఏమిటో చెప్పాలని, బీసీలపై ప్రేమ ఉంటే బీసీ నేతను పార్టీ అధ్యక్షుడిగా నియమించాలని,ఇప్పటి పరిస్థితిని గమనిస్తున్న ప్రజలు రాబోయే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్తారని కాంగ్రెస్ పార్టీ ఎన్నో కష్టాలను ఎదుర్కొని అధికారంలోకి వచ్చిందని, పార్టీలో వ్యక్తిగత కోపాలు, ఫిరాయింపులకు చోటు లేకూడదని ఇతర పార్టీలు మనలో ఐక్యతను దెబ్బతీ యాలనే ప్రయత్నిస్తున్నాయని, కార్యకర్తలు అపోహలకు లోనుకాకుండా పార్టీ పట్ల నిబద్ధతతో ముందుకు సాగాలని తెలిపారు. కేటీఆర్ కల్లు తాగిన కోతిలాగా మాట్లాడుతున్నారని కేటిఆర్ కు చెప్పుదెబ్బలు తప్పవని అన్నారు. సొంత చెల్లె కవితే కేటిఆర్ మాట వినట్లేదు ముఖ్యమంత్రి పై కేటిఆర్ భాషను సరిదిద్దుకోవాలి కవిత చేసిన లిక్కర్ దందా దేశంలో ఎవరు చేయలేదని అన్నారు. కేటిఆర్ ,హరీష్ రావు మాటలు చూస్తుంటే రంగులు మార్చే ఊసరవెల్లిలు కూడా సిగ్గు పడతాయనీ సత్యం శ్రీరంగం అన్నారు.

# పరిసరాల పరిశుభ్రత కోసం పాటుపడుతున్న కార్మికుల సేవలు అభినందనీయం...

**• కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్**

**• పారిశుధ్య కార్మికులకు సేఫ్టీ కిట్లు అందజేత...**



**తెలుగు వెలుగు ప్రతినిధి శేర్లింగంపల్లి:** పారిశుధ్య కార్మికుల కొరకు ప్రభుత్వం అందించిన శానిటేషన్ సేఫ్టీ కిట్లను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ చేతులమీదుగా బుధవారం పారిశుధ్య కార్మికులకు అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులకు కావాల్సిన సేఫ్టీ కిట్స్ ను పంపిణీ చేసినట్లు తెలిపారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ ప్రజలు ఆరోగ్యకరమైన వాతావరణంలో జీవించే విధంగా విధులు నిర్వహిస్తున్న పారిశుధ్య కార్మికులను అభినందించారు. పరిసరాల పరిశుభ్రతతో పాటు కార్మికులు వారి ఆరోగ్యం పట్ల కూడా శ్రద్ధ తీసుకుని ప్రభుత్వం అందించిన సేఫ్టీ కిట్లను ప్రతి పారిశుధ్య కార్మికుడు ధరించి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజలు కూడా చెత్త, వ్యర్థాలు రోడ్లపై వేయకుండా పారిశుధ్య నిర్వహణకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, శివరాజ్ గౌడ్, ఎస్.ఎఫ్.ఏ వెంకట్ రెడ్డి, పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# అల్లపూర్‌లో తొట్టేల ఊరేగింపులో పాల్గొన్న టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** తెలంగాణ సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా నిలిచే బోనాల పండగను రేవంత్ రెడ్డి సర్కార్ గతంలో కంటే అద్భుతంగా నిర్వహించిందని ఆషాడమాస బోనాలకు ప్రత్యేక గుర్తింపు ఉందని టిపిసిసి ఉపాధ్యక్షులు కాంగ్రెస్ ఇంచార్జి బండి రమేష్ పేర్కొన్నారు. అల్లాపూర్ డివిజన్ శ్రీ వివేకా నందనగర్ లో పోతుగంటి సుధాకర్ అమ్మవారి సేన దీపక్ కుమార్, రాజేష్, సాయి తేజ, మల్లికార్జున రెడ్డి, సూర్య, శ్రీధర్, వెంకట సాయి, పుష్కల్, శరత్, యశ్వంత్ రెడ్డి టీం నిర్వహించిన తొట్టేల మహోత్సవంలో పార్టీ సీనియర్ నాయకుడు మస్తాన్ రెడ్డితో కలిసి బండి రమేష్ పాల్గొన్నారు. శ్రీ నల్లపోచమ్మ తల్లికి పూజలు చేసి తొట్టేల



ఊరేగింపులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, శివ చౌదరి, రమణ, జమీల్ భాయ్, సాజిద్, కాంగ్రెస్ డివిజన్ సీనియర్ నాయకుడు రవీందర్ ముదిరాజ్, ఆది నారాయణ, సతీష్ రెడ్డి, బొంత రవి, సత్య నారాయణ, పవన్ కుమార్, రమేష్ ఆచారీ, అనిల్ తో పాటు కాంగ్రెస్ కార్యకర్తలు, కాలనీ వాసులు ఈ వేడుకలో పాల్గొన్నారు.

# కెపిహెచ్బి కాలనీ డివిజన్లో భవన నిర్మాణాలకు అనుమతి ఇవ్వాలని జోనల్ కమిషనర్‌ను కలిసిన ఎమ్మెల్యే, కార్పొరేటర్...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** బుధవారం కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కేపిహెచ్బి డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు లు బుధవారం జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ ను కలిసి కెపిహెచ్బి డివిజన్ వసంత్ నగర్, ఎన్ ఆర్ ఎస్ ఐ కాలనీ, భగత్ సింగ్ నగర్, ఫేస్ 1 ,2 సర్దార్ పటేల్ నగర్ , సిబిసిఐడి కాలనీ, మొదలగు ప్రాంతాల్లో భవన నిర్మాణాలు అనుమతులు కొరకు చర్యలు తీసుకోవాలని అభ్యర్థించారు. ఇక్కడి ప్రాంతాల్లో భవన నిర్మాణాలు నిర్మించుకునేందుకు ఎల్ఆర్ఎస్ , ఇతర అన్ని అనుమతులు ఉన్నా ప్రభుత్వం నిర్మాణాలకు అనుమతి ఇవ్వకపోవడం ప్రజల్ని ఇబ్బంది పెట్టడమే అని పేర్కొన్నారు. దీనిపై ఇదివరకు కలెక్టర్ నీ కలిసి వినతి పత్రం అందించామని త్వరలోనే ఈ సమస్యను పరిష్కరించి అనుమతులకు మార్గం సుగమం అయ్యేటట్లు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మందాడి శ్రీనివాస్ రావు, డివిజన్ అధ్యక్షులు కృష్ణారెడ్డి, కాలనీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.






# దివ్యాంగురాలికి వీల్ చైర్ అందజేసిన బండి రమేష్

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** టిపిసిసి ఉపాధ్యక్షులు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ బుధవారం తన చేతుల మీదుగా దివ్యాంగురాలికి వీల్ చైర్ అందజేశారు.కూకట్ పల్లి నియోజకవర్గం అల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వివేకానంద నగర్ మస్తాన్ రెడ్డి మరోసారి మానవత్వం చాటుకున్నారు. కాలనీకి చెందిన దివ్యాంగురాలికి అండగా నిలిచారు. టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ ఇంచార్జ్ చేతుల మీదుగా రోడ్డు నెంబర్ 10లో నివాసం ఉండే పి సన్యాసి రావు కూతురు కృష్ణవేణికి వీల్ చైర్ అందించారు. తన అభిమాన నాయకుడు బండి రమేష్ జన్మదినం సందర్భంగా ఆయన చేతుల మీదుగానే వీల్ చైర్ అందించినందుకు సంతోషంగా ఉందని మస్తాన్ రెడ్డి చెప్పారు. దివ్యాంగురాలికి వీల్ చైర్ సాయం చేసిన మస్తాన్ రెడ్డిని ఈ సందర్భంగా బండి రమేష్ అభినందించారు. సేవా కార్యక్రమాలతోనే ప్రజల్లో గుర్తింపు వస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, శివ చౌదరి, రమణ, జమీల్ భాయ్, సాజిద్, కాంగ్రెస్ డివిజన్ సీనియర్ నాయకుడు రవీందర్ ముదిరాజ్, ఆది నారాయణ, సతీష్ రెడ్డి, బొంత రవి, సత్య నారాయణ, పవన్ కుమార్, రమేష్ ఆచారీ, అనిల్ తో పాటు కాంగ్రెస్ కార్యకర్తలు, కాలనీ వాసులు ఈ వేడుకలో పాల్గొన్నారు.

# బాలానగర్లోని దిల్ కుష్ నగర్‌లో ప్రభుత్వ పాఠశాలను ప్రారంభించిన ఎమ్మెల్యే కృష్ణారావు...


**• శ్రద్ధగా చదివి తల్లిదండ్రులకు పేరు తేవాలని ఎమ్మెల్యే సూచన...**



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డితో కలిసి బాలనగర్ డివిజన్ దిల్ ఖుష్ నగర్ లో బుధవారం ప్రభుత్వ పాఠశాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కృష్ణారావు మాట్లాడుతూ కాలనీ వారి కోరిక మేరకు ఇక్కడున్న చిన్నపిల్లల కోసం ఈ ప్రాంతంలో స్కూలు ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. విద్యార్థులు కష్టపడి చదువుకుని తల్లిదండ్రులు ఆశయాలు నెరవేర్చాలని సూచించారు. తల్లితండ్రులు కూడా విద్యార్థులకు వారికున్న ఆసక్తిని గమనించి ఆయా పాఠ్యాంశాలలో నైపుణ్యం పెంచే విధంగా ప్రోత్సహించాలని చదువు, క్రీడలు ,సాంస్కృతిక అన్ని రంగాల్లో కూడా విద్యార్థులు ముందుండేలా ఉపాధ్యాయులు తల్లిదండ్రులు సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ హరీష్ చంద్ర, ప్రధానోపాధ్యాయులు అరుణ జ్యోతి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆకస్మిక తనిఖీ

**మహబూబాబాద్ జులై 23:** జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, మహబూబాబాద్ జిల్లాలోని గూడూరులోనీ కేజీబీవీ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు,ఈ సందర్భంగా ఆయన విద్యార్థుల యొక్క అభ్యసన సామర్థ్యాలను స్వయంగా పరిశీలించారు, ప్రతీ సబ్జెక్టుపై పట్టు సాధించే విధంగా ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు బోధనలు కొనసాగించాలని ఆయన కోరారు,పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ నిత్యం సానిటేషన్ నిర్వహిం చాలని సూచించారు, డైట్ మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారాన్ని అందించాలని సూచించారు, షెడ్యూల్ ప్రకారం విద్యార్థిని, విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి ప్రతి విద్యార్థి యొక్క హెల్త్ ప్రొఫైల్ విధిగా మెయి ంటైన్ చేయాలని ఆదేశించారు,జిల్లాలోనీ ప్రత్యేక అధికారులు అందరూ వారికి కేటాయించిన అన్ని వసతి గృహాలను విధిగా తనిఖీ చేసి నివేదికల సమర్పించాలని ఆయన ఆదేశించారు,



# కూకట్పల్లిలో అర్హులైన వారికి రేషన్ కార్డులు అందేలా చర్యలు తీసుకోండి: ఎమ్మెల్యే కృష్ణారావు



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలో అర్హులైన పేదవారికి రేషన్ కార్డులు అందేలా చూడాలని కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పేర్కొన్నారు. బాలానగర్ ఏఎస్ఓ కళ్యాణ్ బుధవారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుని కలిసి కొత్త కార్డులు మంజూరు విషయమై చర్చించారు. ఈ సందర్భంగా కృష్ణారావు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి కొత్త కార్డులు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి కోఆర్డినేటర్ సతీష్ అరోరా, మర్యాద అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# త్రాగునీరు వృథా కాకుండా పైపులైన్ మరమ్మత్తులు చేపట్టండి: కమిషనర్ ఎన్.మౌర్య



**తిరుపతి జూలై 23:-** నగరంలోని ప్రజలకు సరఫరా అయ్యే త్రాగునీటి పైపులైన్లు మరమ్మత్తులు చేసి నీరు వృథా కాకుండా అరికట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం నగరంలోని 45 వ వార్డులో ప్రజల నుండి వచ్చిన సమస్యలను కార్పొరేటర్ అనీష్ కుమార్, అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో పలుచోట్ల త్రాగునీటి పైప్ లైన్ పగిలి నీరు వృథా అవుతోందని పిర్యాదులు వస్తున్నాయని అన్నారు. ఇంజినీరింగ్ అధికారులు వెంటనే స్పందించి మరమ్మత్తులు చేయించాలని అన్నారు. త్రాగునీటి తో మురుగునీరు కలవకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మురుగునీటి కాలువలు ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని అన్నారు. కొర్లగుంట ఆరోగ్య ఫార్మసీ వద్ద జరుగుతున్న డ్రైనేజీ కాలువ కాలువ నిర్మాణ పనులను పరిశీలించారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవిన్యూ ఆఫీసర్ రవి, ఏసిపి మూర్తి, డి.ఈ.లు రమణ, శిల్ప, శానిటరీ సూపర్ వైజర్ సుమతి తదితరులు ఉన్నారు.

# సమాచార హక్కు చట్టంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

● సహాయ సంచాలకులు జయరాణి









**రామాపురం జులై 23:-**సమాచార హక్కు చట్టం పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలనీ లక్కిరెడ్డిపల్లె వ్యవసాయసహాయ సంచాలకులు జయరాణి అన్నారు ఆమె మంగళవారం రామాపురం మండలము నల్లగట్లపల్లి రైతుసేవా కేంద్రమునందు సమచార హక్కు చట్టంపై అవగాహన కార్యాక్రమము నిర్వహించన మైదది .. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ. సమాచార హక్కు చట్టం ముఖ్య ఉద్దేశం,వాటి విధులను వివరించారు. సమాచార హక్కు చట్టం పై దరఖాస్తు చేసుకున్న వారికి కాలపరిమితి గురించి మరియు నియమ నిబంధనల గురించి తెలియజేశారు. మరియు ప్రతి ప్రభుత్వ కార్యాలయాలలో సమాచారహక్కు చట్టం గురించి తెలియ పరిచే బోర్డులను అమర్చాలని సూచించారు. ఈ కారక్రమం మండల వ్యవసాయాధికారి వై. నాగమణి, రైతు సేవ కేంద్ర సిబ్బంది, కవిత, ఏ ఈ ఓ, ఏ ఎస్ ఓ రైతులు పాల్గన్నారు.

# స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీన్



**రామాపురం జులై 23:-** స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీన్ 2025 లో భాగంగా రామాపురం మండలం సుద్దమళ్ళ గ్రామ పంచాయితీ నందు సెంట్రల్ టీమ్ పర్యవేక్షకులు దామోదరం , గ్రామ సర్పంచ్, గ్రామ పంచాయితీ కార్యదర్శి, డి ఆర్ పి ఆశ్రఫ్ అలీ, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. గ్రామంలోని పంచాయితీ కార్యాలయం, ఆరోగ్య కేంద్రం, ఎంపీపీ ఎస్ పాఠశాల, అంగన్వాడీ కేంద్రాలు, ఎస్ డబ్ల్యూ పిసి ఎస్ హెచ్ ఈ డి ను పరిశీలించడం జరిగినది. ఇంటింటికి వెళ్లి వ్యక్తిగత మరుగుదొడ్లు వాటి శుభ్రత ను పరిశీలించటం జరిగినది.

# శ్రావణ మాసంలో భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి

● పులివెందుల జనసేన నాయకులు దాసరి రవిశంకర్



**వేంపల్లె జూలై 20:-** రాయలసీమలో అత్యంత ప్రసిద్ధి చెందిన గండి క్షేత్రంలోనీ శ్రీ వీరాంజనేయ స్వామి గుడికి ఈ నెల 25వ తేది నుంచి నిర్వహించబోయే శ్రావణమాస ఉత్సవాలకు లక్షలాది మంది భక్తులు తరలివస్తారని,వారికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని పులివెందుల జనసేన నాయకులు డాక్టర్ దాసరి రవిశంకర్ బుధవారం ఉదయం గండి ఆలయ సహాయ కమీషనర్ జె.వెంకటసుబ్బయ్య,చైర్మన్ కావలి కృష్ణ తేజలను కోరారు.సుదూర ప్రాంతాల నుంచి భక్తులు తరలివస్తారు కాబట్టి వారికి తాగునీరు,బోజన సౌకర్యం,ప్రాథమిక చికిత్స తదితర సౌకర్యాలు భక్తులకు కల్పించాలని కోరారు.అనంతరం దాసరి రవిశంకర్ మాట్లాడుతూ..శ్రావణ మాస ఉత్సవాలకు రాష్ట్ర నలుమూలల నుంచే కాకుండా తెలంగాణ,కర్ణాటక,తమిళనాడు తదితర రాష్ట్రాల నుంచి లక్షల సంఖ్యలో భక్తులు తరలివస్తారని తెలిపారు.గండి క్షేత్రంలోని కార్యాలయంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఫోటో ఉంచడానికి సహకారం అందించిన ఆలయ సహాయ కమీషనర్ జె.వెంకటసుబ్బయ్య కు,గండి ఆలయ పాలకమండలి చైర్మన్ కావలి కృష్ణ తేజ కు కృతజ్ఞతలు తెలిపినట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో మహబుబ్ బాష,శివ సాయినాద్,రామాంజి మరియు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీసాయి ఇంజనీరింగ్ కళాశాలలో పాలిటెక్నిక్ విద్యార్థుల కోసం ఓరియెంటేషన్ కార్యక్రమం

**రాయచోటి జులై 23:-**అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటిలోని శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో( అటానమస్ ) బుధవారం నాడు మొదటి సంవత్సరం పాలిటెక్నిక్ విద్యార్థినీ విద్యార్థుల కోసం ఓరియెంటేషన్ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థి దశలోనే క్రమశిక్షణ, అంకిత భావం కలిగి ఉంటేనే విజయం సాధించడం సాధ్యమ వుతుందన్నారు. తరగతి గదిలో నేర్చుకునే పాఠాలను ప్రయోగశాలలో సాక్షాత్కారంగా అర్థం చేసుకొని, కమ్యూనికేషన్ మరియు స్మార్ట్ స్కిల్స్ లో నైపుణ్యం సంపాదించి, తాము ఎంచుకున్న లక్ష్యాన్ని చేరుకో వాలని విద్యార్థులను ప్రోత్సహించారు. పదోతరగతి అనంతరం విద్యార్థులు తీసుకునే ప్రతి నిర్ణయం వారి భవిష్యత్తును నిర్ణయిస్తుందని అన్నారు. పాలిటెక్నిక్ కోర్సు పూర్తి చేసిన విద్యార్థులు చిన్న వయస్సులోనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలకు పోటీ పడే అర్హతను పొందగలుగుతారని తెలిపారు.కేంద్ర ప్రభుత్వ సంస్థలైన రైల్వే, ఆర్మీ, గెయిల్, ఓఎన్జిసి, డీఆర్డీఓ, బెల్, మహారత్న, నవరత్న



సంస్థలు, అలాగే రాష్ట్ర ప్రభుత్వ శాఖలైన రోడ్డు %డ% బిల్డింగ్స్, పంచాయతీ, ఇరిగేషన్, మున్సిపాలిటీ తదితర శాఖలలో ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉన్నాయని వివరించారు. అదనంగా ప్రైవేట్ రంగాలలో కూడా కన్స్ట్రక్షన్, ఆటోమొబైల్స్, పవర్ ప్లాంట్స్, మ్యానుఫ్యాక్చరింగ్, కమ్యూనికేషన్స్ వంటి విభాగాలలో అనేక అవకాశాలు ఉన్నాయని తెలియజేశారు. ఈఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ హీరా రాజపుత్ మాట్లాడుతూ విద్యార్థులు సోషల్ మీడియాకు దూరంగా ఉంటూ, సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ అనుకున్న లక్ష్యాన్ని సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వి.వెంకటరమణ మాట్లాడుతూ గత రెండు దశాబ్దాలుగా శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల అనేక గ్రామీణ విద్యార్థులకు సాంకేతిక విద్య అందిస్తూ వారి జీవితాలలో వెలుగులు నింపిందని ప్రశంసించారు.పాలిటెక్నిక్ కళాశాల ఇంచార్జ్ వి. మాట్లాడుతూ కళాశాల నుండి రాయచోటి పరిసర మండల కేంద్రాలకు బస్సు సౌకర్యాన్ని కల్పించడంతో పాటు, విద్యార్థులకు అవసరమైన అర్థమెటిక్, రీజనింగ్ మరియు కమ్యూనికేషన్ స్కిల్స్ పై ప్రత్యేక శిక్షణ తరగతులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఆధునిక డిజిటల్ లైబ్రరీ, బాల బాలికలకోసం ప్రత్యేక హాస్టల్ వసతులు కూడా కళాశాలలో అందుబాటులో ఉన్నాయని వివరించారు.కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి. బాలాజీ , వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పెద్దఎత్తున పాల్గొన్నారు. కార్యక్రమం విద్యార్థులకు మార్గనిర్దేశకంగా నిలిచింది.

# ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించి ప్రాణాలను కాపాడుకోండి

ఎస్పీ శ్రీ.వి.విద్యాసాగర్ నాయుడు

**రాయచోటి జులై 23:-** ద్విచక్ర వాహనాల పై ప్రయాణించే ప్రతి ఒక్కరు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని జిల్లా ఎస్పీ శ్రీ.వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్,. ప్రజలకు సూచించారు. ట్రాఫిక్ విధులు నిర్వహించే పోలీసు సిబ్బంది కోసం, మహిళల రక్షణ కోసం ప్రత్యేకంగా రూపొందించబడిన ద్విచక్ర వాహనాలు, రాష్ట్ర ప్రభుత్వం ద్వారా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా . ఆదేశాల మేరకు 16 వాహనాలను అన్నమయ్య జిల్లాకు కేటాయించారు. వాటిని బుధవారం స్థానిక జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం ఆవరణలో జిల్లా ఎస్పీ ప్రారంభించారు.అనంతరం ప్రజలకు హెల్మెట్ యొక్క ప్రాధాన్యత గురించి. అవగాహన కల్పించే విధంగా, ఎస్పీ, పోలీసు అధికారులు, సిబ్బంది, కళాశాల విద్యార్థులతో కలసి హెల్మెట్ ధరించి పోలీసు ప్రధాన కార్యాలయం నుండి, మాసాపేట, ఠాణా సర్కిల్, బంగ్లా సర్కిల్, శివాలయం సర్కిల్ వరకూ.. తిరిగి జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం వరకూ ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. హెల్మెట్ బరువు కాదు, బాధ్యత అన్నారు హెల్మెట్ తో పాటు క్లిప్ పెట్టుకోవడం కూడా ముఖ్యమేనన్నారు. హెల్మెట్ ను నిబంధనల కోసం కాదు, ప్రాణ రక్షణ కోసం ధరించాలన్నారు. చిన్న తప్పిదంతో ప్రాణాల మీదికి తెచ్చుకోవద్దని ప్రజలకు సూచించారు. మూడు, నాలుగేళ్ల ఉండే మొబైల్ ఫోన్ కింద పడకుండా జాగ్రత్తలు తీసుకుంటాం.. పడ్డా పగిలిపోకుండా ఖరీదైన స్క్రీన్ గార్డు వేయిస్తాం... మరి ఎంతో విలువైన జీవితం మాటేంటీ? చాలామంది జుట్టు ఊడుతుందనో.. తలపై బరువు అనో.. వెళ్లేది తక్కువ దూరమే అన్న కారణంతోనో హెల్మెట్



ధరించకుండా ప్రయాణిస్తున్నారు. ఇది నిబంధనల్ని ఉల్లంఘించడమే కాదు.. విలువైన ప్రాణాన్ని ప్రమాదంలోకి నెట్టడమే. కొందరు చలాన్ల భయంతో హెల్మెట్ కొంటున్నా నాణ్యత ఉండదు. ఫోన్ పగిలితే మరోటి కొనుక్కోవచ్చు. తల పగిలితే జీవితాన్నే కోల్పోతాం, మన పై ఆధారపడ్డవాళ్లను రోడ్డున పడేసినట్లే.. అందుకే హెల్మెట్ లేకుండా ప్రయాణం ప్రాణాంతకమన్నారు. రోడ్డు ప్రమాదాల్లో మృతి చెందుతున్న వారిలో ఎక్కువ మంది ద్విచక్ర వాహనదారులేనని, తలకు బలమైన గాయాలే ఎక్కువ మరణాలకు కారణం అవుతున్నాయి. దీనికి ప్రధాన కారణం హెల్మెట్ ధరించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడమేనన్నారు. ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే వారు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలన్నారు. ద్విచక్ర వాహనంలో వెనుక వైపు కూర్చున్న వారు కూడా హెల్మెట్ ధరించడం అలవాటు చేసుకోవాలన్నారు. తలకు గాయాలు కాకుండా హెల్మెట్ రక్షణ కల్పిస్తుందన్నారు. రోడ్డు ప్రమాదాలు సంభవించినప్పుడు వేగవంతంగా ఆ ప్రదేశానికి చేరుకొని క్షతగాత్రులకు సహాయం అందించడానికి, పోలీసు సిబ్బంది గస్తీ నిర్వహిస్తూ ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించేందుకు, రోడ్డు సేఫ్టీ, మహిళల రక్షణ కోసం, నైట్ పెట్రోలింగ్, డే బీట్స్ కోసం, జన సమూహం ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో, సాయంత్రం వేళ కళాశాలల పరిధిలో మహిళల భద్రత కోసం, అనుకూలంగా ఉండే 16 ద్విచక్ర వాహనాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీస్ కార్యాలయం నుండి అన్నమయ్య జిల్లాకు కేటాయించారన్నారు. వాటిలో ఒక రాయల్ ఎన్ఫీల్డ్ క్లాసిక్ 350 (బుల్లెట్) టీవీఎస్ అపాచీ ఆర్ టి ఆర్ 160 ద్విచక్ర వాహనాలు 15 ఉన్నాయన్నారు. వీటికి పోలీస్ సైరన్, పబ్లిక్ అడ్రసింగ్ సిస్టమ్, ప్రధమ చికిత్స కిట్ లతో పాటు ప్రస్తుత సాంకేతిక పరిజ్ఞానాన్ని జత చేయడం జరిగిందన్నారు. జిల్లాలో రాజంపేట , రాయచోటి, మదనపల్లి సబ్ డివిజన్ల పరిధిలోని ముఖ్యమైన ప్రాంతాలలో ట్రాఫిక్ ను క్లియర్ చేయడానికి, పెట్రోలింగ్ నిర్వహించేందుకు, మహిళల భద్రతకు, ఈ ద్విచక్ర వాహనాలను వినియోగిస్తామన్నారు. నూతన ద్విచక్ర వాహనాలు ట్రాఫిక్ క్రమబద్ధీకరించే పోలీస్ సిబ్బందికి వారి విధులు మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు ఎంతో ఉపయుక్తంగా ఉన్నాయన్నారు. ప్రజలు ఏదైనా సమస్య ఎదురైతే వెంటనే డయల్ 112 కు కాల్ చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (పరిపాలన) .యం.వెంకటాద్రి, రాజంపేట ఏఎస్పీ మనోజ్ రామనాథ్ హెగ్డే ఐపీఎస్,. , మదనపల్లి డిఎస్పీ ఎస్.మహేంద్ర . రాయచోటి డిఎస్పీ.యం.ఆర్. కృష్ణమోహన్ , ఏఆర్ డిఎస్పీ శ్రీ.యం. శ్రీనివాసులు, సీఐ లు, ఆర్ ఐ లు, ఎస్ఐ లు, ఆర్ ఎస్ఐ లు, ఇతర పోలీస్ అధికారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# సతీష్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకో...

● చంద్రబాబును లోకేష్‌ను విమర్శించడం తగదు ● టిడిపి అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, బీటెక్ రవి

**కడప జూలై 23 :-** తెలుగుదేశం పార్టీలో 25 సంవత్సరాలపాటు ఉంటూ ఆ పార్టీ ద్వారా గుర్తింపు పొందిన సతీష్‌రెడ్డి నేడు వైసీపీ పంచన చేరి ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆయన తనయుడు లోకేష్‌లను విమర్శించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు శ్రీనివాసులురెడ్డి, తెలిపారు. బుధవారం కడప నగరంలోని తన కార్యాలయంలో మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవితో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి వ్యక్తికి తనకు నచ్చిన పార్టీలో ఉండే స్వేచ్ఛ ఉంటుందన్నారు. ఆ పార్టీ సిద్ధాంతాలను తెలియజేసుకోవచ్చున్నారు. సతీష్ రెడ్డి నోరు అదుపులోని పెట్టుకొని మాట్లాడితే బాగుంటుందని హేతువు పలికారు అయితే సతీష్‌రెడ్డి సుదీర్ఘకాలంగా టీడీపీలో ఉంటూ ఆ పార్టీ తరుపున పలుమార్లు పోటీ చేసేందుకు టిక్కెట్ ఇవ్వడమే కాకుండా ఎమ్మెల్సీని చేసి క్యాబినెట్ హోదా ఇవ్వడం జరిగిందన్నారు. పులివెందులకు 500 కోట్లు ఖర్చు పెట్టి నీళ్లిచ్చి వైఎస్ కుటుంబం చేయలేని పనిని చంద్రబాబు చేశారన్నారు. పార్టీ మారినంత మాత్రాన రాముడుగా అభివర్ణించిన





వ్యక్తి రాక్షసుడు అయిపోయాడన్నారు. ఏ పార్టీలో ఉన్న వారికైనా ప్రత్యర్థులపై రాజకీయ, నిర్మాణాత్మక విమర్శలు చేయవవచ్చుగానీ వ్యక్తిగత విమర్శలు చేయరాదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆయన తనయుడు నారా లోకేష్‌లపై వ్యక్తిగతంగా విమర్శిస్తే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ఆయన హెచ్చరించారు. జగన్‌మోహన్‌రెడ్డి మెప్పుకోసం తన ఇమేజ్ తగ్గించుకోవద్దని, జిల్లా ప్రజలు దీనిని ఆమోదించరని తెలుసుకోవాలన్నారు. టీఎన్ఎస్ఎఫ్ తిరుమలేష్ పార్టీ కోసం కష్టపడ్డాడని, తప్పు చసి ఉంటే చర్యలు తీసుకోమని స్వచ్ఛందంగా రాజీనామా లేఖ ఇచ్చారన్నారు. లేనిపోని కల్పిత వార్తలు రాయడం తగదన్నారు. ప్రభుత్వ తప్పిదాలను ఎండగట్టాలే తప్ప వ్యక్తిగత విమర్శలు చేస్తే మాత్రం పార్టీ, ప్రభుత్వం సహించదని తెలుసుకోవాలని హితవు పలికారు.

# నేతల ఆర్థిక అవినీతికి చెక్ పెట్టేదెలా




తెలుగు రాష్ట్రాల్లో అప్పులు చేసిన నేతలను తిడుతూ పోతున్న ప్రస్తుత సిఎంలు రేవంత్ రెడ్డి, చంద్రబాబు లు కూడా అప్పులనే ఆశ్రయిస్తున్నారు. అప్పులతోనే పాలన సాగిస్తున్నారు. ఆర్థిక నియంత్రణ లేకుండా పోతోంది. దుబారా ఖర్చులు విపరీతంగా ఉన్నాయి. వారి రక్షణకు విపరీతంగా ఖర్చు చేస్తున్నారు. దీనికి తోడు జీత భత్యాలు కూడా విపరీతమే. ఎమ్మెల్యేలు, మంత్రులు ఇతరలు జీతభత్యాలు కూడా లెక్కకు మిక్కిలి ఖర్చు చేస్తున్నారు. వీటిని తగ్గించే ప్రయత్నాలు లేవు. ఇక ఓట్ల కోసం ఉచిత పథకాలను కొనసాగిస్తున్నారు. ఇవన్నీ ఆలోచిన చేసి, ఖర్చులు తగ్గించుకోవాలన్న ప్రయత్నం జరగడం లేదు. ఇద్దరు సిఎంల ధోరణి ఇలాగే ఉంది. గతంలో పనిచేసిన కెసిఆర్, జగన్‌లు కూడా ఇంతకు మించి అన్నట్లు ప్రజాధనాన్ని దుబరా చేశారు. వేలకోట్లు వెనకేసుకున్నారు. నష్టపోతే పోయేది ప్రజలే అన్న ధోరణిలో పాలన సాగించారు. తెలుగు రాష్ట్రాల్లో ఇప్పుడు విపక్షంలో ఉన్న బిఆర్‌ఎస్, వైకాపాల తీరు ఒక్కటిగానే ఉంది. ప్రభుత్వంలో ఉండగా అలానే ఉండేది. ఇద్దరి మనస్థత్వాలు ఒక్కటే అన్నది మెల్లగా ఇప్పుడు జనాలకు అర్థం అవుతోంది. అధికారంలో ఉండగా అడ్డూ అదుపు లేకుండా వ్యవహరించారు. నియంతృత్వ పోకడలతో ప్రజాధనాన్ని మంచినీళ్ల ప్రాయంగా ఖర్చు పెట్టారు. నియంతల్లా పాలించారు. చరిత్రలో నియంతలను చూడకున్నా.. ఎలా ఉంటారో ఈ ఇద్దరినీ చూసిన వారికి అర్థం అయివుంటుంది. తెలంగాణ సెంటిమెంట్‌ను అడ్డం పెట్టుకుని నయా నియంతలా వ్యవహరించిన కెసిఆర్ రాష్ట్రాన్ని అప్పులకుప్పగా చేసి, వ్యవస్థలను భ్రష్టు పట్టించి.. ఇప్పుడు ఎదురుదాడి విమర్శలతో తప్పులను కప్పి పుచ్చుకునేందు తంటాలు పడుతున్నారు. అందుకే అధికార రుచి మరిగిన ఈ ఇద్దరూ ..మరోమారు అధికారంలో ఉండేలా పథకాల రచన చేసి రాష్ట్రాలను దోచేశారు. ఇబ్బడి ముబ్బడిగా అప్పులు చేసి రాష్ట్రాలను దివాళా తీయించారు. పథకాల పేరుతో నగదును దోచి పెట్టారు. చేతికి ఎముక లేదన్నట్లుగా పథకాల రూపకల్పనతో నగదు బదిలీలు చేశారు. అభివృద్ధి పేరుతో అప్పులు చేసి సంపద సృష్టించామని గొప్పలు చెప్పారు. ప్యాలెస్‌లు కట్టుకున్నారు. సిఎం క్యాంప్ కార్యాలయం, సచివాలయం పేరుతో కెసిఆర్ దుబారాకు తెరలేపారు. కాళేశ్వరంతో రాష్ట్రాన్ని దివాళా తీయించారు. ఇక జగన్ విశాఖలో రాజప్రాసాదాలు నిర్మించు కున్నారు. ఎల్లప్పుడూ తమదే అధికారం అని విర్రవీగారు. పేదవాడికి ఓ చిన్న ఇల్లుకు నానా తంటాలు పడ్డా, తమకు మాత్రం రాజప్రసాదాలు కావాలని భావించారు. ఇంతగా డబ్బును వినియోగించి, ప్రజల చెమటను విలాసాలకు ఉపయోగించేశారు. కరిమింగిన వెలగపండులా ఇప్పుడు పరిస్థితి అంతా డొల్లగా మారింది. ఇద్దరూ అధికారం కోల్పోయాక కానీ అసలు విషయం ప్రజలకు కూడా తెలియలేదు. ఎంతగా అంటే రాష్ట్రం కోలుకోలని విధంగా అప్పులు చేశారు. ఈ అప్పులను తీర్చడమెలా అన్నది పక్కన పెట్టిన రేవంత్, చంద్రబాబులు ఉచిత పథకాలను కొనసాగిస్తూనే ఉన్నారు. వ్యక్తిగత దుబారాను తగ్గించు కోవడం లేదు. హెలికప్టర్లు, ప్రత్యేక విమానాల్లో ప్రయాణాలు కొనసాగిస్తున్నారు. ఇక అప్పులు చేసి రాష్ట్రాలను దివాళా తీసిన బిఆర్‌ఎస్, వైకాపా నేతలు..మొగుడిని కొట్టి మొగసాలకు ఎక్కిందన్న సామెతలా..చేసిన తప్పులన్నీ చేసి, ఇప్పుడేమో నానాయాగీ చేస్తున్నారు. ఎపిలో అక్రమాలు, అహింస రాజ్యమేలు తున్నాయని జగన్ గగ్గోలు పెడుతున్నారు. పోలీస్ అధికారులపై జులుం ప్రదర్శించడం కూడా జరిగి పోయాయి. పరామర్శల పేరుతో నానా హంగామా సృష్టించారు.తనకు విపక్ష హోదా ఇవ్వడానికి భయపడుతున్నారని కూడా విమర్శలు చేస్తున్నారు. అధికారంలో ఉన్నా, లేకున్నా హుందాతనం ప్రదర్శించడంలో కెసిఆర్ ఆయన పరివారం, ఇటు జగన్ ఆయన పరివారం విఫలం అయ్యారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో అధికార మార్పిడి జరిగిన తర్వాత అప్పట్లో పరిస్థితులు ఎలా ఉండేవో ఇప్పుడు ఎలా ఉన్నాయో ప్రజలకు అర్థం అవుతోంది. ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు ఇంతగా ఎందుకు దిగజారిపోయారా అని అనుమానం కలుగుతోంది. ఎపిలో జగన్ అధికారంలో ఉండగా ఒక రకమైన భయానక వాతావరణం ఉండింది. బయటకు విమర్శలు చేస్తే....యూ ట్యూబర్లపైనా కేసులు పెట్టి వేధించిన ఘటనలు చూశాం. ప్రజలంతా భయం గుప్పిట్లో బతికారు. జగన్‌తో పాటు ఆయన కోటరీలో ఉన్న వారి వల్ల అధికార యంత్రాంగం చేష్టలుడిగి చూసింది. తెలంగాణలో కూడా అధికార వ్యవస్థ భ్రష్టుపట్టి పోయింది. ఫోన్ ట్యాపింగ్‌తో ప్రత్యర్థుల ఫోన్లను ట్యాప్ చేశారు. అధికార దుర్వినియోగం విపరీతంగా సాగింది. ప్రగతి భవన్ పేరిట ప్యాలెస్‌ను పోలిన భవనాన్ని నిర్మింపజేసి అందులో నుంచి కాలు బయటపెట్టకుండా కనుసైగలతో రాష్ట్రాన్ని పాలించిన కేసీఆర్‌కు తెలంగాణ ప్రజలు తగిన గుణపాఠం చెప్పారు. అయినా ఆయనతో పాటు కొడుకు, అల్లుడి తీరులో మార్పు కనిపించడం లేదు. పాశ్చాత్తాపం కానరావడం లేదు. బటన్లను నొక్కడం వల్ల మళ్లీ అధికారంలోకి వస్తామని జగన్ నమ్మి అడ్డగోలు పనులు చేశారు. అందుకే జగన్‌ను జనం కసిగా ఓడించినా.. కారణాలు తెలుసుకోలేక పోతున్నారు. ఆత్మవిమర్శల చేసుకోవడం లేదు. రోడ్డెక్కి నానా హంగామా చేయాలని చూస్తున్నారు. అందుకే ప్రజలతో పాటు, అణచివేతకు గురైన నేతలు తమకు ఎదురైన అనుభవాలను గుర్తుచేసుకుంటూ పగ తీర్చుకోవాలని రగిలిపోతున్నారు. సొంత చెల్లెళ్లు వైఎస్ షర్మిల, డాక్టర్ సునీతలు చేస్తున్న ఆరోపణలకు సమాధానం చెప్పడం లేదు. చేసిన తప్పులను పక్కన పెట్టిన బిఆర్‌ఎస్ నేతలు కెటిఆర్, హరీష్ రావు, కవితలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తూర్పార పట్టే పనిలో పడ్డారు. గత ఐదేళ్ల పాలనా అనుభవాలను దృష్టిలో పెట్టుకొని కెసిఆర్, జగన్‌లు తమ విధానాలు మార్చుకోవాలి. పాశ్చాత్తాపం ప్రకటించాలి. పాలకుల అవినీతిపై ఖచ్చితంగా విచారణ జరగాలి. శిక్షలు పడాలి. అందుకు ఇప్పుడున్న వ్యవస్థలో సాధ్యం కాదు. లోక్‌పాల్ వంటి వ్యవస్థను ఏర్పాటు చేస్తేనే పాలకుల అవినీతిని అరికట్టగలం. అక్కడే సమగ్ర విచారణ జరగగలదు. ఈ విషయంలో ప్రజలంతా లోక్‌పాల్ కోసం ఉద్యమించాలి. రాజకీయ అవినీతిపై ప్రజలే యుద్ధం చేయాలి.

# ఉపరాష్ట్రపతి రాజీనామాపై తొలగని ఉత్కంఠ

- ఆ రోజు రాత్రి ధన్‌ఖడ్ రాష్ట్రపతిని కలిశారా..
- జాతీయ మీడియాలో ఆశ్చర కథనాలు
- తదుపరి ఉప రాష్ట్రపతి ఎన్నికపై ఇసి దృష్టి



**న్యూఢిల్లీ,జూలై23:** ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామాపై అనుమాలను వ్యక్తం అవుతూనే ఉన్నాయి. ఆయన రాజీనామా వెనక లోతైన కారణం ఉంటుందని కాంగ్రెస్ ఆరోపిస్తుంది. అధికార బిజెపి మాత్రం ఎలాంటి వ్‌ఆయఖ్యలు చేయడం లేదు. అలాగే ధన్‌ఖడ్ కూడా తన రాజీనామాపై ఎలాంటి ప్రకటనా చేయలేదు. మొత్తానికి ఈ సస్పెన్స్ ఇప్పట్లో తెరపడేలా లేదు. ఇదిలావుంటే అనూహ్యంగా ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేసి అందర్నీ ఆశ్చర్యానికి గురిచేసిన జగ్‌దీప్ ధన్‌ఖడ్ తన రాజీనామాకు ముందు ఎలాంటి ముందస్తు షెడ్యూల్ లేకుండా రాష్ట్రపతి కార్యాలయానికి వెళ్లినట్లు సమాచారం. సోమవారం రాత్రి ఆయన రాష్ట్రపతి భవన్‌ను సందర్శించినట్లు తెలుస్తోంది.సోమవారం రాత్రి 9 గంటలకు ధన్‌ఖడ్ రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముతో భేటీ– అయ్యారని.. తన రాజీనామా లేఖను అందించారని సమాచారం. అరగంట తర్వాత తన రాజీనామా లేఖను 'ఎక్స్'లో ఆయన పోస్టు చేశారు. అయితే.. ఎలాంటి ముందస్తు షెడ్యూల్ లేకుండా ఆయన రాష్ట్రపతి భవన్‌ను సందర్శించడం పలువురిని ఆశ్చర్యపరిచింది.ఎలాంటి ముందస్తు షెడ్యూల్ లేకుండా రాష్ట్రపతి కార్యాలయానికి ధన్‌ఖడ్ రావడంపై రాష్ట్రపతి కార్యాలయ సిబ్బంది మొదట గందర గోళానికి గురైనట్లు– పలు మీడియాల్లో వార్తలు వస్తున్నాయి. రాష్ట్రపతి భవన్‌ను సందర్శించే వారి షెడ్యూల్ చాలా రోజుల ముందుగానే సిద్ధమవుతుంది. అయితే.. ఒక సీనియర్ రాజ్యంగ నేత ఎలాంటి అపాయింట్‌మెంట్ లేకుండా రాష్ట్రపతి భవన్‌లో కనిపించడం ఇటీవల ఇదే తొలిసారి కావొచ్చని పలువురు పేర్కొంటు–న్నారు. ఇక ధన్‌ఖడ్ రాకతో వెంటనే అప్రమత్తమైన రాష్ట్రపతి భవన్ సిబ్బంది..చివరి నిమిషంలో వీరి భేటీకి అన్ని ఏర్పాట్లు– చేసినట్లు– సమాచారం. ఇక ఉప రాష్ట్రపతి పదవికి జగదీప్ ధన్‌ఖడ్ చేసిన రాజీనామాను మంగళవారం రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆమోదించిన విషయం తెలిసిందే. అనంతరం హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ సంతకంతో కేంద్ర హోంశాఖ గెజిట్ నోటిఫికేషన్‌ను జారీ చేసింది. ధన్‌ఖడ్ రాజీనామాతో కొత్త ఉప రాష్ట్రపతి వచ్చేవరకు ఇక రాజ్యసభను డిప్యూటీ– ఛైర్మన్ హరివంశ్ నడపనున్నారు. ఈ క్రమంలో ఉప రాష్ట్రపతి ఎన్నిక పక్రియ ప్రారంభమైంది. ఎన్నిక నిర్వహించ డానికి ఈసీ సిద్ధమవుతోంది. ఇందులోభాగంగా లోక్‌సభ, రాజ్యసభలోని ఎలక్టోరల్ కాలేజీ ఎంపీలను సంప్రదిస్తోంది. రిటర్నింగ్ ఆఫీసర్ల పేర్లను ఖరారు చేసేందుకు చర్యలు చేపట్టింది.ఉప రాష్ట్రపతి పదవికి జగ్‌దీప్ ధన్‌ఖడ్ రాజీనామా చేయడంతో.. తదుపరి ఆ పదవిని చేపట్టబోయే వారు ఎవరనేది ఆసక్తికరంగా మారింది. మరోవైపు కొత్త ఉప రాష్ట్రపతి ఎన్నిక పక్రియ త్వరలోనే ప్రారంభం కానున్నట్లు– తెలుస్తోంది. ఎన్నికల పక్రియను కేంద్ర ఎన్నికల సంఘం మరో 24 గంటల్లోపే ప్రారంభించే అవకాశం ఉన్నట్లు జాతీయ మీడియాలో వార్తలు వస్తున్నాయి. కొత్త ఉప రాష్ట్రపతి ఎన్నిక పక్రియ నెల రోజుల్లో పూర్తవుతుందని పార్లమెంట్ వర్గాలు చెబుతున్నాయి. అయితే.. దీనిపై ఎలాంటి అధికారిక ప్రకటనా వెలువడలేదు. ఖాళీగా ఉన్న ఉప రాష్ట్రపతి పదవిని సాధ్యమైనంత త్వరలో భర్తీ చేస్తామని అధికార వర్గాలు వెల్లడించాయి. అయితే.. రాజ్యాంగ నిబంధనల్లో నిర్దిష్ట కాలపరిమితి గురించి ప్రస్తావన లేదు. ఇక ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేసిన జగ్‌దీప్ ధన్‌ఖడ్ అధికారిక నివాసాన్ని ఖాళీ చేసిన తర్వాత ఆయనకు దిల్లీలోని లుటియన్స్‌లోని ప్రభుత్వ బంగ్లాను కేటాయిస్తారని సమాచారం. ఇక ప్రభుత్వ ప్రొటోకాల్ ప్రకారం ఆయనకు భద్రత కొనసాగుతుందని అధికారులు వెల్లడించారు. పార్లమెంటు ఉభయ సభల్లోని సభ్యులు ఉప రాష్ట్రపతిని ఎన్నుకుంటారు. ఉప రాష్ట్రపతి ఎన్నికకు పార్లమెంటు–లో ఎన్డీయేకు స్పష్టమైన మెజారిటీ– ఉంది. లోక్‌సభ, రాజ్యసభ సభ్యులతోపాటు రాజ్యసభలో నామినేటెడ్ సభ్యులకూ ఓటుహక్కు ఉంటుంది. లోక్‌సభలో ప్రస్తుతం 542 మంది సభ్యులు ఉన్నారు. పశ్చిమ బెంగాల్‌లోని బసీర్‌హాట్ సీటు ఖాళీగా ఉంది. రాజ్యసభలో 240 మంది ఉన్నారు. 5 సీట్లు ఖాళీగా ఉన్నాయి. నలుగురు నామినేటెడ్ సభ్యులతో కలిపి ఉభయసభల మొత్తం సభ్యుల సంఖ్య ప్రస్తుతం 786గా ఉంది. ఇందులో మెజారిటీకి 394 మంది మద్దతు అవసరం. లోక్‌సభలో ఎన్డీయేకు 293 మంది సభ్యుల బలముంది. రాజ్యసభలో 129 మంది మద్దతుంది. మొత్తంగా 422 మంది సభ్యులు ఎన్డీయేకు అనుకూలంగా ఉన్నారు. ఉప రాష్ట్రపతిగా ఎన్నికైనవారు మిగిలిన కాలానికి కాకుండా ఐదేళ్లపాటు పదవిలో ఉంటారు.






# స్వాతంత్ర్య పోరాటంలో కొత్త పుంతలు

- ప్రజలను సమీకరించడంలో తిలక్ విజయం

**ముంబై,జూలై23:** స్వాతంత్ర పోరాటాన్ని కొత్త పుంతలు తొక్కించిన స్ఫూర్తి ప్రదాత లోకమాన్య బాగంగాధర్ తిలక్.. ప్రజలను ఒక్కతాటిపైకి తీసుకుని రావడంలో ఆయన కృతకృత్యులయ్యారు. 1856, జులై 23 మహారాష్ట్రలోని రత్నగిరి జిల్లాలో జన్మించారు. స్వాతంత్ర్యోద్యమంలో ఆయన వినాయక ఉత్సవాలను పెద్ద ఎత్తున నిర్వహించి స్వాతంత్ర్యోద్యమ కాంక్షను రగిలించారు. ప్రజలను వినాయక ఉత్సవాల పేరుతో సమీకరించారు. వారిలో విప్లవ చైతన్యాన్ని రగిలించారు. ఆయన ఇచ్చిన స్ఫూర్తితోనే ఇవాళ వినాయక చవితి ఉత్సవాలు పెద్ద ఎత్తున కొనసాగుతున్నాయి. ప్రజల్లో ఐక్యతకు ఇవి ఎంతగానో దోమదపడ్డాయి. గాంధీజీ దృష్టిలో ఆయన 'ఆధునిక భారత నిర్మాత! నెహ్రూకాయన – 'భారత విప్లవ పిత!' అహింసతో మహాత్ముడు బ్రిటిష్ ప్రభుత్వాన్ని గడగడలాడిస్తే... 'ఆలోచన'తో భారతీయులను తట్టిలేపి, తెల్లవారి గుండెల్లో కల్లోలం సృష్టించి... భారతావని నుదిటిన స్వరాజ్య 'హక్కు' తిలకం దిద్దిన బుద్ధిజీవి... బాల గంగాధర్ తిలక్! మనం ఈరోజు వింటున్న ఆత్మనిర్భర్, మేకిన్ ఇండియాను వందేళ్ల కిందటే ఆకాంక్షించిన ఆ దార్శనికుడిగా తిలక్ పేరు గడించారు. ఆయనో తత్వవేత్త, గణితవేత్త, జర్నలిస్టు, రచయిత.. ఉద్యమ కారుడు. తిలక్ దృష్టిలో స్వరాజ్యమంటే కేవలం రాజకీయ స్వాతంత్ర్యం ఒక్కటే కాదు. సాంస్కృతిక, ఆర్థిక స్వాతంత్ర్యం కూడా! సంస్కృతి, విద్య, మీడియా... మూడింటినీ మార్గాలుగా చేసుకొని ప్రజల్ని చైతన్య వంతులను చేయటానికి, భారత జాతీయ అస్థిత్వాన్ని పాదుకొల్ప టానికి కృషి చేశారు తిలక్. ఆత్మనిర్భర్ భారత్... నైపుణ్య భారత్, మేకిన్ ఇండియా...అంటూ ఇప్పుడు మనం ప్రతిరోజూ వినే ఈ పదాల్ని వందేళ్ళ కిందటే మంత్రించారు తిలక్! తన స్వదేశీ అర్థం కేవలం విదేశీ వస్తువులను బాయ్‌కాట్ చేయటమే కాదు... దేశీయంగా మనవాళ్ళు పారిశ్రామికవేత్తలుగా మారాలని, భారత్‌లో తయారీ రంగం విస్తరించాలని కోరుకునే వారు. ఆయనిచ్చిన ఈ స్ఫూర్తితోనే ఈశ్వర్‌దాస్ వర్ష్‌ణే పుణె దగ్గర గ్లాస్‌వర్క్స్ ఫ్యాక్టరీ ఆరంభించారు. ముంబైలో జంషెడ్‌జీ టాటాతో కలసి తిలక్ బొంబాయి స్వదేశీ సహకార స్టోర్స్ కంపెనీ మొదలెట్టారు. భారత్‌లో తయారయ్యే వస్తువులను ప్రోత్సహించటం ఈ కంపెనీ ప్రధాన కర్తవ్యం. ట్యుటికోరిన్‌లో చిదంబరం పిళ్ళై షిప్పింగ్ కంపెనీ తెరిచారు. బ్రిటిష్ ఇండియా స్టీమ్ నావిగేషన్ కంపెనీకి అది తీవ్రమైన పోటీనిచ్చింది. చివరకు... మాండలే జైలులో ఉన్నప్పుడు రాసిన గీతారహస్య పుస్తకం అచ్చువేసేందుకు భారత్‌లో తయారైన కాగితాన్నే వాడాలని పట్టుబట్టారు.

# జాతీయ క్రీడా పాలన బిల్లు పరిధిలోకి బీసీసీఐ!




ఇంతకాలం స్వతంత్రంగా వ్యవహరిస్తూ వస్తున్న భారత క్రికెట్ నియంత్రణ మండలిఇకపై జాతీయ క్రీడా పాలన బిల్లు, 2025 పరిధిలోకి రానుంది. బుధవారం పార్లమెంటులో కేంద్ర సర్కారు జాతీయ క్రీడా పాలన బిల్లును ప్రవేశపెట్టనుంది. బీసీసీఐ ప్రభుత్వ నిధులపై ఆధారపడనప్పటికీ జాతీయ క్రీడా బోర్డు నుంచి గుర్తింపు పొందాల్సి ఉంటుందని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. 2028 లాస్ ఏంజిల్స్ ఒలింపిక్స్‌లో క్రికెట్ చేరనున్న నేపథ్యంలో, ప్రపంచంలోనే అత్యంత సంపన్న క్రికెట్ బోర్డులో పారదర్శకత, అథ్లెట్-కేంద్రీకృత సంస్కరణలు, జవాబుదారీతనాన్ని తీసుకురావడానికి ఈ బిల్లు మార్గం సుగమం చేస్తుంది.ఆర్థికంగా స్వతంత్రంగా ఉన్నప్పటికీ బీసీసీఐ “జాతీయ క్రీడా సమాఖ్య”గా గుర్తింపు పొందుతుంది. దీనితో ఇది ఇతర గుర్తింపు పొందిన సమాఖ్యల వలె అదే నియమాలు, పాలనా ప్రమాణాలు, వివాద పరిష్కార యంత్రాంగాలకు లోబడి ఉంటుంది. ఈ బిల్లు చట్టంగా మారిన తర్వాత బీసీసీఐతో సహా అన్ని లు దేశ చట్టానికి కట్టుబడి ఉండాలి. వివాదాలు తలెత్తిన సమయంలో బీసీసీఐ జాతీయ క్రీడా ట్రైబ్యునల్ పరిధిలోకి వస్తుంది. బీసీసీఐతో సహా అన్ని జాతీయ క్రీడా సమాఖ్యల ఎన్నికల నుంచి ఎంపికల వరకు వివాద పరిష్కార సంస్థగా ట్రైబ్యునల్ పని చేస్తుంది. జాతీయ క్రీడా పాలన బిల్లు ద్వారా ఎన్ఎస్ఎఫ్‌లపై ప్రభుత్వం నియంత్రణ ఉండదు.. క్రీడా సమాఖ్యల పాలనకు సహాయకారిగా మాత్రమే ప్రభుత్వం వ్యవహరిస్తుంది.జాతీయ క్రీడా ట్రిబ్యునల్: ఎంపికలు లేదా అంతర్గత ఎన్నికలకు సంబంధించినవి సహా బీసీసీఐతో కూడిన ఏవైనా వివాదాలు ఇప్పుడు త్వరలో ఏర్పడే జాతీయ క్రీడా ట్రిబ్యునల్ ద్వారా పరిష్కరించబడతాయి. కార్యనిర్వాహక సభ్యుల గరిష్ట వయోపరిమితి 70 నుండి 75 సంవత్సరాలకు పెరుగుతుంది. ఇది ప్రస్తుత బీసీసీఐ అధ్యక్షుడు రోజర్ బిన్నీ (70) వంటి వారికి కొనసాగడానికి అవకాశం కల్పిస్తుంది. 2020లో సమాచార హక్కు చట్టం పరిధిలోకి వచ్చిన బీసీసీఐ, ఈ కొత్త చట్టంతో జాతీయ క్రీడా మండలి పర్యవేక్షణకు మరింతగా లోబడి ఉంటుంది. ఈ కొత్తగా ప్రతిపాదించిన సంస్థ పాలన, సమ్మతి, ఆర్థిక జవాబుదారీతనాన్ని పర్యవేక్షిస్తుంది. 2028 ఒలింపిక్స్‌లో పురుషులు, మహిళల క్రికెట్ శతాబ్దానికి పైగా మొదటిసారిగా ప్రదర్శించబడుతున్నందున ఈ చర్య అనివార్యంగా కనిపిస్తుంది.

## రోహిత్, కోహ్లీ 2027 వరల్డ్ కప్ వరకు

# ఆడటం కష్టమే..




ఇండియన్ క్రికెట్ లెజెండ్స్ రోహిత్ శర్మ , విరాట్ కోహ్లీ ఇద్దరూ టెస్టులు, టి20లకు రిటైర్మెంట్ ప్రకటించారు. ఇప్పుడు కేవలం వన్డే ఫార్మాట్‌లో మాత్రమే కొనసాగుతున్నారు. 2027 వన్డే వరల్డ్ కప్ ( వరకు వీరిద్దరూ వన్డేలు ఆడే అవకాశం ఉంది. అయితే భారత్ మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్ మాత్రం అది కష్టమని చెబుతున్నాడు. 2023లో రోహిత్ కెప్టెన్సీలో ఇండియా వరల్డ్ కప్ ఫైనల్ చేరింది. కానీ మరో కప్పు గెలిచే అవకాశాన్ని చేజార్చుకుంది. ఆ తర్వాత భారత్ 2024 %ు%20 వరల్డ్ కప్ గెలిచింది. వెంటనే రోహిత్, కోహ్లీ షార్ట్ ఫార్మాట్‌కి రిటైర్మెంట్ ఇచ్చేశారు. ఇటీవలే టెస్టుల నుంచి కూడా తప్పుకొన్నారు. ఇద్దరూ వన్డే వరల్డ్ కప్‌పై ఫోకస్ పెట్టారు. అయితే ఇతర ఫార్మాట్లలో ఆడకుండానే అత్యుత్తమ ఫామ్‌లో ఉండటం కష్టమని హర్భజన్ అంటున్నాడు. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ ఇద్దరూ దక్షిణాఫ్రికాలో జరగబోయే 2027 వన్డే ప్రపంచ కప్ వరకు క్రికెట్ ఆడాలనుకుంటున్నారు. వాస్తవానికి ఇద్దరికీ 2023 వన్డే ప్రపంచ కప్ చాలా మెమరబుల్. బ్యాటింగ్‌లో అద్భుతంగా రాణించారు. లీగ్ స్టేజ్‌లో, సెమీ ఫైనల్స్‌లో ఓటమి అనేదే లేకుండా అన్‌బీటెన్‌గా ఇండియా ఫైనల్ చేరింది. కానీ ఫైనల్‌లో ఆస్ట్రేలియా చేతిలో అనూహ్యంగా ఓడిపోయింది. ఈ ఓటమి భారత్ ప్లేయర్స్‌ని, ఫ్యాన్స్‌ని తీవ్రంగా కలచివేసింది. దీంతో కోహ్లీ, రోహిత్ ఇండియాకు మరో వరల్డ్ కప్ అందించాలని బలంగా నిర్ణయించుకున్నారు. 2027లో ట్రోఫీ గెలవాలని పట్టుదలతో ఉన్నారు. భారత మాజీ స్పిన్నర్, ప్రపంచ కప్ విజేత హర్భజన్ సింగ్ తన యూట్యూబ్ ఛానల్‌లో కోహ్లీ, రోహిత్ రిటైర్మెంట్ ప్లాన్స్ గురించి తన ఆలోచనలు షేర్ చేసుకున్నాడు. వీరిద్దరూ టి20లు, లేదా టెస్టులలో యాక్టివ్‌గా లేరు కాబట్టి, 2027 ప్రపంచ కప్‌లో ఆడటానికి ఇబ్బంది పడవచ్చని అభిప్రాయపడ్డాడు. రెండు ఫార్మాట్‌ల నుంచి వైదొలగడం వల్ల మ్యాచ్ ప్రాక్టీస్ తగ్గవచ్చని, షార్ప్‌గా ఉండటం, అత్యున్నత స్థాయిలో పోటీ పడటం కష్టమవుతుందని చెప్పాడు. ‘వారు ఇతర ఫార్మాట్లు ఆడటం లేదు. మీకు ఎంత కమిట్‌మెంట్ ఉన్నా లేదా మీరు ఎంత గొప్పవారైనా, ఎవరికైనా చాలా కష్టం అవుతుంది. కంటిన్యూగా గేమ్ ఆడకపోతే వెనుకబడిపోతారు’ అని హర్భజన్ వివరించాడు.ఈ విషయాన్ని వివరించడానికి, హర్భజన్ కోహ్లీ, రోహిత్ శర్మ పరిస్థితిని మరొక భారత క్రికెట్ లెజెండ్ ఎంఎస్ ధోనితో పోల్చాడు. 2019 ప్రపంచ కప్ తర్వాత ధోని అంతర్జాతీయ క్రికెట్ నుంచి డి రిటైర్ అయ్యాడు. కానీ ఇండియన్ ప్రీమియర్ లీగ్ (లో ఆడటం కొనసాగించాడు. అయితే ధోని ఇటీవల IPL సీజన్లలో బ్యాటింగ్‌లో పెద్దగా సక్సెస్ కాకపోవడాన్ని గుర్తు చేశాడు. ధోని ఫామ్ తగ్గుతూ వస్తోందని తెలిపాడు. ‘ధోని ఇండియన్ ప్రీమియర్ లీగ్ లో ఆడటం మనం చూశాం. గత మూడు సీజన్లలో అతని పర్ఫార్మెన్స్ చూడండి. ఆరు సంవత్సరాల క్రితం ఇండియాకి రెగ్యులర్‌గా ఆడుతున్నప్పుడు ధోనికి, ఇప్పటి ధోనికి మీకు స్పష్టంగా తేడా తెలుస్తుంది.’ అని వివరించాడు. 2025 అక్టోబర్ 19 నుంచి ఆస్ట్రేలియాతో జరిగే మూడు మ్యాచ్‌ల సిరీస్ కోసం కోహ్లీ, రోహిత్ వన్డే జట్టులోకి తిరిగి రానున్నారు. ఇండియా టాప్ ఆర్డర్‌కు స్థిరత్వం, బలాన్ని తెస్తారు. వరల్డ్ కప్ వరకు ఫ్యాన్స్‌కి వన్డేల్లో మాత్రమే కనిపిస్తారు.

# మూడో మ్యాచ్‌లో ఇంగ్లాండ్‌పై విజయం

**• వన్డే సిరీస్ భారత మహిళల జట్టు సొంతం**




ఇంగ్లాండ్‌తో జరిగిన వన్డే సిరీస్‌లో భారత మహిళల జట్టు అదరగొట్టింది. సిరీస్‌ను 2-1 తేడాతో కైవసం చేసుకుంది. అయితే ఇంగ్లాండ్‌లో తొలిసారిగా టీ20 సిరీస్‌ను సొంతం చేసుకున్న టీమ్ఇండియా అమ్మాయిలు ఇప్పుడు వన్డే ఫార్మాట్‌లో కూడా అదరగొట్టారు. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్, క్రాంతి గౌడ్ జట్టును విజయతీరాలకు చేర్చారు.కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ (102బీ 84 బంతుల్లో 14ఐ4) మెరుపు శతకానికి క్రాంతి గౌడ్ (6/52) సూపర్ బౌలింగ్ తోడవడంతో మంగళవారం చివరిదైన మూడో మ్యాచ్‌లో భారత్ 13 పరుగుల తేడాతో ఇంగ్లాండ్‌పై విజయం సాధించింది. తొలుత భారత్ టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకోగా.. ఓపెనర్లు స్మృతి మంధాన (45), ప్రతీక రావల్ (26) తొలి వికెట్‌కు 64 పరుగులు జోడించారు. ఇద్దరూ కొద్ది తేడాలో ఔటయ్యారు. అయితే హర్మన్‌ప్రీత్ కీలక ఇన్నింగ్స్ ఆడింది.హర్లీన్ డియోల్ (45)తో మూడో వికెట్‌కు 81 పరుగులు జోడించిన ఆమె, జెమీమాతో నాలుగో వికెట్‌కు 77 బంతుల్లోనే 110 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పింది. అర్ధశతకం కోసం 54 బంతులు ఆడిన హర్మన్‌ప్రీత్ కౌర్, మరో 28 బంతుల్లోనే శతకాన్నందుకోవడం విశేషం. ఆమె 49వ ఓవర్లో వెనుదిరిగింది. ఆఖర్లో రిచా ఘోష్ (38 నాటౌట్‌బీ 18 బంతుల్లో 3ఐ4, 2ఐ6) చెలరేగింది. హర్మన్‌ప్రీత్‌తో పాటు జెమీమా రోడ్రిగ్స్ (50బీ 45 బంతుల్లో 7ఐ4) మెరవడంతో మొదట భారత్ 5 వికెట్ల నష్టానికి 318 పరుగులు చేసింది. ఆ తర్వాత ఛేదనలో ఇంగ్లాండ్ 49.5 ఓవర్లలో 305 పరుగులకు ఆలౌటైంది. క్రాంతి గౌడ్ అద్భుత బౌలింగ్‌తో ఆ జట్టుకు చుక్కలు చూపించింది. శ్రీ చరణి రెండు వికెట్లు పడగొట్టి రాణించింది. నాట్ సీవర్ (98బీ 105 బంతుల్లో 11ఐ4) గొప్పగా ఆడినా కానీ లాభం లేకుండా పోయింది. ఎమ్మా లాంబ్ (68), అలిస్ (44) రాణించినా ఇంగ్లాండ్ గెలవలేకపోయింది. అలా మూడు వన్డేల సిరీస్‌ను 2-1 తేడాతో ఓడిపోయింది.



# రసెల్‌కు ప్రత్యేక గౌరవం

వెస్టిండీస్ స్టార్ ఆల్‌రౌండర్ 37ఏళ్ల అంద్రూ రసెల్ తన ఇంటర్నేషనల్ కెరీర్‌లో చివరి మ్యాచ్ ఆడేశాడు. ఆస్ట్రేలియాతో ఐదు టీ20 సిరీస్‌లో భాగంగా తాజాగా జరిగిన రెండో మ్యాచ్‌తో రసెల్ అంతర్జాతీయ కెరీర్ ముగిసింది. కాగా, స్వదేశంలో జరిగే ఆస్ట్రేలియా సిరీస్‌లో రెండు మ్యాచ్‌ల తర్వాత కెరీర్ ముగించనున్నట్లు రసెల్ ఇటీవలే ప్రకటన చేశాడు. ఇక తాజా మ్యాచ్‌తో రసెల్ 15ఏళ్ల కెరీర్‌కు ఎండ్ కార్డ్ పడింది.ఈ మ్యాచ్ ఆరంభానికి ముందు వెస్టిండీస్- ఆస్ట్రేలియా ఆటగాళ్లు రస్సేల్‌కు మైదానంలో ఇరువైపులా నిలబడి చప్పట్లతో స్వాగతం పలికారు. అందరికీ అభివాదం చేసుకుంటూ రసెల్ గ్రౌండ్‌లోకి వచ్చాడు. అతడికి గోల్డెన్ బ్యాట్ బహుకరించారు. మ్యాచ్ అనంతరం రసెల్ భావోద్వేగానికి లోనయ్యాడు. తనకు ఈ అవకాశం ఇచ్చిన విండీస్ క్రికెట్ బోర్డు, అభిమానులకు థాంక్స్ చెప్పాడు. ‘ఈ అవకాశం వెస్టిండీస్ క్రికెట్ బోర్డుకు నేను కృతజ్ఞతలు చెప్పాలనుకుంటున్నాను. సొంత (విండీస్) ప్రేక్షకుల ముందు చివరి మ్యాచ్ ఆడటం చాలా ఆనందంగా ఉంది. వెస్టిండీస్ తరఫున ప్రాతినిధ్యం వహిస్తూ అనేక మ్యాచ్‌లు ఆడటం సంతోషంగా ఉంది. జట్టు భవిష్యత్తులో మరిన్ని విజయాలు అందుకోవాలని కోరుకుంటున్నా. నాకు ఇన్నేళ్ల కెరీర్‌లో మద్దతుగా నిలిచిన అందరికీ ధన్యవాదాలు’ అని రసెల్ అన్నాడు. కెరీర్‌లో చివరి మ్యాచ్‌లోనూ రసెల్ ఫైర్ ఇన్నింగ్స్ ఆడాడు. ఈ మ్యాచ్‌లో ఏడో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చి రసెల్ రఫ్ఫాడించాడు. 15 బంతుల్లోనే 240 స్ట్రైక్ రేట్‌తో 36 పరుగులు చేశాడు. ఇందులో 2 ఫోర్లు, 4 సిక్స్‌లు ఉండడం విశేషం. దీంతో విండీస్ 20 ఓవర్లలో 172 పరుగులు చేసింది. అనంతరం ఛేదనలో ఆసీస్ ఈ లక్ష్యాన్ని 15.2 ఓవర్లలోనే రెండే వికెట్లు కోల్పోయి అందుకుంది. జోష్ ఇంగ్లిష్ (78 పరుగులు), కామెరూన్ గ్రీన్ (56) అదరగొట్టారు.2010లో రసెల్ టెస్టు మ్యాచ్‌తో అంతర్జాతీయ కెరీర్ ప్రారంభించాడు. శ్రీలంకతో అరంగేట్రం చేశాడు. అయితే రసెల్‌కు అదే తొలి, ఆఖరి టెస్టు మ్యాచ్ అయ్యింది. ఎక్కువగా టీ20, వన్డేల్లోనే ఆడాడు. 86 %ు%20 మ్యాచ్‌లలో వెస్టిండీస్‌కు ప్రాతినిధ్యం వహించాడు. ఇందులో 1122 పరుగులు చేశాడు. అలాగే 61 వికెట్లు పడగొట్టాడు. ఇక 56 వన్డేలు ఆడిన రసెల్ 1034 రన్స్ చేశాడు. 70 వికెట్లు కూల్చాడు. కాగా, వెస్టిండీస్ 2012, 2016లో టీ20 వరల్డ్‌కప్ ఛాంపియన్‌గా నిలిచింది. ఈ రెండు ప్రపంచకప్ జట్లలో రసెల్ సభ్యుడు.ూా



# ఇండియన్ గ్రేటెస్ట్ ప్లేయర్స్ లిస్ట్ ప్రకటించిన శాస్త్రి

భారత మాజీ కోచ్, ప్రఖ్యాత కామేంటేటర్ రవి శాస్త్రి తాజాగా ఒక షోలో అడిగిన ప్రశ్నకు జవాబుగా ఒక జాబితాను ప్రకటించాడు. ఇండియా తరపున ఆడిన ఐదుగురు గ్రేటెస్ట్ ప్లేయర్ల జాబితాలో కొందరు దిగ్గజాలకు చోటు దక్కలేదు. ఈ జాబితాలో సునీల్ గావస్కర్, కపిల్ దేవ్, సచిన్ టెండూల్కర్, విరాట్ కోహ్లీ, ఎంఎస్ ధోనీకి చోటు కల్పించాడు. దీనిపై సోషల్ మీడియాలో చర్చ జరుగుతోంది. దిగ్గజ క్రికెటర్లు అయిన సౌరవ్ గంగూలీ, రోహిత్ శర్మ, రాహుల్ ద్రవిడ్, అనిల్ కుంబ్లేలను ఎలా శాస్త్రి విస్మరించాడంటూ ఆయా ఆటగాళ్ల అభిమానులు కాస్త ఫైర్ అయ్యారు. వారి ఘనతలను ఏకరువు పెడుతూ, సోషల్ మీడియాలో హల్చల్ చేస్తున్నారు. నిజానికి శాస్త్రి ప్రకటించిన జాబితాలో ఐదుగురు ఉద్ధండులే అయినా, తమ అభిమాన ప్లేయర్ కు చోటిస్తే బాగుండేనని పేర్కొంటున్నారు. ఇక ఈ ఐదుగురుని సెలెక్ట్ చేయడం వెనకాల శాస్త్రి తన ఐడియాలజీని ప్రకటించాడు. అంతర్జాతీయంగా ఎన్నో ఘనతలను సాధించిన సచిన్ కు తాను నెంబర్ వన్ పొజిషన్ ఇస్తానని శాస్త్రి పేర్కొన్నాడు. అంతర్జాతీయ క్రికెట్లో 24 ఏళ్ల సుదీర్ఘ కెరీర్ తోపాటు వంద సెంచరీలను సాధించడం తిరుగులేని రికార్డనిపేర్కొన్నాడు. అలాగే టెస్టులు వన్డేల్లో అత్యధిక పరుగులు, అత్యధిక అర్ధ సెంచరీలు, అత్యధిక మ్యాచ్ లు ఆడిన ఘనత ఇలా చాలా రికార్డులు సచిన్ పేరిట ఉన్నాయి. అలాగే తను ఆడిన కాలంలో ఎందరో మేటి బౌలర్లను తను ఎదుర్కొన్నాడని గుర్తు చేశాడు. ఆ తర్వాత స్థానంలో వివిధ ఆటగాళ్లను పేర్కొన్నాడు. అందులో సునీల్ గావస్కర్.. ఇండియా తరపున లెజెండరీ పొజిషన్ ను అందుకున్న తొలి ప్లేయరని గుర్తు చేశాడు. టెస్టుల్లో పదివేల పరుగుల రన్స్ క్లబ్ ని స్థాపించింది గావస్కర్ అని తెలిపాడు. అలాగే 1983 వన్డే ప్రపంచకప్ సాధించిన భారత జట్టులో తను సభ్యుడని గుర్తు చేశాడు. ఇక మిగతా ముగ్గురిలో ఎవరి ప్రత్యేకత వారికే నిలుస్తుంది. ముఖ్యంగా కపిల్ దేవ్ సారథ్యంలో వన్డే ప్రపంచకప్ ను భారత్ తొలిసారిగా సాధించింది. మేటి ఆల్ రౌండర్ గా తనను ఇప్పటివరకు పరగిణిస్తారు. ఇక కోహ్లీ విషయానికొస్తే సచిన్ తర్వాత ఆ స్థాయిలో పేరు తెచ్చుకున్న ఆటగాడు కోహ్లీనే అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఛేజ్ మాస్టర్ గా తను గుర్తింపు పొందాడు. అలాగే సచిన్ 49 వన్డే సెంచరీల రికార్డును కోహ్లీ బద్దలు కొట్టాడు. అంతర్జాతీయంగా ఎన్నో ఘనతలను తన పేరిట లిఖించుకున్నాడు. మరోవైపు ఎంఎస్ ధోనీ కెప్టెన్ గా ఉన్న కాలంలో భారత్ కు స్వర్ణయుగం అనడంలో ఎలాంటి సందేహం లేదు. మూడు ఐసీసీ టైటిల్స్ ని సాధించిన ఏకైక భారత కెప్టెన్ గా తను రికార్డులకెక్కాడు. హెలికాప్టర్ లాంటి షాట్లతో క్రికెట్ ను మరింత ఉత్తేజితం చేశాడు అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఏదేమైనా శాస్త్రి తాజా జాబితాలో భారత అభిమానుల్లో కొత్త చర్చ నడుస్తోంది.



## నాలుగో టెస్ట్: జైస్వాల్ హాఫ్ సెంచరీ..

# సచిన్, అజార్ రికార్డు సమం

మాంచెస్టర్: ఇంగ్లండ్‌తో ఓల్డ్ ట్రాఫర్డ్ వేదికగా జరుగుతున్న నాలుగో టెస్ట్ మ్యాచ్‌లో భారత ఓపెనర్ యశస్వీ జైస్వాల్ అద్భుతంగా బ్యాటింగ్ చేస్తున్నాడు. తొలి వికెట్‌కి కెఎల్ రాహుల్‌తో కలిసి 94 పరుగుల భాగస్వామ్యాన్ని జత చేశాడు. అయితే వోక్స్ వేసిన 30వ ఓవర్ చివరి బంతికి రాహుల్(46) క్రాలీకి క్యాచ్ ఇచ్చి హాఫ్ సెంచరీకి చేరువలో ఔట్ అయ్యాడు. ఆ తర్వాత బ్యాటింగ్‌కి వచ్చిన సాయి సుదర్శన్‌తో కలిసి జైస్వాల్ నిలకడగా ఆడుతున్నాడు. గత మ్యాచ్‌లో పరుగులు చేయడంలో ఇబ్బంది పడ్డ జైస్వాల్.. ఈ మ్యాచ్‌లో తన ప్రతాపం చూపిస్తున్నాడు. ఇంగ్లండ్ బౌలర్లను ధీటుగా ఎదురుకుంటూ పరుగులు సాధిస్తున్నాడు.ఈ క్రమంలో 96 బంతుల్లో 9 ఫోర్లు 1 సిక్సు సాయంతో అర్థ శతకం సాధించాడు. ప్రస్తుతం 39 ఓవర్లు ముగిసేసరికి భారత్ 1 వికెట్ నష్టానికి 120 పరుగులు చేసింది. క్రీజ్‌లో జైస్వాల్(58), సుదర్శన్(13) ఉన్నారు. ఈ క్రమంలో జైస్వాల్ ఓ అరుదైన రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. ఇంగ్లండ్‌పై 1000 పరుగుల మైలురాయిని చేరుకున్నాడు. ఇంగ్లండ్‌పై అత్యంత వేగంగా వెయ్యి పరుగులు సాధించిన రెండో ఆటగాడిగా జైస్వాల్ నిలిచాడు. 16 ఇన్నింగ్స్‌లోనే ఈ రికార్డు సాధించి భారత మాజీ కెప్టెన్ అజారుద్దీన్, క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ రికార్డును సమం చేశాడు. రాహుల్ ద్రవిడ్ మాత్రం ఈ మైలురాయిని 15 ఇన్నింగ్స్‌లో సాధించారు.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం




# 20 ఏళ్లకెరీర్‌లో ఎంతో నేర్చుకున్నా


సినీ నేపథ్యం లేకుండా ఇండస్ట్రీక్రి వచ్చి గుర్తింపు తెచ్చుకున్నారు నటి రెజీనా. ఆమె పరిశ్రమకు వచ్చి 20 ఏళ్లు అయిన సందర్భంగా తాజాగా ఓ ఇంటర్వ్యూలో తన కెరీర్ గురించి మాట్లాడారు. 20 ఏళ్ల కెరీర్‌ను మైలురాయిగా ఎందుకు చూస్తారో అర్థమైందన్నారు. కానీ, తాను కొన్ని విషయాల్లో అగ్రస్థానంలో లేనన్నారు. కొన్నేళ్లుగా వరుసగా తెరపై కనిపించనప్పటికీ 20 ఏళ్లంటే చాలా పెద్ద విషయమని చెప్పారు. గతంలో ఓమారు సంవత్సరంలో నాకు పని చేయాలనిపించలేదు. యాక్టింగ్ మానేయాలనుకున్నాను. అంగీకరించిన ప్రాజెక్టులు పూర్తి చేశాను. 2018 నుంచి అవకాశాలు వరుస పెట్టాయి. ఒకేతరహా

**రెజీనా.**

పాత్రల్లో నటించకూడదని నిర్ణయించుకున్నాను. టాలీవుడ్‌లోకి వెళ్లిన తొలినాళ్లలో ఉదయం 6 గంటలకే నాకు డైలాగులు తెచ్చి ఇచ్చేవారు. అప్పుడు నాకు తెలుగు రాదు. దీంతో ఎంతో కష్టపడాల్సి వచ్చింది. అన్ని డైలాగులు కంఠస్థం చేశాను. భావోద్వేగాలను అర్థం చేసుకున్నాను. లైన్ టూ లైన్ నేర్చుకోవడం ప్రాక్టీస్ చేశా. ఇప్పుడు తెలుగు బాగా మాట్లాడగలను. నాకు సినీ నేపథ్యం లేదు. ఇండస్ట్రీకి రావాలనుకున్నప్పుడు నటించి, ఇంటికి వచ్చేయడమే అని భావించాను. కానీ, కాలం గడిచేకొద్దీ పీఆర్‌లు, సోషల్ మీడియా ప్రాధాన్యం గురించి అర్థమైంది. నేను వీటికి చాలా రోజులు దూరంగా ఉన్నాను. నా నటనను చూసి అవకాశం ఇవ్వాలి కానీ, పబ్లిసిటీ చూసి కాదని అనుకున్నాను. కానీ, ఇప్పుడు సోషల్ మీడియా ద్వారానే నా పనిని ప్రేక్షకుల్లోకి తీసుకెళ్తున్నాను' అని చెప్పారు.

# హాట్ కేకుల్లా అమ్ముడైన హరిహర వీరమల్లు టిక్కెట్లు

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా నటించిన పిరియాడికల్ యాక్షన్ చిత్రం హరిహర వీరమల్లు మరికొన్ని గంటల్లో థియేటర్స్ లో అడుగుపెడుతోంది. ఈ సినిమా అడ్వాన్స్ సేల్స్‌లో దూసుకెళ్తోంది.. నైజాం ఏరియాలో నేటి నుండి అన్ని షోస్ కు అడ్వాన్స్ బుకింగ్స్ ఓపెన్ చేయగా హౌస్ ఫుల్స్ తో దూసుకెళ్తోంది. ఇక ఈ సినిమాను రెండు తెలుగు రాష్ట్రాల్లో రాత్రి 9.30 గంటలకు ప్రీమియర్స్ వేయబోతున్నారు. ఏపీలో ఇప్పటికి బుకింగ్స్ ఓపెన్ చేయగా సోల్డ్ అవుట్ అయ్యాయి. కానీ నైజాం లో పంపిణీదారులకు, ఎగ్జిబిటర్స్ కు మధ్య చిన్న తకరారు నడుస్తోంది. దాంతో ప్రీమియర్స్ బుకింగ్స్ ఓపెన్ చేయలేదు. అయితే ఇప్పుడు ఈ వివాదానికి ఫుల్ స్టాప్ పడింది. హైదరాబాద్ లోని సింగిల్ స్క్రీన్స్‌కు సంబందించి బుకింగ్స్ ఓపెన్ చేసారు. కానీ ఇలా ఓపెన్ చేయడం అలా నిమిషాలలోనే టికెట్స్ బుక్ అవడం జరిగాయి. ఒక రకంగా చెప్పాలంటే పవర్ స్టార్ సినిమా అందరి కంటే ముందే చూసేయాలని ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. టికెట్స్ హాట్ కేకుల్లా బుక్ అవుతున్నాయి. ఇప్పటివరకు కేవలం అడ్వాన్స్ బుకింగ్స్ లోనే వరల్డ్ వైడ్ గా రూ. 29.5 కోట్లు- రాబట్టింది. ఇందులో కేవలం పాన్ ఇండియా వారీగా 4,388 షోస్ కు గాను రూ. 18.11 కోట్లతో 40.04శాతం ఆక్యుపెన్సీ రాబట్టింది.



# సూర్య బర్త్‌డే స్పెషల్.. 'కరుప్పు' టీజర్



సూర్య తమిళంతో పాటు తెలుగు ప్రేక్షకులలో కూడా మంచి ఫాలోయింగ్ ఉన్న హీరో. ఆయన చేసిన సినిమాలు తెలుగు ప్రేక్షకులకి కూడా బాగానే కనెక్ట్ అవుతుంటాయి. ప్రస్తుతం ఆయన తెలుగు దర్శకుడు వెంకీ అట్లూరితో కలిసి సినిమా చేస్తున్నారు. అలాగే తమిళ కమెడియన్ ఆర్జే బాలాజీ దర్శకత్వంలో 'కరుప్పు' అనే సినిమా కూడా చేస్తున్నారు. నేడు సూర్య బర్త్‌డే సందర్భంగా మేకర్స్ ఈ సినిమా టీజర్‌ను విడుదల చేశారు. టీజర్‌లో సూర్య తన ప్రత్యేక వింటేజ్ లుక్‌లో కనిపించి ఆకట్టుకున్నారు. టీజర్‌లో "నా పేరు సూర్య.. నాకు ఇంకోపేరు కూడా ఉంది", "ఇది మన టైమ్" వంటి డైలాగ్స్ బాగున్నాయి. 'జై భీమ్' తర్వాత మళ్లీ సూర్య న్యాయవాది పాత్రలో కనిపించబోతున్నారని తెలుస్తోంది.డ్రీమ్ వారియర్ పిక్చర్స్ బ్యానర్ లో రూపొందుతున్న ఈ చిత్రానికి సాయి అభ్యంకర్ బాణీలు అందిస్తున్నారు. సీనియర్ నటి త్రిష కథానాయికగా నటిస్తున్నారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసి, త్వరలోనే ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

# రతన్ టాటా కూడా పెళ్లి చేసుకోలేదు: నిత్యామీనన్



బాష తో సంబంధం లేకుండా ప్రేక్షకుల్లో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న నటి నిత్యా మేనన్,. ఇప్పుడు 'సార్ మేడమ్' చిత్రంతో మళ్లీ అభిమానుల ముందుకు రాబోతున్నారు. ఈ సినిమా జూలై 25న విడుదల కాబోతున్న సందర్భంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న నిత్య, ప్రేమ, సంబంధాల గురించి తన వ్యక్తిగత అభిప్రాయాన్ని పంచుకున్నారు. నిత్య మాట్లాడుతూ.. 'ఒకప్పటి నా ఆలోచనలతో పోలిస్తే, ఇప్పుడు ప్రేమకు నా జీవితంలో అంత ప్రాధాన్యం లేదు. ప్రేమకు, సోల్‌మేట్‌కు మనం అవసరమని, లేకపోతే జీవితం అసంపూర్ణమని అనుకునే రోజులు నాకు కూడా వచ్చాయి. అలాంటి వ్యక్తిని వెతికిన అనుభవం కూడా ఉంది. కానీ.. కాలక్రమేణా అర్థమైంది.. మన జీవితం ఒక్క వ్యక్తి మీద ఆధారపడి ఉండాల్సిన అవసరం లేదని. ఒక్కరే ఉండటం ఒక లోపం కాదు. రతన్ టాటా కూడా పెళ్లి చేసుకోలేదు కదా! జీవితంలో పెళ్లి జరగకపోయినా మరేదేం ఉండదు. కొన్నిసార్లు తోడు లేదు అనే బాధ కలుగుతుంది, కానీ నేను ఈ స్వేచ్ఛను ఆస్వాదిస్తున్నాను. జీవితంలో అనుభవించిన పాఠాల వల్లే నేను ఈ స్థితిలో ఉన్నాను. ఏదైనా జరిగిన అది మన మంచికే అనుకోవడం నేర్చుకున్నాను' అని అన్నారు. నిత్య మాటలు కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

# షెడ్యూల్ ప్రకారమే మిరాయ్ విడుదల



హనుమాన్ సినిమాతో పాన్ ఇండియా ఇమేజ్ సొంతం చేసుకున్నాడు యువ నటుడు తేజసజ్జా ఈ టాలెంటెడ్ యాక్టర్ హీరోగా నటిస్తున్న మరో పాన్ ఇండియా అడ్వెంచరస్ మూవీ మిరాయి. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో ఢిల్లీ భామ రితికా నాయక్ ఫీమేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. మంచు మనోజ్ కీలక పాత్ర పోషిస్తున్నాడు. సినిమా కోసం ఎదురుచూస్తున్న వారి కోసం మ్యూజికల్ అప్‌డేట్ అందించారు. ఈ మూవీ ఫస్ట్ సింగిల్ వైబ్ ఉంది అప్‌డేట్ అందించారు. వైబ్ ఉంది అంటూ సాగే మెలోడీ ట్రాక్‌ను జులై 26న తెలుగుతోపాటు- పలు ప్రధాన భాషల్లో విడుదల చేయనున్నట్టు- ప్రకటించారు. సాంగ్ అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో తేజ సజ్జా, రితికా నాయక్ రొమాంటిక్ ఫోజులో ఉండటం చూడొచ్చు. మిరాయి అనుకున్న షెడ్యూల్ ప్రకారమే 2025 సెప్టెంబర్ 5న పలు భాషల్లో విడుదల కానున్నట్టు- ప్రకటించి సినిమా వాయిదా పుకార్లకు చెక్ పెట్టారు మేకర్స్. ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీ-జీ విశ్వప్రసాద్ తెరకెక్కిస్తుండగా.. గౌరా హరి సంగీతం అందిస్తున్నారు. ఈ మూవీ 2డీ, 3డీ వెర్షన్లలో ప్రపంచవ్యాప్తంగా వివిధ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుందని ఇప్పటికే వార్తలు రాగా.. దీనిపై మేకర్స్ నుంచి క్లారిటీ- రావాల్సి ఉంది. మేకర్స్ ఇప్పటికే విడుదల చేసిన మిరాయి టైటిల్ గ్లింప్స్ వీడియోకు మంచి స్పందన వస్తోంది.

# సైమా 2025లో టాప్ నామినేటెడ్ సినిమాలివే!

సౌత్ సినీ లోకం ఎంతగానో ఎదురుచూస్తున్న సైమా 2025కు రంగం సిద్ధమైంది. ప్రతీ ఏటా లాగే ఈ ఏడాది కూడా సౌత్ ఇండియన్ ఇంటర్నేషనల్ మూవీ అవార్డ్స్ వేడుక జరగబోతుంది. 2012లో మొదలైన ఈ సైమా వేడుకలు పన్నెండేళ్లుగా సక్సెస్‌ఫుల్ గా జరుగుతుండగా ఇప్పుడు 13వ ఎడిషన్ కు సైమా ముస్తాబవుతోంది. సెప్టెంబర్ 5,6 తేదీల్లో దుబాయ్ వేదికగా ఈ వేడుకలు జరగనున్నాయి. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ ఇండస్ట్రీల నుంచి ఉత్తమ ప్రతిభను కనపరిచిన సినిమాలను, నటీనటులను గుర్తించి వారిని సత్కరించే సైమా వేడుకలు గత రెండేళ్లుగా దుబాయ్ లోనే జరుగుతున్నాయి. తాజాగా నామినేషన్స్ లిస్ట్ ను సైమా అవార్డుల కమిటీ రిలీజ్ చేయగా అందులో తెలుగులో ఎక్కువ నామినేషన్స్ తో పుష్ప2 సినిమా టాప్ లో నిలిచింది. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా నటించిన పుష్ప2 సినిమాకు సైమాలో 11 నామినేషన్స్ దక్కాయి. సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఎన్నో రికార్డులను సృష్టించిన సంగతి తెలిసిందే. పుష్ప2 తర్వాత పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా నాగ్ అశ్విన్ దర్శక్వంలో వచ్చిన కల్కి 2898ఏడీ సినిమాకు 10 నామినేషన్స్ దక్కాయి. ఆ తర్వాత తేజ సజ్జ- ప్రశాంత్ వర్మ కలయికలో వచ్చిన హనుమాన్ సినిమాకు కూడా 10 నామినేషన్స్ వచ్చాయి. గతేడాది రిలీజైన ఈ మూడు సినిమాలూ ఆడియన్స్ నుంచి విపరీతమైన ఆదరణ అందుకోవడంతో పాటూ బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల వర్షాన్ని కూడా కురిపించాయి. కాగా తమిళంలో అమరన్ సినిమాకు 13 నామినేషన్స్ దక్కగా, లబ్బర్ పందు కు 8, వాళై కు 7 నామినేషన్స్ వచ్చాయి.




Editer : Gunnala Anil Reddy, Address : Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy(Dist) Telangana Cell : 9705043131,8096660656